ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి




# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY








గురువారం 19 మార్చి 2026 | సంపుటి: 27 సంచిక: 312

Thursday 19 march 2026 | Vol.No 27 Issue No .312

హైదరాబాద్ | Hyderabad

పేజీలు: 12+12

వెల: రూ.1.00

PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA

www.visionandhra.in




## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ వేశాం

- నిబంధనల మేరకే స్టేషన్ బెయిల్
- 2029లోనే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు
- ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి

న్యూఢిల్లీ,మార్చి18 : మొయినాబాద్ డ్రగ్స్ కేసుపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి స్పందించారు. దీనిలో తమ ప్రమేయం ఏమీ లేదని ఆయన చెప్పారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మీడియాతో మాట్లాడారు. మొయినాబాద్ డ్రగ్స్ కేసులో మిగతా2లో..

## రాష్ట్రాలకు అదనంగా మరో పదిశాతం ఎల్‌పిజి

- తాజాగా ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం



న్యూఢిల్లీ,మార్చి18 : ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం కారణంగా దేశంలో తలెత్తిన ఎల్‌పీజీ కొరతను అధిగమించేందుకు కేంద్రం మరో కీలక ప్రకటన చేసింది. రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు అదనంగా మరో 10 శాతం కమర్షియల్ ఎల్‌పీజీ అందించేందుకు అంగీకరించింది. మిగతా2లో..

# గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం

- తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించాం
- చేసిందీ..చేయబోయేది స్పష్టం చేశాం
- సూచనలు ఇచ్చే ప్రయత్నం చేయని విపక్షం
- గవర్నర్‌ను ఆహ్వానించేందుకు కూడా రాని కెసిఆర్
- ఇంకా అహంకార ధోరణి వీడని కొందరు నేతలు
- కెసిఆర్ సభకు వచ్చి సూచనలు సలహాలు ఇవ్వాలి
- జీతాలు తీసుకుంటూ సభకు రాకుంటే ఎలా
- గవర్నర్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి సిఎం సమాధానం



హైదరాబాద్,మార్చి18 : గవర్నర్ ప్రసంగం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు ప్రణాళికలు వివరించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఎలా ముందుకు పోవాలో..పోతున్నదో ఇందులో వివరించామని అన్నారు. తెలంగాణ విజన్‌ను ఆవిష్కరించిందన్నారు. గవర్నర్‌తో చర్చించిన తర్వాతే ప్రసంగాన్ని తయారు చేశామన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చలో సీఎం మాట్లాడారు. 'రాజులు పోయినా.. రాజ్యాలు పోయినా.. రాచరికపు పోకడలు పోలేదు. కొందరు ఇంకా తమను తాము రాజులుగా భావిస్తున్నారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. అధికారంలో ఉన్నప్పుడు అదే అహంకార ధోరణి.. లేనప్పుడూ అదే ధోరణి అని ప్రతిపక్షంపై సీఎం మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే నాయకులని పేర్కొన్నారు.కొత్త గవర్నర్‌ను కలిసేందుకు ప్రతిపక్ష నేత వస్తారనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలుపుతుందనుకున్నాం. గవర్నర్ ప్రసంగంపై సూచనలు, సలహాలు వస్తాయనుకున్నాం. ప్రధాన ప్రతిపక్షం నుంచి కనీస స్పందన రాలేదు. కేసీఆర్ సభకు రావాలని కోరుకుంటున్నాం. ఆయన సభలో పాల్గొని సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. ఇదే సందర్భంలో బీఆర్ఎస్ అధినేత మిగతా2లో..

## రాష్ట్రం సిగలో మరో మణిహారం

- 2న నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం
- రైతు ఉత్సవాలకు ముస్తాబు అవుతున్న నర్మెట్ట
- నేడుప్రదర్శన శాలలను ప్రారంభించనున్న మంత్రి తుమ్మల
- వ్యవసాయం, పశుసంవర్ధక అనుబంధ రంగాల స్టాల్స్
- 22 వరకు కొనసాగునున్న రైతు ఉత్సవం

మిగతా8లో..



## మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో వాదోపవాదాలు

- మూసీని అడ్డుకుంటున్న విపక్ష బిఆర్ఎస్
- రాజకీయాలు చేస్తోందంటూ మండిపడ్డ భట్టి
- డిపిఆర్ సిద్ధం చేశామన్న మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్,మార్చి18 : తెలంగాణ అసెంబ్లీ వేదికగా మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టుపై అధికార కాంగ్రెస్ మరియు ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. మూసీ ప్రాజెక్టుపై తెలంగాణ శాసనసభలో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాదోపవాదాలు జరిగాయి. మూడోరోజు సమావేశాలు ప్రారంభం కాగానే స్పీకర్ ప్రసాద్ కుమార్ ప్రశ్నోత్తరాలు చేపట్టారు. మిగతా2లో..


పాఠకులకు, ప్రకటన కర్తలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు

తెలుగు ప్రజలందరికీ




- యాజమాన్యం


## ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

- రాజ్యసభ ఓ ఓ పెన్ యూనివర్సిటీ
- సీనియర్ సభ్యుల సేవలు ఇతరులకు ఆదర్శం
- రిటైర్ అవుతున్న రాజ్యసభ సభ్యుల వీడ్కోలులో ప్రధాని మోడీ
- మాతో ప్రేమాయణం..మోడీతో అనుబంధం
- దేవేగౌడపై ఖర్గే ఛతురోక్తులు



న్యూఢిల్లీ,మార్చి18 :రాజ్యసభలో పదవీ విరమణ చేస్తున్న సభ్యులను ఉద్దేశించి మిగతా2లో..

# రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్

- మక్కలు మార్కెట్లోకి వచ్చిన కొనుగోళ్లు ఏవీ
- ప్రభుత్వ తీరుతో రైతులకు తీవ్రనష్టం
- గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- వెంటనే మక్కలు కొనుగోలు చేయాలని డిమాండ్

హైదరాబాద్,మార్చి18: రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిలదీస్తూ, రైతులకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు గన్‌పార్క్ నుంచి అసెంబ్లీ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్ రావు, ఎమ్మెల్సీ శ్రవణ్, ఎమ్మెల్యేలు ఆందోళనకు దిగారు.



మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. మార్కెట్లకు పోటెత్తిన మక్కలను కొనుగోలు చేయకపోవడంతో రైతన్నకు తిప్పలు అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ బీఆర్ఎస్ నేతలు నినాదాలు చేశారు. మొక్కజొన్నలతో గన్‌పార్క్‌లో నినాదాలు చేసిన గులాబీ మిగతా2లో..

## కేంద్రమంత్రి గడ్కరీతో రాహుల్, ప్రియాంకల భేటీ

- బస్ అండ్ ట్రక్ డ్రైవర్స్ సమస్యలపై చర్చ



న్యూఢిల్లీ,మార్చి18 : కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రా బుధవారంనాడు పార్లమెంటు హౌస్‌లో కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిని కలుసుకున్నారు. రాజస్థాన్‌కు చెందిన బస్ అండ్ ట్రక్ బాడీ బిల్డర్స్ ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి మిగతా2లో..

## గవర్నర్ ప్రసంగంలో అబద్దాలు చెప్పిస్తారా

- మండిపడ్డ బిజెపి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి



హైదరాబాద్,మార్చి18 :రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ ప్రసంగంలో అబద్ధాలు చెప్పించిందని భాజపా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. గవర్నర్ ప్రసంగం హామీల ఎగవేత డిక్లరేషన్‌గా ఉందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సొంత డబ్బా కొట్టుకుంది మిగతా2లో..

## ఐదేళ్లలో జగన్ ఎందుకు వివేకా కేసు తవ్వలేదు

- ఎందుకు దోషులను పట్టుకునే ప్రయత్నం చేయలేదు
- కడప ఎంపి సీటు కోసమే వివేకా హత్యజరిగింది
- పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు వ్యాఖ్యలు



విశాఖపట్నం,మార్చి18 : మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసుపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల కీలక వ్యాఖ్యలు చేశారు. ఐదేళ్ల పాలనలో జగన్ ఎందుకు ఈ కేసును తేల్చలేక పోయారని అన్నారు. దీనికి ఎందుకు న్యాయం చేయలేదని నిలదీసారు. బుధవారం విశాఖపట్నంలో షర్మిల పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడారు. కడప ఎంపీ అవినాశ్‌రెడ్డి.. వివేకా కుమార్తె సునీత మీద మిగతా2లో..

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం


- దివ్యాంగ శక్తి పథకం ప్రారంభంచిన సిఎం
- 12.75 లక్షల మందికి లబ్ది చేకూరుతుందని వెల్లడి

మిగతా2లో..



# అనుకున్న సమయానికి పోలవరం పూర్తి

- గత పాలకలు తీరుతో ప్రాజెక్టులో జాప్యం
- నిర్వాసితులతో సిఎం చంద్రబాబు సమావేశం
- నిర్వాసితులకు రూ.226 కోట్ల చెక్కు అందచేత



అమరావతి,మార్చి18 :పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణాన్ని అనుకున సమయానికి పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. గత ప్రభుత్వం వల్ల ఆలస్యం జరిగిందని అన్నారు. సకాలంలో పూర్తి చేసి గోదావరి జలాలను అందుబాటులోకి తెస్తామని అన్నారు. ఈ సందర్భంగా ముంపు గ్రామాల నిర్వాసితులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సమావేశం నిర్వహించారు. పునరావాస పరిహార ప్యాకేజీ మూడో విడతలో భాగంగా నిర్వాసితులకు రూ. 226 కోట్ల చెక్కును సీఎం అందించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ.. పోలవరం ప్రాజెక్ట్ రాష్ట్రానికి జీవనాడి అని, నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రయోజనాలు చేకూరుతాయని తెలిపారు. గత పాలకులు నిర్వాసితులను పట్టించుకోకుండా, వరదల్లో ప్రజలు మునిగిపోతున్నా నిర్లక్ష్యంగా వదిలేశారని సీఎం విమర్శించారు. ప్రాజెక్టు కోసం తమ ఇళ్లు, భూములను త్యాగం చేశారని సీఎం తెలిపారు. ఉగాది పండుగ సందర్భంగా రూ. 226.6 కోట్లను నిర్వాసితుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ప్రకటించారు. గతంలో సంక్రాంతి సందర్భంగా మొదటి విడతగా రూ. 800 కోట్లు, దీపావళి సమయంలో రెండో విడతగా రూ. 916 కోట్లు చెల్లించినట్లు గుర్తుచేశారు. 21 నెలల్లో 26,149 మంది నిర్వాసితులకు మొత్తం రూ. 1,943.53 కోట్లు చెల్లించామని వివరించారు. మూడోసారి గోదావరి పుష్కరాల నిర్వహణకు ముందే ప్రాజెక్ట్‌ను పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాజెక్ట్ పూర్తికి మరో రూ. 5 వేల మిగతా2లో..



## కేంద్రమంత్రి గడ్కరీతో రాహుల్, ప్రియాంకల భేటీ

దృష్టికి తీసుకు వచ్చారు. బస్ అండ్ ట్రక్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. దీనికి ముందు, స్మాల్ మాన్యుఫ్యాక్చరర్స్ ప్రతినిధి బృందం సభ్యులు రాహుల్ గాంధీ కలుసుకున్నారు. సవరించిన నిబంధనల వల్ల ధరలు, లైసెన్సులు పొందడంలో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వారు ఆందోళన వ్యక్తం చేశారు. నూతన రెగ్యులేటరీ ప్రమాణాలు, హెచ్చు ఫీజుల వల్ల తాము వ్యాపారాలను మానుకోవాల్సిన పరిస్థితి తలెత్తిందని, ఇందువల్ల తామ జీవనోపాధి కోల్పోవాల్సి వస్తుందని వివరించారు. గడ్కరితో సమావేశానంతరం రాహుల్ గాంధీ మాట్లాడుతూ, లైసెన్స్ పక్రియ ఖరీదైన వ్యవహారంగా మారడం, కాలహరణం జరుగుతుండటం వంటివి చోటుచేసుకుంటున్నాయని, ఈ విషయాన్ని గడ్కరి దృష్టికి తెచ్చామని చెప్పారు. సాధ్యమైనంత త్వరగా సమస్యలను పరిష్కరిస్తామని గడ్కరి హామీ ఇచ్చినట్టు తెలిపారు.

## గవర్నర్ ప్రసంగంలో అబద్ధాలు చెప్పిస్తారా

తప్పితే.. అభివృద్ధికి సంబంధించిన దిశా దశ లేదని ఎద్దేవా చేశారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడారు.'అప్పుల కుప్పలా రాష్ట్రం ఉంటే మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుతుందని భ్రమలు కల్పిస్తున్నారు. ఇది ఎట్లా సాధ్యమో చెప్పాలి. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లు 5 శాతం పడిపోయాయి. ఆర్థిక క్రమక్షణ లేని.. అప్పుల జాతర రాష్ట్రంలో నడుస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి పాలన రైతుల పట్ల యమపాశంగా మారింది. ఉత్తర తెలంగాణలో జరిగిన పంట నష్టానికి పరిహారం ఇంత వరకూ ఇవ్వలేదు. రైతు భరోసా కోసం రైతులు ఎదురు చూస్తున్నారు' అని అన్నారు.

## రాష్ట్రాలకు అదనంగా మరో పదిశాతం ఎల్‌పిజి

అయితే ఎల్‌పీజీ భారాన్ని తగ్గించి పైప్డ్ నేచురల్ గ్యాస్ వాడకాన్ని పెంచే రాష్ట్రాలకు మాత్రమే ఈ అదనపు సరఫరా వర్తిస్తుందని తెలిపింది. ఆ ప్రకారం ఎల్పీజీ నుంచి పీఎన్‌జీకి మారేలా రాష్ట్రాలు ప్రోత్సహించడం, మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం చేయాల్సి ఉంటుంది. దేశీయ వంటగ్యాస్ సరఫరాకు ఆటకం కలగకుండా చూడటం, వాణిజ్య అవసరాల కోసం గ్యాస్ కొరత తీర్చడం ప్రభుత్వ ముఖ్యోద్దేశమని పెట్రోలియం మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ తెలిపారు. సీజీడీ అప్లికేషన్ల అప్రూవల్, సమస్యల పరిష్కారానికి రాష్ట్ర, జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసినట్లయితే 1 శాతం అదనపు కేటాయింపులు జరుపుతామని, డీమ్డ్ సీజీడీ పర్మిషన్లు ఇచ్చేందుకు ఉత్తర్వులు జారీ చేస్తే 2 శాతం, రోడ్ల తవ్వకం, మరమ్మతు పథకం ప్రవేశపెడితే 3 శాతం, వార్షిక రెంటల్/లీజ్ తగ్గిస్తే 4 శాతం అదనపు కేటాయింపులు జరుపుతామని ఆమె చెప్పారు. ఎల్‌పీజీ అంశం ఇంకా ఆందోళనకరంగానే ఉన్నప్పటికే ఆన్‌లైన్ బుకింగ్ పరిస్థితి మెరుగుపడిందని సుజాత శర్మ తెలిపారు. ఈనెల 17న 2,300కు పైగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్టు చెప్పారు. చాలా రాష్ట్రాలు ఇప్పటికే స్టేట్ కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కాగా, ఎల్పీజీ సరఫరాలపై ఒత్తిడిని తగ్గించేందుకు హాస్పిటాలిటీ, రెస్టారెంట్లతో సహా పలు రంగాలకు కిరోసిన్, బొగ్గు సరఫరాలకు కేంద్రం ఇప్పటికే ఆదేశాలిచ్చింది.

## ఐదేళ్లలో జగన్ ఎందుకు వివేకా కేసు తవ్వలేదు

చేసిన వ్యాఖ్యలకు తాను చాలా బాధపడ్డానని అన్నారు. వివేకాకు గుండెపోటు వచ్చిందని సునీతనే చెప్పారని.. అవినాశ్‌రెడ్డి మాట్లాడటం చాలా దారుణమని అన్నారు. అవినాశ్‌రెడ్డికి పలుకుబడి, డబ్బు ఉందని, ఎన్ని తప్పులు చేసిన తప్పించుకోవచ్చని అనుకుంటున్నారా..? అని ప్రశ్నించారు. సోషల్ మీడియాను చేతిలో పెట్టుకుని వ్యక్తిత్వ హననం చేయాలనుకుంటున్నారని ధ్వజమెత్తారు. వివేకానంద గుండెపోటుతో చనిపోయారని సాక్షి మీడియాలోనే మొదటగా ప్రచారం చేశారని షర్మిల ప్రస్తావించారు. స్థానికంగా ఉన్న అవినాశ్‌రెడ్డి, సాక్షి యజమాని భారతిరెడ్డి ఎందుకు గుండెపోటని ప్రచారం చేశారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఈ హత్య ముమ్మాటికీ కడప ఎంపీ టిక్కెట్టు విషయంలోనే జరిగిందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై వివేకానంద స్వయంగా తనతో చర్చించారని తెలిపారు. అవినాశ్‌రెడ్డికి టిక్కెట్టు ఇస్తే, వివేకానంద సపోర్ట్ చేశారని గుర్తుచేశారు. ఎప్పటికైనా వివేకానంద బతికి ఉంటే, తనకు ఇబ్బంది అవుతుందనే కారణంతోనే అవినాశ్‌రెడ్డి ఈ హత్య చేశారని ఆరోపించారు. వివేకా హత్య కేసులో మొదటగా సీబీఐ విచారణ కావాలని జగన్ అన్నారని, ఆ తర్వాత వద్దని కూడా ఆయనే చెప్పారని తెలిపారు. వివేకా కేసును సిట్ అధికారులతో విచారణ చేయిస్తే సరిపోతుందని జగన్ చెప్పారని అన్నారు. ఈ కేసులో సీబీఐ అన్ని ఆధారాలను సేకరించిందని, ప్రధానంగా అవినాశ్‌రెడ్డి పేరును ప్రస్తావించిందని తెలిపారు. జగన్ హయాంలోని ఐదేళ్లలో ఎందుకు ఒక్క ఆధారం కూడా బయటపెట్టలేక పోయారని ప్రశ్నల వర్షం కురిపించారు. సునీతారెడ్డి చంద్రబాబు కోసం పనిచేస్తున్నారని చెబుతూ.. అవినాశ్‌రెడ్డిని కాపాడుకోవాలని జగన్ ప్రయత్నిస్తున్నారని షర్మిల అన్నారు. సునీతకు ప్రాణహాని ఉందని, అయినా ఆమె పోరాటం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. తన తండ్రి హత్య వెనుక ఉన్న నిజాన్ని బయటకు తీసుకురావాలని సునీత పోరాటం చేస్తున్నారని అన్నారు. 'జగన్ అన్నకు కూసింతైనా కనికరం లేదా..? ఇలాంటి అన్న ఉంటే శత్రువులు అనవసరం.. అన్నా అనే పదానికే ఆయనో కళంకం. జగన్ మోహన్‌రెడ్డి బాధితులపట్ల కాకుండా నిందితులపట్ల నిలబడ్డారనే విషయం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి తెలిస్తే ఎంతగానో బాధపడేవారు. వివేకా హత్య కేసులో న్యాయం కోసమే చంద్రబాబును కలిశారని.. నిరంతరం పోరాటం సాగిస్తున్నారని.. కానీ న్యాయం మాత్రం జరగట్లేదని షర్మిల ఆవేదన వ్యక్తం చేశారు.

## అనుకున్న సమయానికి పోలవరం పూర్తి

కోట్లు అవసరమని, ఒక వంతెన కూడా నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్వాసితుల త్యాగానికి ప్రతిఫలం పోలవరం ప్రాజెక్ట్ అని సీఎం పేర్కొన్నారు. నిర్వాసితులకు పారదర్శకంగా చెల్లింపులు జరుపుతున్నామని చెప్పారు. దళారులను నమ్మవద్దని సూచించారు. ప్రాజెక్ట్ ప్రారంభానికంటే ముందే నిర్వాసితులందరికీ న్యాయం చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. పోలవరం నిర్వాసితుల పట్ల కూటమి ప్రభుత్వానికి కమిట్‌మెంట్ ఉందని.. నిర్వాసిత యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ కూడా చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. ప్రాజెక్ట్ రెండు దశలుగా నిర్మాణం జరుగుతోందన్నారు సీఎం. తొలి దశలో 38,068 మంది నిర్వాసితులు ఉన్నారని తెలిపారు. ప్రతి నిర్వాసితుడికి ఇంటి నిర్మాణానికి రూ.3.5 లక్షలు ఇస్తున్నామని, ఇంటి జాగా కోసం రూ.2 లక్షలకు పెంచినట్లు వివరించారు. కేంద్ర ప్రాజెక్ట్ అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పనులు చేపడుతోందని తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా డయాఫ్రం వాల్ దెబ్బతిన్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యంతో రూ.440 కోట్ల వ్యయంతో కట్టిన డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని.. ఇప్పుడు మళ్లీ రూ.వెయ్యి కోట్లతో నిర్మాణం చేపట్టామన్నారు. 6 –7 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ ఆలస్యమై పోయిందని.. ప్రాజెక్టు ఏమైనా పర్వాలేదనే అహంకార ధోరణితో గత పాలకులు వ్యవహరించారని మండిపడ్డారు. వారం రోజుల్లో డయాఫ్రం వాల్ పూర్తవుతుందని, ప్రాజెక్ట్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశానికి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎస్ సాయి ప్రసాద్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యాయి.

## మూసీ ప్రక్షాళనపై అసెంబ్లీలో వాదోపవాదాలు

మూసీ ప్రాజెక్టుపై ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్ తదితరులు మాట్లాడారు. మూసీ ప్రక్షాళనను బీఆర్ఎస్ అడ్డుకుంటోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ ప్రాజెక్టుపై బీఆర్ఎస్ తన స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. నదీ పరివాహక ప్రాంతంలోని పేదల జీవితాలను మార్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే, ప్రతిపక్షం మాత్రం రాజకీయ లబ్ది కోసం అడ్డుపడుతోందని ఆయన ఆరోపించారు. మూసీ నిర్వాసితుల పునరావాసంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బాధితులకు అదే ప్రాంతంలో అత్యాధునిక అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇచ్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. నిరుపేదలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, కానీ నిర్వాసితులు మురికి కూపంలోనే మగ్గిపోవాలని బీఆర్ఎస్ కోరుకుంటోందని ఆయన మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు కేవలం నదిని శుభ్రం చేయడం మాత్రమే కాకుండా, హైదరాబాద్ నగర రూపురేఖలను మార్చేలా అభివృద్ధి చేస్తామని డిప్యూటీ సీఎం ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధికి ఆటంకం కలిగిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని ఆయన ప్రతిపక్షానికి సూచించారు. అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మొదటి దశ డీపీఆర్ తయారైందని చెప్పారు. అంచనా వ్యయం రూ.6,500 కోట్ల నుంచి రూ.7000 కోట్లుగా చెప్పారు. ఈ ప్రాజెక్టుతో 1,435 నిర్మాణాలు ప్రభావితమయ్యే అవకాశముందన్నారు. తుది ఎన్యుమరేషన్ కొనసాగుతోందని చెప్పారు. బఫర్ జోన్‌లో ఉన్నవారికి టీడీఆర్ ఇస్తామని.. 2013 చట్టం ప్రకారం అవసరమైన భూసేకరణ, సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపడతామని మంత్రి వివరించారు. అనంతరం బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం సంతృప్తిగా లేదన్నారు. 'డీపీఆర్ తయారీకి 18 నెలలు పడుతుందని జనవరిలో చెప్పారు. పాకిస్థాన్‌లో నిషేధించిన కంపెనీకి అవకాశం ఇచ్చారు. డీపీఆర్‌ను సభ ముందు పెట్టాలి. రుణానికి ఏడీబీ సూత్రప్రాయంగా అంగీకరించినట్లు గతంలో సభలో మంత్రి తెలిపారు. కానీ.. డీపీఆర్ ఇవ్వలేదని.. రుణం మంజూరు చేయలేదని ఏడీబీ స్పష్టం చేసింది. సభను, ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారా రూ.16వేల కోట్లతో అయ్యే ప్రాజెక్టుకు సీఎం రేవంత్ రూ.లక్షన్నర కోట్లు అని చెప్పారు. మొదటి దశ రూ.7వేల కోట్లు అంటున్నారు.. ఇంకా ఎన్ని దశలు ఉంటాయి? ఎన్ని నివాసాలు కూలుస్తారు? మంత్రి 1,435 నిర్మాణాలు అన్నారు.. గెజిట్‌లో 10వేల నిర్మాణాలు అని పేర్కొన్నారు. వీటిలో ఏది కరెక్ట్?. మూసీ ప్రాజెక్టుకు మేం వ్యతిరేకం కాదు.. అందులో జరుగుతున్న దోపిడీకి మాత్రమే వ్యతిరేకం.'అని కేటీఆర్ ప్రశ్నించారు. శాసనసభ నుంచి బీఆర్ఎస్ వాకౌట్ చేసింది. మూసీ ప్రాజెక్టుపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు కేటీఆర్ తెలిపారు. 'ప్రభుత్వం దగ్గర నిధులు లేవు.. ప్రణాళికలు లేవు. ఏడీబీ రుణం ఇవ్వలేదు. రూ.లక్షన్నర కోట్ల దోపిడీకి మేం వ్యతిరేకం. ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నాం' అని ఆయన పేర్కొన్నారు.

# గవర్నర్ ప్రసంగం దార్శనికతకు అద్దం

కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. రాష్ట్రానికి కొత్త గవర్నర్ వచ్చిన కనీసం శుభాకాంక్షలు తెలిపేందుకైన ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో ఉన్న కేసీఆర్ సభ రాడా.. సభకు రావాల్సిన బాధ్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియంత పోకడలతో ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని.. బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలే తప్పు చేసినట్లుగా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారం పోయినా ఇంకా అదే అహంకారంతో ఉన్నారని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. ఆయనకు ఉన్న అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు, సూచనలు చేస్తే స్వీకరిస్తామని తెలిపారు. 4 కోట్ల ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందని తమ ప్రభుత్వం భవిష్యత్ ప్రణాళికలతో ముందుకెళ్తుందని స్పష్టం చేశారు. గవర్నర్ ప్రసంగం చారిత్రాత్మకం. గవర్నర్ ప్రసంగం తెలంగాణ అభివృద్ధికి విశిష్ట ప్రణాళిక. ప్రతిపక్షం కూడా గవర్నర్ ప్రసంగానికి హుందాగా ధన్యవాదాలు తెలుపుతుందని ఆశించాం. అభివృద్ధిలో కలిసి వస్తారని ఆశించాం.. కానీ అహంకారం ప్రదర్శించారు. 4 కోట్ల మంది ప్రజలను నిరాశ పర్చేలా ప్రతిపక్షాల తీరు ఉందన్నారు. ఆరోపణలు, ప్రత్యారోపణలతో సభను పక్క దారి పట్టించారు. ప్రతిపక్షంలో కూర్చొబెట్టిన వాళ్ల తీరు మారలేదు. సభ సంప్రదాయాలను విపక్ష నేత గౌరవించకపోవడం రాష్ట్రానికి మాయని మచ్చ. ప్రతిపక్ష నాయకుడు ఇప్పటిదాకా కోటీ 6 లక్షలకు పైగా జీతభత్యాలు పొందారు. కేసీఆర్ ఇప్పటికైనా సభకు రావాలని అన్నారు. ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌లో ఏర్పాటయ్యేందుకు మాజీ ప్రధాని పీవీ విధానాలే కారణం. పీవీ నరసింహారావు, నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి తొలిసారి హైటెక్ సిటీకి పునాది రాయి వేశారు. అనంతరం చంద్రబాబు, వాజ్‌పేయి హైటెక్ సిటీని పూర్తి చేశారు. ప్రస్తుతం ఏఐ ద్వారా లక్షలాది ఉద్యోగాలు పోయి నిరుద్యోగ సమస్య తలెత్తే పరిస్థితి. ఈ పరిస్థితుల్లో మనం భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉంది. సవాళ్లను ఎదుర్కోవడంపై విజన్ డాక్యుమెంట్‌ను సభలో ప్రవేశపెట్టాం' అని సీఎం అన్నారు. గవర్నర్ ప్రసంగం కేవలం ప్రభుత్వ కార్యక్రమాల జాబితా కాకుండా, భవిష్యత్తు తెలంగాణకు ఒక విజన్ డాక్యుమెంట్‌గా నిలిచిందని పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగం తెలంగాణ ప్రజల ఆశయాలను ప్రతిబింబించిందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ సంకల్పాన్ని చూపించిందని చెప్పుకొచ్చారు. భవిష్యత్ ఆర్థిక ప్రణాళికలకు బలమైన పునాది వేసిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆలోచనలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ, రాష్ట్ర అభివృద్ధి పట్ల ఈ ప్రభుత్వానికి ఉన్న సంకల్పాన్ని, గొప్ప విజన్‌ను గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ చేసిన ప్రసంగం చరిత్రాత్మకమని ఉద్ఘాటించారు. గవర్నర్ చేసిన ప్రసంగం కేవలం అక్షరాల రూపంలో ఉన్న ఆలోచనలు కాదని.. తెలంగాణ అభివృద్ధికి మార్గదర్శి అని వ్యాఖ్యానించారు. 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రం ఎదగడానికి అవసరమైన విశిష్ఠ ప్రణాళిక అని తెలిపారు. అలాంటి గొప్ప సంకల్పాన్ని, పవిత్ర శాసన సభ వేదిక నుంచి రాష్ట్ర ప్రజల ముందు ఉంచిన గవర్నర్ శుక్లాకి ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకున్న సందర్భంగా ప్రధాన ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ వస్తారని అనుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్త గవర్నర్‌కు కేసీఆర్ శుభాకాంక్షలు చెబుతారని భావించామని.. కానీ ప్రధాన ప్రతిపక్ష నాయకుడు సభకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలు బుద్ధిచెప్పి ప్రతిపక్షంలో కూర్చోబెట్టినా ఇప్పుడూ అదే తీరుగా బీఆర్ఎస్ నేతలు ప్రవర్తిస్తున్నారని ధ్వజమెత్తారు. డిసెంబర్ 1, 2023 నుంచి ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రూ.1.6కోట్లకు పైగా జీతభత్యాలు పొందారని ప్రస్తావించారు. అసెంబ్లీలో కేసీఆర్ తన విధులకు హాజరు కాకుండా జీతభత్యాలు తీసుకోవడంపై ఒక నిర్ణయం తీసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ సభకు రావాలని, వస్తారని ఆశిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గత చరిత్రను అనుభవాలుగా మార్చుకుంటూ భవిష్యత్ ప్రణాళికలు రూపొందించుకోవాలని గవర్నర్ ప్రసంగంలో వివరించారని అన్నారు. సంక్షోభ సమయంలో దేశ ప్రధానిగా జవహర్ లాల్ నెహ్రూ బాధ్యతలు చేపట్టారని గుర్తుచేశారు. నెహ్రూ తీసుకున్న ప్రణాళికలతోనే ఇవాళ దేశం ఈ పరిస్థితుల్లో ఉందని తెలిపారు. మొదటి తరంలో నెహ్రూ– ఇందిరాగాంధీ గొప్ప విధానాలు తీసుకువచ్చారని ఉద్ఘాటించారు. సరళీకృత విధానాలతో దేశ ఆర్థిక గతిని మార్చిన ఘనత పీవీ నరసింహారావుదని తెలిపారు. 1990 నుంచి 2020 వరకు 30 ఏళ్లు పీవీ నరసింహారావు నుంచి మన్మోహన్ సింగ్ వరకు అనేక సంస్కరణలు తీసుకొచ్చారని ప్రస్తావించారు. భవిష్యత్తులో ఏఐ సునామీ రాబోతుందని చెప్పుకొచ్చారు. దీనిని ఎదుర్కొనేందుకు ఎలాంటి ప్రణాళికలు రూపొందించిన ఒక పాలసీ డాక్యుమెంట్‌ను గవర్నర్ తన ప్రసంగంలో వివరించారని అన్నారు. ప్రతిపక్ష నాయకులు తెలంగాణ రైజింగ్ –2047 విజన్ డాక్యుమెంట్‌ను కనీసం చదివారా..? చూశారా..? అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మనం భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించకపోతే తర్వాత తరాలు మనల్ని క్షమించవని హితవు పలికారు. ఇది నవశకానికి నాంది పలుకాల్సిన సమయమని నొక్కిచెప్పారు. అధికారం కోల్పోయామనే దు:ఖమే తప్ప ప్రభుత్వానికి సహకరించాలనే ఆలోచన ప్రధాన ప్రతిపక్షానికి లేదుని ఆగ్రహించారు. అందుకే ఎవరు అడ్డుపడ్డా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేశారు. అన్ని రంగాల మేధావులతో సమన్వయం చేసుకుని తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించుకున్నామని వివరించారు. తెలంగాణను క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ప్రజాసేవలో పదవీ విరమణ లేదు

ప్రధానమంత్రి మోదీ మాట్లాడుతూ, పదవీకాలం ముగిసినంత మాత్రాన ప్రజాసేవ ముగిసినట్టు కాదన్నారు. రాజ్యసభ మేధావుల వేదిక అని, ఇక్కడ లభించే జ్ఞానానికి విలువ కట్టలేమని అన్నారు. హెచ్‌డీ దేవెగౌడ, మల్లికార్జున్ ఖర్గే, శరద్ పవార్ వంటి దిగ్గజ నేతల సహకారాన్ని మరువలేమని, సగానికి పైగా తమ జీవితాన్ని పార్లమెంటుకే అంకితం చేశారని ప్రశంసించారు. కొత్తగా ఎన్నికైన ఎంపీలు వారి నుంచి నేర్చుకోవాల్సినది ఎంతైనా ఉంటుందని సూచించారు. రాజకీయాల్లో ఫుల్‌స్టాప్ ఉండదని ప్రధాని మోదీ అన్నారు. ఆయన రాజ్యసభలో ప్రసంగించారు. 59 మంది సభ్యులు రిటైర్ అవుతున్న నేపథ్యంలో ఆయన మాట్లాడారు. తన సందేశంతో ఆ సభ్యులకు వీడ్కోలు పలికిన ప్రధాని మోదీ మాట్లాడుతూ పార్లమెంట్ ఓ ఓపెన్ యూనివర్సిటీ లాంటిదన్నారు. రిటైర్ అయి వెళ్లిపోతున్న ఎంపీలు.. దేశం కోసం తమ విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఫేర్‌వెల్ లాంటి సందర్భాల్లో పార్టీల మధ్య ఉన్న విబేధాలు సమసిపోతాయన్నారు. మనలో ఒకేరకమైన భావోద్వేగం వస్తుందని, మనతో ఇన్నాళ్లు పనిచేసిన తోటి సభ్యులు తమ జీవితంలో మరో మార్గాన్ని అన్వేషించబోతున్నారని గ్రహిస్తామని ప్రధాని పేర్కొన్నారు. అయితే మళ్లీ రాజ్యసభకు రాలేని వారిని ఉద్దేశిస్తూ.. రాజకీయాల్లో ఫుల్ స్టాప్ అంటూ ఉండదని, మీ కోసం భవిష్యత్తు ఎదురుచూస్తోందని, ఈ దేశ నిర్మాణం కోసం మీ అనుభవాలు చాలా అవసరం ఉంటుందని ప్రధాని తెలిపారు. డిప్యూటీ చైర్మెన్ హరివంశ్ గురించి కూడా ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆయన చాలా మృదుస్వభావి అని అన్నారు. కానీ నిత్యం కార్యాచరణలో నిమగ్నమై ఉంటాడన్నారు. కేంద్ర మంత్రి రాందాస్ అత్వాలే గురించి మాట్లాడుతూ ఆయన నిజంగా ఎవర్‌గ్రీన్ అన్నారు. సభ బయట కూడా ఆయన వ్యంగాన్ని , హాస్యాన్ని ప్రదర్శించాలని ఆశించారు. పార్లమెంట్ పక్రియలో ఉన్న ఉభయసభల విధానం గురించి ప్రధాని మోదీ ప్రస్తావిస్తూ.. ఓ చట్టానికి ఆమోదం దక్కాలంటే రెండో అభిప్రాయం అవసరమని, అలాంటి విధానం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఒక సభలో తీసుకున్న నిర్ణయం.. రెండో ఓపీనియన్ కోసం మరో సభకు వెళ్తుందని, అక్కడ జరిగిన చర్చతో నిర్ణయాత్మక విధానం కొత్త రూపు సంతరించుకుంటుదని ప్రధాని అన్నారు. రాజ్యసభలో పదవీకాలం ముగిసిన సభ్యుల వీడ్కోలు సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే బుధవారం నాడు కాసేపు నవ్వులు పూయించారు. మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడను ఉద్దేశించి మాట్లాడుతూ, గత 54 ఏళ్లుగా ఆయన తనకు తెలుసని, ఆయనతో కలిసి పనిచేశానని చెప్పారు. 'అయితే ఏమి జరిగిందో తెలియదు కానీ, ఆయన మాతో ప్రేమ సాగించి మోదీని పెళ్లి చేసుకున్నారు' అంటూ చమత్కరించారు. దీంతో సభలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సహా సభ్యులంతా నవ్వులు చిందించారు. దేశానికి సేవ చేయాలనే తపన కలిగిన వారు రాజకీయాల్లో, ప్రజా జీవితంలో ఎన్నడూ అలసిపోరని ఖర్గే అన్నారు. దేవెగౌడ 1996 లోక్‌సభ ఎన్నికల తర్వాత సుమారు ఒక ఏడాది పాటు ప్రధానమంత్రిగా ఉన్నారు. దేవెగౌడ సారథ్యంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి కాంగ్రెస్ మద్దతిచ్చింది. 2018 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో హెచ్‌డీ దేవెగౌడ 'జేడీఎస్'తో కాంగ్రెస్ పొత్తు సాగించింది. ఆ కూటమి విజయం సాధించింది. దేవెగౌడ కుమారుడు హెచ్‌డీ కుమారస్వామి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే 2019లో పలువురు కాంగ్రెస్, జేడీఎస్ ఎమ్మెల్యేలు తిరుగుబాటు చేయడంతో కుమారస్వామి ప్రభుత్వం కూలిపోయింది. ఆ తర్వాత బీజేపీతో జేడీఎస్ పొత్తు పెట్టుకుంది. కాగా, రాజ్యసభ సభ్యుల వీడ్కోలు సెషన్‌లో శరద్ పవార్, డీఎంకే నేత తిరుచ్చి శివతో తన అనుబంధాన్ని కూడా ఖర్గే గుర్తుచేసు కున్నారు. అయితే పవార్, తిరుచ్చి శివ తిరిగి రాజ్యసభకు రాబోతున్నారు. ఖర్గే తన ప్రసంగంలో కేంద్ర మంత్రి, ఆర్‌పీఐ(ఏ) చీఫ్ రామ్‌దాస్ అథవాలేపై కూడా ఛలోక్తులు విసిరారు. 'ఆయన ఎప్పుడూ తన కవితల్లో మోదీని పొగుడుతుంటారు. ఆయనకు మరే ఇతర కవితలు తెలియవేమో' అంటూ చమత్కరించారు.

# రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్

పార్టీ నేతలు.. అక్కడి నుంచి కాలినడకన అసెంబ్లీకి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గన్‌పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. వరి వేయొద్దని, పంట మార్పిడి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పదేపదే చెబితే.. ఆ మాటలు నమ్మి రాష్ట్రంలో రైతులు సుమారు 8 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశారని తెలిపారు. తీరా పంట చేతికి వచ్చాక ఆ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నట్టేట ముంచుతోందని అన్నారు. మొక్కజొన్న మార్కెట్లకు రావడం మొదలై ఇప్పటికే 15 రోజులు అవుతున్నా, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం దారుణమని మండిపడ్డారు. దీనివల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. మొక్కజొన్నకు మద్దతు ధర రూ. 2400 ఉంటే.. కొనుగోలు కేంద్రాలు లేక రైతులు బయట మార్కెట్లో దళారులకు రూ. 1600 నుంచి 1700లకే అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. పదిహేను రోజులుగా కొనుగోలు కేంద్రాలు తెరవకపోవడం చూస్తుంటే ప్రభుత్వ ఆంతర్యం ఏమిటో అర్థమవుతోందని అన్నారు. పంట అంతా దళారుల పాలైన తర్వాత, ఆ దళారుల దగ్గర ఎక్కువ ధరకు కొని వాళ్లకు మేలు చేయాలని ప్రభుత్వం చూస్తోందా అని ప్రశ్నించారు. ఈ ప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందా? దళారులకు మేలు చేస్తుందా? అనేది స్పష్టం చేయాలన్నారు. ఒకవైపు మద్దతు ధర లేక నష్టపోతుంటే, మరోవైపు అకాల వర్షాలకు మార్కెట్ యార్డుల్లో, కల్లాల్లో ఆరబోసిన మొక్కజొన్న తడిచిపోయి రైతులు కన్నీరు పెడుతున్నారని తెలిపారు. గత రెండు రోజులుగా కురిసిన వడగండ్ల వానలకు మొక్కజొన్న, మామిడి సహా ఇతర పంటలకు పెద్ద ఎత్తున నష్టం జరిగిందని పేర్కొన్నారు. బ్జడెట్‌లో పంటల బీమా గురించి గొప్పగా ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఆచరణలో మాత్రం అమలు చేయడం లేదని చెప్పారు. ఈ ప్రభుత్వం అటు పంటల బీమా అమలు చేయదు, ఇటు ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వదని మండిపడ్డారు. గత రెండు సంవత్సరాలుగా రాష్ట్ర రైతాంగానికి ఇన్ పుట్ సబ్సిడీ అందడం లేదని తెలిపారు. ప్రభుత్వం కేవలం మాటల్లో చెబుతున్నదే తప్ప, ఇప్పటివరకు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సబ్సిడీ నిధులను విడుదల చేయడం లేదని అన్నారు. అకాల వర్షాలు, వడగండ్ల వానల వల్ల జరిగిన నష్టంపై రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి వెంటనే నివేదికలు తెప్పించుకోవాలని సూచించారు. తక్షణమే ఎన్యూమరేషన్ చేసి నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీ చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వెంటనే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి, మద్దతు ధరకు మొక్కజొన్న కొనుగోలు చేయాలన్నారు. మద్దతు ధర లేకపోవడంతో పాటు వర్షాల కారణంగా అన్నదాతలు నష్టపోతున్నారని తెలిపారు. 25 శాతం పంట.. దళారుల చేతికి వెళ్లిందని అన్నారు.

పంటల బీమా అమలు చేయడం లేదని విమర్శించారు. వడగండ్ల వానతో రైతులు నష్టపోయారన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదని... వెంటనే ఇవ్వాలన్నారు. రూ.2400 మద్దతు ధర.. రూ.500 బోనస్ వెంటనే ప్రభుత్వం చెల్లించాలని మాజీ మంత్రి హరీశ్ రావు డిమాండ్ చేశారు. మొక్కజొన్న రైతులను కాంగ్రెస్ సర్కార్ ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో మార్షల్స్ దురుసుగా ప్రవర్తించారు. అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద ఎమ్మెల్యేల నుంచి మక్కలు, కందులు లాక్కున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ డిప్యూటీ ఎ÷–లోర్ లీడర్ హరీశ్‌రావు చేతికి గాయమైంది. గాయం కావడంతో హరీశ్‌రావు చేతి నుంచి రక్తం కూడా వచ్చింది. మరోవైపు అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద పాడి కౌశిక్ రెడ్డి చేతిలో నుంచి చీఫ్ మార్షల్ కరుణాకర్ మక్కలు లాక్కొని కిందపడబోశారు. మార్షల్స్ తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ఎంట్రన్స్ వద్ద కూర్చొని నిరసన తెలిపారు. మార్షల్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం

అమరావతి,మార్చి18 :దివ్యాంగ శక్తి పథకం ద్వారా లక్షల మందికి మేలు జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. దివ్యాంగ శక్తి ద్వారా 12.75 లక్షల మందికి ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. దివ్యాంగుల గౌరవాన్ని పెంచేందుకు ఈ పథకం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. బుధవారం దివ్యాంగ శక్తి పథకాన్ని సీఎం ప్రారంభించారు. అనంతరం దివ్యాంగులతో కలిసి చంద్రబాబు, మంత్రి లోకేశ్ భోజనం చేశారు. ఈ సందర్భంగా దివ్యాంగ శక్తి పథకంపై లబ్దిదారులతో సీఎం మాట్లాడారు. ప్రజాసంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని సీఎం చంద్రబాబు వివరించారు. ఇవాళ ప్రారంభించిన ఈ దివ్యాంగ శక్తి పథకం తనకు ఎంతో సంతృప్తిని, సంతోషాన్ని కలిగిస్తోందని చెప్పుకొచ్చారు. తాను, పవన్ కల్యాణ్, లోకేశ్ కలిసి ఈ పథకాన్ని ప్రారంభించి దివ్యాంగులతో ప్రయాణించటం ఆనందంగా ఉందని చంద్రబాబు అన్నారు. దివ్యాంగులు అంటే విభిన్న ప్రతిభావంతులు, సమస్యను అధిగమించి విజయాలు సాధించే శక్తి ఉన్న వారని తెలిపారు. గతంలో 'చేయూత' కార్యక్రమం ద్వారా దివ్యాంగులకు సహాయం చేశామని ప్రస్తావించారు. ట్రైసైకిళ్లతో పాటు దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం నింపడానికి టూ వీలర్లను అందించామని గుర్తుచేశారు. రూ.500 ఉండే దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6 వేలకు పెంచి ఇస్తున్నామని స్పష్టం చేశారు. తీవ్ర ఆరోగ్య ఇబ్బందుల్లో ఉండే దివ్యాంగులకు రూ.10 వేలు, మంచానికి పరిమితమైన వారికి రూ.15 వేలు ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది పింఛన్ల కోసం రూ.33 వేల కోట్లు ఖర్చుచేస్తున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. తమ ప్రభుత్వంలో ఇప్పుడు ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎలాంటి ఛార్జీలు లేకుండా ఐదు రకాల బస్సుల్లో దివ్యాంగులు ఉచితంగా ప్రయాణించవచ్చని అన్నారు. ఈ సౌకర్యం ద్వారా నెలకు ఒక్కొక్కరికీ రూ.2 వేల దాకా దివ్యాంగులకు ఆదా అయ్యే అవకాశం ఉందని వెల్లడించారు. మొదటి నుంచి దివ్యాంగుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. భవిష్యత్తులోనూ దివ్యాంగులను ఆదుకునేలా మరిన్ని కార్యక్రమాలు అమలు చేస్తామని చెప్పుకొచ్చారు. దివ్యాంగ శక్తి పథకంతో ఈ ఉగాది మరింత ఆనందంగా చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే ఏ పథకం, ఏ కార్యక్రమమైనా నిరుపేదల సంక్షేమం కోసమేనని చెప్పుకొచ్చారు. దివ్యాంగులకు అండగా నిలబడాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. మహిళల స్త్రీ శక్తి పథకం ద్వారా ఇప్పటి వరకూ 52 కోట్ల ప్రయాణాలు జరిగాయని ప్రస్తావించారు. దివ్యాంగ సమస్యలపై ఎప్పుడూ పోరాటాలు చేసే మందకృష్ణ మాదిగ, గోనుగుంట్ల కోటేశ్వరావులను తాను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మొయినాబాద్ డ్రగ్స్ కేసులో సిట్ వేశాం

నిబంధనల ప్రకారమే స్టేషన్ బెయిల్ ఇచ్చారు. దీనిలో మా ప్రమేయం ఏమీ లేదు. ఈ వ్యవహారంపై దర్యాప్తునకు సిట్ వేశాం అని చెప్పారు. 2029లోనే తెలంగాణలో ఎన్నికలు జరుగుతాయని సీఎం అన్నారు. 2028లో ఎన్నికలు రావని చెప్పారు. మహిళా రిజర్వేషన్లు ముందుగా అమల్లోకి వస్తే మంచిదేనని అభిప్రాయపడ్డారు. అంతకుముందు పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీలను రేవంత్‌రెడ్డి కలిశారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో కలిసి వెళ్లి వారితో సమావేశమయ్యారు. ఇటీవల రాజ్యసభకు ఎన్నికైన వేం నరేందర్‌రెడ్డిని రాహుల్, ప్రియాంకలకు రేవంత్ పరిచయం చేశారు. పార్లమెంట్‌లో వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా సీఎం రేవంత్ రెడ్డి, ఎదురుపడ్డారు. ఈ సందర్భంగా వారిరువురు ఒకరినొకరు పలకరించుకున్నారు.

# బ్యాంకర్లు లక్ష్యాలను వంద శాతం సాధించాలి

## జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి
## 2025-26 వార్షిక రుణ ప్రణాళిక విడుదల
## ప్రాధాన్యత రంగాలకు పెద్దపీట..
## సామాన్యులకు అండగా నిలవాలి



వనపర్తి,విజన్ ఆంధ్ర ప్రతినిధి :ఈ ఆర్థిక సంవత్సరములో నిర్దేశించుకున్న 5339.27 కోట్ల వార్షిక రుణ ప్రణాళికలో భాగంగా డిసెంబర్ నాటికి 3326.61 కోట్ల వార్షిక రుణం లక్ష్యంగా సాధించడం జరిగిందని, మార్చి 31 లోపు వందశాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బ్యాంకర్లను ఆదేశించారు. బుధవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్లో లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన డిసెంబర్, 2025 త్రైమాసిక జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపులు, సమన్వయ సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వార్షిక ప్రణాళికల్లో నిర్దేషించుకున్న లక్ష్యాలు, ఇప్పటి వరకు సాధించిన పురోగతి పై అంశాల వారిగా క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. జిల్లాలో చాలా మంది కష్ట జీవులు, చిరుద్యోగులు ఉన్నారని, వారందరినీ ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కల్పించేందుకు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంవత్సరానికి కేవలం 20 రూపాయాలు, 449 రూపాయలు చెల్లిస్తే సరిపోయే భీమా పాలసీకి ఇప్పటి వరకు కేవలం 72162 మంది ఖాతాదారులు మాత్రమే భీమా తీసుకున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు గ్రామీణ, పట్టణ ప్రాంతంలో కలిపి లక్షకు పైగా ఉంటారని, ఇంకా ఉద్యోగులు, శ్రమ జీవులు చాలా మంది భీమా చేయించుకోవడంలో దూరంగా ఉన్నారని తెలిపారు. వారందరికీ అవగాహన కల్పించి బీమా చేయించే బాధ్యతను బ్యాంకర్లు తీసుకోవాలని, అవసరమైతే ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సూచించారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యోజన, పీఎం స్వనిధి, తదితర పథకాల ద్వారా బ్యాంకు రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులు పరిశీలించి అర్హులైన వారికి రుణం మంజూరు చేయడం అర్హత లేని వారి దరఖాస్తులు తిరస్కరించడం జరగాలి తప్ప నెలల తరబడి బ్యాంకర్లు తమ వద్ద పెండింగ్ లో పెట్టుకోవద్దని ఆదేశించారు. విద్యార్థుల ఉన్నత చదువులకు ఇవ్వాల్సిన రుణాలు, గృహ నిర్మాణ రంగానికి చాలా తక్కువ మందికి రుణాలు ఇచ్చారని, జిల్లాలో విద్యా రంగానికి, గృహ నిర్మాణానికి రుణాలు ఇచ్చేందుకు చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోలేని నిరుపేదలకు సైతం కొంత బ్యాంకు రుణాలు అందిస్తే ప్రభుత్వం నుండి బిల్లులు వచ్చాక తిరిగి చెక్కించేందుకు ఆస్కారం ఉ ందన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే వారికి గృహ రుణాలు ఉదారంగా మంజూరు చేయాలని సూచించారు.జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి జరిగేందుకు కొత్తగా పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే వారికి ప్రధానమంత్రి ముద్రా యోజన, స్టాండప్ ఇండియా పథకాల కింద రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని సూచించారు. రోజువారీ వ్యాపారాలు చేసుకునే చిన్న వ్యాపారులకు ప్రధానమంత్రి స్వనిధి కింద విరివిగా రుణాలు ఇవ్వాలని, పూచీకత్తు లేని ఈ రుణాలు 20 లక్షల నుండి కోటి రూపాయల వరకు ఇస్తుందని, ఈ పథకంపై అవగాహన కల్పించి జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి సాధించేందుకు దోహదపడాలని బ్యాంకర్లను కోరారు. ఇటీవల గ్రామీణ స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణ ద్వారా 28 మంది నిరుద్యోగ యువతకు వన్ జి.పి., వన్ బి.సి సఖి శిక్షణ ద్వారా ధృవ పత్రాలు పొందారని వారికి వారి స్వంత గ్రామ పరిధిలో బ్యాంకు బ్యాంక్ కరస్పాండెంట్ (బి.సి) ఉద్యోగ ఉపాధి కల్పించాలని సూచించారు. ఎస్సీ ఎస్టీ లకు, బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు వార్షిక రుణ ప్రణాళికలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు బ్యాంకు రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బ్యాంకర్లను కోరారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్ బ్యాంకర్లకు, జిల్లా అధికారులకు సమన్వయ కర్తగా ఉంటూ బ్యాంకుల ద్వారా కీర్దేశించుకున్న లక్ష్యాలు, డిసెంబర్, 31 నాటికి సాధించిన లక్ష్యాలపై గణాంకాలతో వివరించారు. రిజర్వు బ్యాంక్ ఎల్.డి.ఒ. చేతన్ గోరేకర్, నాబార్డ్ డిడియం మనోహర్ రెడ్డి యు.బి.ఐ. చీఫ్ మేనేజర్ ఆశిష్ రంజన్, పి డి ఆర్ డి ఓ ఉ మాదేవి, బ్యాంక్ మేనేజర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల పనితీరులో నాణ్యతకు శిక్షణే మార్గం
## డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ



వనపర్తి, విజన్ ఆంధ్ర ప్రతినిధి :వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో బుధవారం జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ఆదేశాల మేరకు వనపర్తి డీసీఆర్బీ డీఎస్పీ, బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో స్టేషన్ రైటర్ల పనితీరుపై స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పోలీస్టేషన్లలో రికార్డుల నిర్వహణ, కేసుల నమోదు వంటి కీలక అంశాలలో పోలీస్ స్టేషన్లో రైటర్లకుశిక్షణ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీఆర్బీ డీఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్లో స్టేషన్ రైటర్ వ్యవస్థే ప్రధాన ఆధారం అని స్పష్టం చేశారు. ప్రతి కేసు నమోదు, ప్రతి రికార్డు నిర్వహణ చట్టబద్ధంగా, ఖచ్చితంగా ఉండాలని అన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం, అలసత్వం చోటుచేసుకుంటే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలకు న్యాయం అందే ప్రక్రియలో స్టేషన్ రైటర్ల పాత్ర అత్యంత కీలకమని, చిన్న పొరపాటు కూడా పెద్ద సమస్యలకు దారితీస్తుందని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి రైటర్ బాధ్యతాయుతంగా, పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వహించి పోలీసుశాఖపై ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలంటే ప్రతి దశలో నాణ్యత, క్రమశిక్షణ తప్పనిసరి అని, శిక్షణ ద్వారా నేర్చుకున్న విషయాలను కచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, ఐటీ కోర్ ఎస్సై, నరేష్, పోలీస్ స్టేషన్లో రైటర్లు పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## రంజాన్ తోఫా బట్టలు పంపిణీ చేసిన కౌన్సిలర్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గుంటోజు పావని



ములుగు మార్చి 18;విజన్ ఆంధ్ర ప్రతినిధి బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని నాల్గవ వార్డు నందు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రంజాన్ పర్వదినం సందర్భంగా రంజాన్ తోఫా ద్వారా ముస్లిం సోదర, సోదరీమణులకు బట్టలు పంపిణీ పథకం ఏర్పాటు చేయగా అందులో భాగంగా ములుగు పట్టణ నాల్గవ వార్డు కౌన్సిలర్ గుంటోజు పావని తన వార్డులోని ముస్లిం సోదర, సోదరీమణులకు రంజాన్ తోఫా బట్టలు పంపిణీ చేశారు.అనంతరం గుంటోజు పావని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే సెక్యులరిజం అని, మనిషిని మతంతో కాకుండా మానవత్వంతో చూస్తూ, మనిషికి నిజమైన స్వేచ్ఛ, స్వాతంత్రాలను ప్రసాదించి, వారి విశ్వాసాలకు అనుగుణంగా రంజాన్ తోఫా పథకం ద్వారా ముస్లిం సోదర, సోదరీమణులకు బట్టలు పంపిణీ చేయడం నిజంగా చాలా గొప్ప పథకమని అన్నారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ
## ములుగు జిల్లా అధ్యక్షులుగా గట్ల రాజన్న నియామకం



ములుగు మార్చి 18;విజన్ ఆంధ్ర ప్రతినిధి తెలంగాణ రాజ్యాధికార పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులుగా గట్ల రాజన్న నియామకమైన తర్వాత ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ప్రజాసేవే నా లక్ష్యం నా రాజకీయ ప్రయాణంబీసీ ముఖ్యమంత్రి కల సాధన కోసం స్థానిక సంస్థల నుండి శాసనసభ వరకు బీసీలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలనే ఆశయంతో ముందుకు సాగుతున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న నాయకత్వంలో పని చేయాలని నిర్ణయించుకున్నానన్నారు.

## శ్రీ పరాభవ నామ నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి.మార్చి 18 : (విజన్ ఆంధ్ర)శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు,తాజా మాజీ కార్పొరేటర్లకు, ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, శ్రేయభిలాషులకు,పాత్రికేయ మిత్రులకు, అభిమానులకు శ్రీ పరాభవ నామ నూతన సంవత్సర (తెలుగు) ఉగాది పర్వదిన హోశుభాకాంక్షలు తెలియచేసిన పిఎసి చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉగాది పర్వదినం న ప్రజలు అందరూ సుఖ శాంతుల తో గడపాలని ఆకాంక్షించారు. అదేవిధంగా షడ్రుచుల సమ్మేళనం సంబరాల సూర్యోదయం భవితల పంచాంగ శ్రవణం వసంత కోయిల గానంతోపాటు వచ్చేదే తెలుగు వారి పండగ ఉగాది. ఈ నూతన తెలుగు సంవత్సరంలో మీ యొక్క జీవితం కొత్త ఆశలు ,ఆశయాలు ,ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, తెలుగు ప్రజలందరికి శ్రీ పరాభవ నామ సంవత్సర 2026-27 తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు

# రామచంద్రపురం భూముల రీ సర్వేకు రైతులు సహకరించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

ములుగు మార్చి 18;విజన్ ఆంధ్ర ప్రతినిధిగురువారం :మల్లంపల్లి మండలం రామచంద్రాపూర్ గ్రామంలోని రైతు వేదికలో రామచంద్రపురం గ్రామంలోని 10500 ఎకరాల వ్యవసాయ భూమి రీ సర్వే, హద్దులు గుర్తించుటకు జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్. గ్రామ ప్రజలతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామచంద్రపూర్ భూములను రీ సర్వే నిర్వహించి భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. గతంలో అనేక కారణాలవల్ల చాలామంది రైతులకు పట్టా పాస్ బుక్ లు రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడ్డారని వాటన్నిటికీ శాశ్వత పరిష్కారం చూపించే విధంగా 10వేల 500 ఎకరాల వ్యవసాయ భూమిని 9 బ్లాక్ లుగా ఏర్పాటు చేసి 9 సర్వే బృందాలను ఏర్పాటు చేసి ఒక రోజు 50 నుంచి 75 మంది పట్టాదారుల భూములను రి సర్వే చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని సూచించారు. రీ సర్వే



నిర్వహించడానికి గ్రామస్తులు రైతులు సహకరించాలని కోరారు.

## నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలి
### పాడిపంటలతో కళాకలదాలి
### పరాభవ సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు మార్చి 17;విజన్ ఆంధ్ర ప్రతినిధి.పరాభవ నూతన సంవత్సరంలో జిల్లాలోని ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని, పాడిపంటలు వృద్ధి చెంది రైతుల కళ్ళలో ఆనంద భాష్పాలు వెల్లువిరవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఒక ప్రకటనలో తెలుపుతూ జిల్లా ప్రజలకు ఉ గాది శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు ప్రజలకు ఉగాది పండుగ ఎంతో గొప్పదైన పండుగని పండుగ సందర్భంగా షడ్రుచులు స్వీకరించడం, దైవంతో భక్తి చాటడం చెప్పుకోదగ్గ విశేషమని అన్నారు. ప్రతి ఒక్కరి భవిష్యత్తులో వివరించే పంచాంగం ఇదే రోజు విలువరించడం ఈ పండుగ ప్రత్యేకత అని ఆయన కొనియాడారు.కొత్త సంవత్సరంలో జిల్లా అన్ని రంగాలలో మరింత అభివృద్ధి సాధించాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలని ఆయన పేర్కొన్నారు.

# ఉగాది సంస్కృతి, విజ్ఞానం, ఆరోగ్యం

**ఉగాది సందర్భంగా..**
**ఉగాది" అనే పదం**
**"యుగాది" నుంచి వచ్చింది.**
**అంటే యుగానికి ఆది**
**(ప్రారంభం)**
**ఓదెల చంద్రమౌళి**
**సైన్స్ ఉపాధ్యాయులు.**



ములుగు మార్చి 18;విజన్ ఆంధ్ర ప్రతినిధివారాల్లో మొదలు … ఆదివారంనెలల్లో మొదలు …. చైత్రమాససంవత్సరానికి ఆది …. ఉ గాదిఈ రోజు నుంచే కొత్త సంవత్సరానికి శ్రీకారం చుడతారు. ఇది కేవలం పండుగ మాత్రమే కాదు, మన జీవన విధానానికి ఒక కొత్త ఆరంభం.భారతదేశంలో ఉగాది ప్రత్యేకతభారతదేశం ఒక విజ్ఞాన వేద భూమి.మన పండుగల వెనుక ఎన్నో శాస్త్రీయ కారణాలు దాగి ఉన్నాయి.ఉ గాదిని వివిధ రాష్ట్రాల్లో ఇలా పిలుస్తారు: ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ….
ఉగాది కర్ణాటక…. యుగాది
మహారాష్ట్ర…. గుడి పడ్వాకాల మార్పు ▪ ఆరోగ్యానికి సంబంధం
ఉగాది సాధారణంగా చలికాలం నుంచి వేసవికాలానికి మారే సమయం.ఈ సమయంలో:
సీజనల్ వ్యాధులు (జలుబు, జ్వరాలు) ఎక్కువగా వస్తాయి
శరీరం బలహీనపడే అవకాశం ఉంటుంది
అందుకే మన పూర్వీకులు ఉగాది పచ్చడి అనే ఆరోగ్యకరమైన ఆచారాన్ని రూపొందించారు.
ఉగాది పచ్చడి ఆరు రుచుల విజ్ఞానం
ఉగాది పచ్చడిలో ఆరు రకాల రుచులు ఉంటాయి.
ప్రతి రుచి మన జీవితానికి, ఆరోగ్యానికి ప్రత్యేకమైన అర్థం కలిగి ఉంటుంది.
1. తీపి (బెల్లం)జీవితం లో సంతోషం, ఆనందంశరీరానికి శక్తిని ఇస్తుంది
2. చేదు (వేప పువ్వు)
జీవితంలో కష్టాలు, బాధలుశరీరాన్ని శుద్ధి చేసి ఇమ్యూనిటీ పెంచుతుంది
3. పులుపు (చింతపండు)ఆశ్చర్యాలు, అనుభవాలుజీర్ణక్రియకు సహాయం4. కారం (మిరప)ఆవేశం, ఉత్సాహంమెటాబాలిజం పెంచుతుంది 5. ఉ ప్పుసంబంధాలు, సమతుల్యతశరీర ద్రవ సమతుల్యతను నిలుపుతుంది
6. వగరు (మామిడి)కొత్త ఆశలు, ప్రారంభంవిటమిన్లు సమృద్ధిగా ఇస్తుంది
ఇలా ఈ పచ్చడి:శరీరానికి ఇమ్యూనిటీ పెంచుతుందిజీవితంలోని అన్ని అనుభవాలను స్వీకరించమని నేర్పుతుంది
ఉగాది ఒక విజ్ఞాన ఆచారంమన పూర్వీకులు:ప్రకృతిని గౌరవిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుతూ జీవన విలువలను బోధిస్తూ ఇలాంటి పండుగలను రూపొందించారు.ఉగాది కేవలం పండుగ కాదు, అది: ఆరోగ్యం + విజ్ఞానం + సంస్కృతి కలయిక నేటి పరిస్థితిఇప్పుడు:యువత సంస్కృతిని మరిచిపోతున్నారుఫాస్ట్ ఫుడ్, అలవాట్లు పెరుగుతున్నాయిదీనివల్ల:
ఆరోగ్య సమస్యలుజీవనశైలిలో మార్పులు మన బాధ్యతమన సంస్కృతిని కాపాడుకుందాంమన ఆరోగ్యాన్ని పరిరక్షిద్దాం
మన పర్యావరణాన్ని కాపాడుకుందాం ముగింపుఉగాది మనకు ఒక గొప్ప సందేశం ఇస్తుంది:జీవితంలో తీపి, చేదు, కారం అన్నీ ఉంటాయి ▪ వాటిని సమానంగా స్వీకరించాలి"

## శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పురస్కారాల ప్రధానం




హైదరాబాద్ మార్చ్ 2026, విజన్ ఆంధ్ర (ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : మానవసేవే మాధవసేవగా భావిస్తూ,కళలను ఆదరిద్దాం, కళలను ప్రోత్సహిద్దాం అనే నినాదంతో ముందుకు సాగుతున్న సాహితీ కళా సేవా సమితి సాంస్కృతిక, సేవా సంస్థ ఆధ్వర్యంలో"కళా, సేవా రంగాలలో విశేష కృషిని సమాజానికి అందిస్తున్న ప్రముఖులకు " శ్రీ పరాభవ నామ సంవత్సరం ఉగాది పురస్కారాలు 2026 " ప్రదానోత్సవ కార్యక్రమం వైభవంగా, కన్నుల పండుగ వాతావరణంలో జరిగింది. తెలంగాణ సారస్వత పరిషత్ కళావేదికల, బొగ్గులకుంట, తిలక్ రోడ్, అబిడ్స్, హైదరాబాద్ లో ఆదివారం నాడు సాహితీ కళా సేవా సమితి వ్యవస్థాపకులు స్వప్న కిషోర్ ఉలెందుల నిర్వహించిన ఈ ఉగాది పురస్కార కార్యక్రమానికి ఆత్మీయ అతిథులుగామాజీ చైర్మన్, బీసీ కమీషన్ తెలంగాణ వకుళాభరణం క్రిష్ణమోహన్, సరస్వతీ ఉపాసకుడు దేవజ్ఞ శర్మ, విచ్చేసి ప్రముఖులకు అతిథులకు ఉగాది పురస్కారాలను అందజేసి వారిని ఘనంగా సత్కరించారు.

# మయూరి ఆర్ట్స్ ఉగాది పురస్కారాల ప్రధానం







హైదరాబాద్ మార్చ్ 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్) : " శ్రీ పరాభవ " నామ సంవత్సరం ఉగాదిని పురస్కరించుకొని సాంస్కృతిక సంస్థ "మయూరి ఆర్ట్స్" ఆధ్వర్యంలో రవీంద్రభారతి ఆడిటోరియంలో మంగళవారం సాయంత్రం నిర్వహించిన ఉ గాది పురస్కారాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన ప్రఖ్యాత రాజు ఈవెంట్ మేనేజ్మెంట్ అండ్ ఎన్టర్టైనర్స్ అధినేత 'డేవిడ్ రాజు', కార్యక్రమ ముఖ్య అతిథులు దువ్వాడ శ్రీనివాస్, మాధురి, బింగి నరేందర్ గౌడ్ ఇతర ప్రముఖుల చేతుల మీదగా స్వర్ణనంది ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా డేవిడ్ రాజు మాట్లాడుతూ, ప్రముఖ వెడ్డింగ్ ఈవెంట్స్ లను, ఎన్నో గొప్ప గొప్ప కార్పొరేట్ ఈవెంట్స్ లను గత 25 ఏళ్లుగా దేశ విదేశాలను నిర్వహించిన అపార అనుభవం తమ సంస్థకు ఉందని తెలిపారు. తమ ప్రతిభను గుర్తించి మయూరి ఆర్ట్స్ ఎంతోమంది ప్రముఖుల సమక్షంలో ఉగాది స్వర్ణనంది పురస్కారాన్ని తనకు అందజేయడం ఎంతో ఆనందాని అందించిందని తెలిపారు. అందరి ఆధార అభిమానంతో భవిష్యత్తులో మరిన్ని మంచి ఈవెంట్స్ నిర్వహించడానికి ఇలాంటి పురస్కారాలు ఎంతగానో దోహద పడతాయని ఆనందాన్ని, మనోధైర్యాన్ని ఇస్తాయని డేవిడ్ రాజు తెలిపారు ఈ అవార్డుల కార్యక్రమంలో భాగంగా నటరాజ్ శంకర్ నాట్య కళా అకాడమీ వ్యవస్థాపకురాలు, నాట్య రంగంలో అప్పార అనుభవం ఉన్న ప్రముఖ నాట్య గురువు 'కనక మహాలక్ష్మి' తమ శిష్యురాళ్లతో చక్కటి వృత్యాంశాలను నయనానందకరంగా ప్రదర్శింపజేసి ప్రేక్షకుల అభిమానాన్ని, ప్రశంశలను అందుకున్నారు. అతిథుల చేతుల మీదగా ఉగాది పురస్కారాలను ప్రశంశా పత్రాలను శిష్యులతో కలసి అందుకున్నారు.




## శాంతినికేతన్ విద్యానిలయంలో విద్యార్థిని, విద్యార్థులు ముందస్తుగా ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు.

విజన్ ఆంధ్ర మార్చ్ 18 కుంటాల ఈ సందర్భంగా పాఠశాలలో సాంప్రదాయ వాతావరణంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి ఉగాది ప్రాముఖ్యతను తెలియజేసేపాటలు, నృత్యాలు మరియు ప్రసంగాలు చేశారు. అలాగే ఉగాది పచ్చడి ప్రత్యేకతను గురువులు విద్యార్థులకు వివరించారు. కొత్త సంవత్సరాన్ని సంతోషంగా, ప్రారంభించాలనే సందేశాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్ గారు మాట్లాడుతూ, ఉగాది తెలుగు ప్రజల ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అని తెలిపారు. విద్యార్థులు మన సంప్రదాయాలను గౌరవిస్తూ పండుగలను ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను పిల్లలకు పరిచయం చేసే మంచి అవకాశమని తెలిపారు. చిన్నప్పటి నుంచే విద్యార్థులు భారతీయ సంప్రదాయాలు, పండుగల విలువలను తెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఉగాది కొత్త ఆశలు, కొత్త ఆరంభాలకు ప్రతీక అని డైరెక్టర్ ప్రవీణ్ అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉగాది పండుగను ఆనందంగా జరుపుకున్నారు.

# నిర్మల్ జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు



మొహమ్మద్ నహీం నిర్మల్ టౌన్ జనరల్ సెక్రటరీ :-విజన్ ఆంధ్ర కుంటాల మార్చ్ 18నిర్మల్ జిల్లా ప్రజానీకానికి హిందుబంధువాలందరికి ఉగాది శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నిర్మల్ టౌన్ జనరల్ సెక్రటరీ నిర్మల్ నియోజకవర్గం మొహమ్మద్ నహీం తెలుగు నూతన సంవత్సరశుభాకాంక్షలు


# ప్రధాని ఖేల్ సంసద్ క్రీడలను విజయవంతం చేయాలి

## బి జె వి ఎం అధ్యక్షుడు మణిశంకర్



నారాయణపేట మార్చి18 (విజన్ ఆంధ్ర) భారతదేశపు అతిపెద్ద క్రీడా వేదిక " ప్రధానమంత్రి ఖేల్ సంసద్ మహోత్సవ్ " వచ్చేనెల ఏప్రిల్ 9 నుండి 24 తేదీ వరకు క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్,వార్డువైజు టోర్నమెంట్లు నిర్వహించ బడతాయనీ నారాయణపేట పట్టణ బి జె వై ఎం అధ్యక్షు డు మణిశంకర్ తెలిపారు.బుధవారం ఆయన పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్, కౌన్సిలర్ కమలాపూర్ ప్రభా కర్ తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతు దేశమంతటా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న యువకులు ఆసక్తిగల క్రీడల్లో నైపుణ్యత గల మట్టిలో మాణిక్యాలను వెతికి తీయా లనే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభు త్వం చొరవతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఎంపీ డీకే అరుణమ్మ ఈ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగింద న్నారు. దేశమంతా నిర్వహిం పబడే ఈ క్రీడల ద్వారా మం చి ప్రదర్శన ను కనబరిచే క్రీడాకారులను ఎంపిక చేసి వారిని జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీలకు పంపి రాబోవు 15 సంవత్సరాల కాలంలో ఒలం పిక్స్ లాంటి ప్రపంచ స్థాయి క్రీడాకారులను మన దేశం తరపున ఆడించి తదితర క్రీడాల్లో భారత్ సత్తా చాటాల నేదే ఈ కార్యక్రమ ఉద్దేశం అన్నారు. నారాయణపేట పట్టణంలో తదితర క్రీడల్లో ఆసక్తిగల యువకులు క్రీడాకారులు ఈనెల 24వ తేదీ వరకు ఇట్టి కార్యక్రమ సంబంధిత క్యూఆర్ కోడ్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకొని క్రీడల్లో పాల్గొని విజయవం తం చేయాలని కోరారు.

# వైష్ణవ సేవా సంఘం ఆధ్వర్యంలో పంచాగం పుస్తక ఆవిష్కరణ



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 18,(విజన్ ఆంధ్ర)శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం శ్రీవైష్ణవ సేవా సంఘం మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంచిర్యాల నగరపాలక సంస్థ మేయర్ ధరణి మధూకర్ చేతుల మీదుగా నూతన పంచాంగం పుస్తక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీమాన్ గోవర్ధనగిరి అనంతా చార్యులు అధ్యక్షత వహించగా, ప్రధాన కార్యదర్శి శ్రీమాన్ ఆచి వెంకటరమణా చార్య, కోశాధికారి కనగర్తి శ్రీనాథా చార్య, రాష్ట్ర కార్యదర్శి కొదుమగుళ్ళ సత్యనారాయణా చార్య, జిల్లాలోని శ్రీవైష్ణవ భాగవతోత్తములు సుమారు 50 మంది పాల్గొన్నారు. పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం శ్రీవైష్ణవ సేవా సంఘం ఆధ్వర్యంలో మేయర్ ధరణి మధుకర్ ని సన్మానించి, వేద పండితులు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రాచకొండ గోపాల్ రావు, సూదమల్ల హరికృష్ణ, చిందం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలు



విజన్ ఆంధ్ర మార్చ్ కుంటాల 18 మండల కేంద్రమైన కుంటాలలో స్థానిక ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులు విశ్వావసునామ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, పరాభవనామ సంవత్సరానికి స్వాగతం చెబుతూ అంగరంగ వైభవంగా మిన్నంటే సంబరాలను ఘణంగా జరుపుకున్నారు. ఉగాది పండుగ వృత్తాంతాన్ని, ప్రాముఖ్యతను విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఏత్రాజ్ రాజు గారు తెలియజేస్తూ షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని పిల్లలందరికీ పంచిపెట్టడం జరిగింది.

# మూడు కొత్త పోస్టల్ సేవలు ప్రారంభించిన తపాలా శాఖ




హైదరాబాద్ మార్చ్ 2026, విజన్ ఆంధ్ర ( ఆకెళ్ళ. విశ్వనాథ్ ) : హైదరాబాద్ నగరంతో సహా ఆరు మెట్రో నగరాలలో అందుబాటులోకి 24 గంటలు, 48 గంటలలో కచ్చితంగా డెలివరీ చేసేలా కొత్త పోస్టల్ సేవలను తపాలా శాఖ మంగళవారం ప్రారంభించింది. కచ్చితమైన సమయానికి డెలివరీ అందించేలా రూపొందించిన ఈ 24 సీడ్ పోస్ట్, 24 స్పీడ్ పోస్ట్ పార్సిల్, 48 స్పీడ్ పోస్ట్ సేవలను ఢిల్లీలో కేంద్ర సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తో కలిసి ప్రారంభించారు. హైదరాబాద్ కింగ్ కోటి లోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో నాగరానికి చెందిన ఈ సేవల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ వర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ డాక్టర్ జిల్లా కుమారి నిర్మల్ మాట్లాడుతూ, ఈ కొత్త సేవలను అందుబాటులోకి తీసుకురావడం పోస్టల్ సేవల చరిత్రలో ఒక గొప్ప మైలురాయిగా అభివర్ణించారు. రిటైల్ బిజినెస్ వినియోగదారులలో మారుతున్న అవసరాలను తీర్చడానికి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఇండియా పోస్ట్ ఈ కొత్త సేవలను అందుబాటులోకి తెచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ కొత్త సేవలు ఇప్పుడు హైదరాబాద్, ఢిల్లీ, ముంబై, చెన్నై, కోలేకతా, బెంగళూరు నగరాల్లో అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు. హైదరాబాద్లో 30 బుకింగ్ కార్యాలయాలు 94 డెలివరీ కార్యాలయాలలో ఈ 24 స్పీడ్ పోస్ట్, 24 స్పీడ్ పోస్ట్ పార్శిల్ సేవలను ఇప్పటి నుండి నిర్వహిస్తాయని పేర్కొన్నారు. '24 స్పీడ్ పోస్ట్' సేవలు ప్రత్యేకంగా డాక్కుమెంట్ల డెలివరి కోసం రూపొందిచారని, బుక్ చేసిన 24 గంటలలోనే డాక్యుమెంట్ల డెలివరీ పూర్తవుతుందని, అలాగే 24 సీడ్ పోస్ట్ పార్సిల్ 5 కేజీల వరకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇవి కూడా మరుసటి రోజు కల్లా డెలివరీ అవుతాయని. '48 స్పీడ్ పోస్ట్' సర్వీస్ ద్వారా 48 గంటలలోపు డాక్కుమెంట్ల డెలివరీ జరుగుతుందన్నారు.ప్రత్యేక ప్యాకేజింగ్ కూడిన ఎండ్- టు-ఎండ్ ట్రాకింగ్తో వ్యాపార వినియోగదారుల కోసం ఈ సౌకర్యాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత సేవలు ఓటీపీ ఆధారిత సురక్షిత డెలివరీ, ఇంటిగ్రేషన్ వంటి అదనపు ఫీచర్లు కూడా ఈ మూడు సేవలలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రీజయన్ పోస్ట్ మాస్టర్ జనరల్ ఎం.ఎస్, సుమితా ఆయోధ్య హెడ్ క్వార్టర్స్ రీజియన్ పోర్ట్ మాస్టర్ జనరల్ శ్రీమతి ఎమ్. ఆర్. విశాలాక్షి తెలంగాణ వర్సల్ పోస్టల్ అకౌంట్స్ డైరెక్టర్ శ్రీ సంవర్, హెక్వార్టర్స్ పోస్టల్ డ్విస్ డైరెక్టర్ శ్రీమతి రిప్సన్ బుల్లెట్, హెచ్ ఆర్ పోస్టల్ సర్వీస్ డైరెక్టర్ వై. నరేష్ ఇతరులు, వివిధ శాఖల సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి జూపల్లి కృష్ణారావు ఉగాది శుభాకాంక్షలు



నారాయణపేట ప్రతినిధి మార్చ్ 18 (విజన్ ఆంధ్ర) ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పరిశ్రమ అభివృద్ధి, మత్స్య, క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి 'శ్రీ పరాభవ' నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది (చైత్ర శుద్ధ పాడ్యమి) తెలుగు వారి సాంప్రదాయ నూతన సంవత్సరాది, ఇది వసంత రుతువు ప్రారంభాన్ని మరియు కొత్త ఆశలను సూచిస్తుందని, బ్రహ్మదేవుడు సృష్టిని ప్రారంభించిన రోజుగా ప్రతీతి అని, షడ్రుచుల (6 రుచుల) ఉగాది పచ్చడి జీవితంలోని సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలనే సందేశాన్ని ఇస్తుందనీ మంత్రి పేర్కొన్నారు. ఉగాది మన వారసత్వపు పండుగ అని ఆయన అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు... జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు.సృష్టి ఆరంభంపురాణాల ప్రకారం, చైత్ర శుద్ధ పాడ్యమి రోజున సూర్యోదయ వేళలో బ్రహ్మ దేవుడు సృష్టిని నిర్మించడం ప్రారంభించాడని నమ్మకం. నూతన సంవత్సరం ఇది చాంద్రమాన క్యాలెండర్ ప్రకారం నూతన సంవత్సర ప్రారంభం. ఈ రోజు నుంచి కొత్త యుగం, కొత్త కాలగణన (గ్రహ, నక్షత్ర, రుతు, మాస, వర్షాలు) మొదలవుతాయి. షడ్రుచుల సమ్మేళనం(ఉగాది పచ్చడి): ఉగాది పచ్చడిలోని ఆరు రుచులు – తీపి (చెరకు), కారం (మిరియాలు), చేదు (వేపపువ్వు), ఉప్పు (ఉప్పు), వగరు (మామిడికాయ), చింత (చింతపండు) మన జీవితంలోని ఆనందం, బాధ, కోపం, భయం, ఆశ్చర్యం, విచారం వంటి అనుభూతులను సూచిస్తాయని, జీవితంలో సుఖదుఃఖాలను సమానంగా స్వీకరించాలని దీని అర్థం అని మంత్రి తెలిపారు. ఉగాది ప్రకృతి పండుగ: శీతాకాలం ముగిసి, వసంత రుతువు మొదలయ్యే సమయం ఇది. చెట్లు చిగురించి, కోయిలల కుహూకుహూలతో ప్రకృతి కొత్త అందాన్ని సంతరించుకుంటుందని అన్నారు. పంచాంగ శ్రవణం: ఈ రోజున దేవాలయాలలో లేదా ఇంట్లో పంచాంగం వినడం ద్వారా రాబోయే కాలంలో జరగబోయే శుభ, అశుభాలను తెలుసుకునేందుకు ఉపయుక్తంగా ఉంటుందని ఆయన తెలిపారు.వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చాలి అని మంత్రి ఆకాంక్షించారు. సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని అభిలాషించారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పండగ అన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో.. ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. రైతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధితో అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. జీవితం కష్టసుఖాల సమ్మేళనం, ఉగాది పచ్చడిలోని షడ్రుచుల మాదిరిగానే జీవితంలో ఎదురయ్యే కష్టసుఖాలను సమానంగా స్వీకరిస్తూ ముందుకు సాగాలన్నారు. శ్రీ పరాభవ నామ సంవత్సరంలో తెలంగాణతో పాటు, దేశం మరింత అభివృద్ధి సాధించాలి అని మంత్రి ఆకాంక్షించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరు ఓటర్ జాబితాలో నమోదు కావాలి


## కలెక్టర్ బి.చంద్రశేఖర్



ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చ్18,(విజన్ ఆంధ్ర)అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో నమోదు కావాలన్నదే ఎన్నికల సంఘం ఉద్దేశమని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి బి.చంద్రశేఖర్ అన్నారు. కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో చేపట్టనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమానికి గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు.బుధవారం తన చాంబర్లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ పై గుర్తింపు పొందిన జాతీయ,రాష్ట్ర రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.కేంద్ర ఎన్నికల సంఘం త్వరలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం షెడ్యూల్ ను జారీచేయనున్నదని,ఇందులో భాగంగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు పోలింగ్ బూత్ వారిగా ఏజెంట్లను నియమించాలని కోరారు.2002లో ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని,25 సంవత్సరాల తర్వాత తిరిగి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి అన్ని పార్టీలు సహకరించాలని కోరారు.ఇందులో భాగంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎస్ ఐ ఆర్ లో మ్యాపింగ్ కానీ వారిని తప్పనిసరిగా మ్యాపింగ్ చేసుకోమని చెప్పాలన్నారు.ప్రత్యేక సమగ్ర సవరణ భాగంగా ఓటర్ గా నమోదయ్యేందుకు ఉన్న అర్హతలు తెలియజేస్తూ భారత పౌరుడై ఉండి,18 సంవత్సరాలు పూర్తి చేసి,సంబంధిత నియోజకవర్గంలో నివాసి అయి ఉండాలని తెలిపారు.ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని సవ్యంగా నిర్వహించేందుకుగాను అసెంబ్లీ నియోజకవర్గ స్థాయిలో ఈఆర్వోలు,మండల స్థాయిలో ఏఈఆర్ఓ,సూపర్వైజర్లు,బూత్ స్థాయి అధికారులు ఉంటారని కలెక్టర్ వెల్లడించారు.దీన్ని దృష్టి లో ఉంచుకొని అన్ని రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని కోరారు. ఏజెంట్లు పారదర్శకంగా ఉండాలని,వీరి ద్వారా ఓటర్లకు ముఖ్యంగా మ్యాపింగ్ కాని వారికి మ్యాపింగ్ చేసేలా అవగాహన కల్పించాలని, ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ గురించి అందరికి తెలియజేయాలని ఎన్యుమరేషన్ కానీ వారు తప్పనిసరిగా ఎన్యుమరే షన్ చేయించుకునేలా చూడాలన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్లు మ్యాపింగ్ కాని వారందరూ మ్యాపింగ్ అయ్యేలా అవగాహన కల్పించాలని,ఎన్యుమరేషన్ విషయంలో బిఎల్ఏ లను నియమించడంతో పాటు,బిఎల్వోలు ఇంటింటికి వచ్చినప్పుడు సహకరించాలని, ఎన్యుమరేషన్ దరఖాస్తులను అందరు ఓటర్లకు ఇప్పించేలా చూడాల్సిన బాధ్యత బిఎల్ఏ, బిఎల్ ఓ లపై ఉందని ఆయన చెప్పారు.ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా బి ఎల్ ఓ లు గృహాలను సందర్శించడం జరుగుతుందని ఇంకా మ్యాపింగ్ కానీ వారు మ్యాపింగ్ చేయించుకోవాలని,ఎన్యుమరేషన్ కై ఎన్నికల సంఘం సూచించిన12 డాక్యుమెంట్లలో ఏదో ఒకటి ఆధారంగా చూపించాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు.స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్,నల్గొండ ఆర్ డి ఓ వై.అశోక్ రెడ్డి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ముంతాజ్ అలీ,బిజెపి నుండి లింగస్వామి,టిడిపి నుండి రఫీ,ఏఏపి నుండి అద్దంకి రవి,సిపిఐఎం నుండి నర్సిరెడ్డి,బి ఎస్ పి నుండి యాదగిరి, బిఆర్ఎస్ నుండి పిచ్చయ్య,ఎన్సీపీ నుండి రఫీ,ఎం ఐ ఎం నుండి బషీరుద్దీన్,తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ప్రభుత్వ ఆస్పత్రి, పాఠశాల, హాస్టల్, అంగన్వాడి కేంద్రాలలో పారిశుద్ధ్య సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలి

## -- జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా




మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 18 విజన్ ఆంధ్ర ప్రభుత్వ పాఠశాలలు,అంగన్వాడి కేంద్రాలు,హాస్టళ్లఏరియా ఆసుపత్రిపి.హెచ్.సి.లు,సబ్ సెంటర్ లలో వేసవి లో త్రాగు నీరు,పారిశుద్ధ్యం,డ్రైనేజీ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు.బుధవారం మిషన్ భగీరథ ,వైద్య ఆరోగ్య శాఖ,పంచాయతీ రాజ్,విద్యా శాఖ,మహిళా,శిశు సంక్షేమ శాఖ ల అధికారులతో నిర్వహించిన జిల్లా త్రాగు నీరు,పారిశుద్ధ్య కమిటీ సమావేశంలోజిల్లా కలెక్టర్ త్రాగు నీరు,వర్షపు నీరు నిల్వ,టాయిలెట్ లు,తదితర సమస్యలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, పి.హెచ్.సి లలో ప్రాధాన్యత నిచ్చి విద్య,వైద్య సేవలు అందించాలని స్పష్టం చేశారు.వేసవిలోత్రాగు నీటి సమస్య,,డ్రైనేజీ,పారిశుధ్యం చర్యలు తలెత్తకుండా సంబంధిత శాఖల అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పాఠశాలల్లో త్రాగు నీరు సమస్య,టాయిలెట్ సమస్యలపై చర్చించారు.జడ్చర్ల ఏరియా ఆసుపత్రి లో పారిశుద్ధ్య,డ్రైనేజీ సమస్య పరిశీలించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ను ఆదేశించారు.పాఠశాలల్లో ఈ.జి.ఎస్.ద్వారా మంజూరైన 139 టాయిలెట్ లలో 58 ప్రగతి లో ఉన్నట్లు,3 పూర్తి అయినట్లు డి.ఆర్.డి. ఓ, తెలిపారు.ఈ పనులన్నీ ప్రాధాన్యత నిచ్చి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.1163 అంగన్వాడి లలో 44 చోట్ల త్రాగు నీరు సమస్య ఉందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి తెలిపారు.మిషన్ భగీరథ ఈ ఈ త్రాగు నీటి సమస్య పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.స్వచ్ఛ భారత్ మిషన్ కింద సిటిజన్ పోర్టల్ ద్వారా,ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వాటికి వ్యక్తిగత మరుగు దొడ్లు మంజూరు చేస్తున్నట్లు డి.ఆర్.డి.ఓ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్లకు 594 కు గాను173 వ్యక్తి గత మరుగు దొడ్లు మంజూరు చేసినట్లు డి.ఆర్.డి.ఓ తెలుపగా మిగతా వాటిని కూడా మంజూరు చేయాలని సూచించారు.కమ్యూనిటీ సోక్ పిట్ లు పనులు కూడా సమీక్షించారు.పంచాయతీ కార్యదర్శులు,ఎం.పి.ఓ.లతో సమీక్షించి పనులు పూర్తికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు.సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,మిషన్ భగీరథ ఇంట్రా ఈ ఈ జయా బాయి,డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్,జిల్లా సంక్షేమ అధికారిని జరీనా,డి.ఆర్.డి.ఓ నర్సింహులు,తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 19 రైతు మేళ జరగబోయే కార్యక్రమం క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి18 మార్చి నంగునూరు మండలం నర్మెట్ట ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ 22వ తేదీన సీఎం ప్రారంభం మరియు ఈనెల 19 గురువారం రోజు రాష్ట్ర మంత్రులచే రైతు మేళా ప్రారంభోత్సవం కార్యక్రమం ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కే. హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారుబుధవారం సంబంధిత అధికారులతో కలిసి ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించిన జిల్లా కలెక్టర్ కే హేమావతి హెలిప్యాడ్ ఏర్పాటు, బహిరంగ సభ ఏర్పాటు మరియు రైతు మేళా కోసం సిద్ధం చేస్తున్న 150 స్టాళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 19వ తేదీన రాష్ట్ర మంత్రులు రైతు మేళా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, హార్టికల్చర్, పశుసంవర్ధక, మార్క్ ఫెడ్, ఫిషరీస్, నాబార్డ్, విజయ డైరీ, బ్యాంకర్స్, సహకార, వివిధ వ్యవసాయ టెక్నాలజీ సంస్థలు తదితర సంస్థలు మరియు శాఖలకు సంబంధించి 150 స్టాళ్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ స్టాళ్లలో ఆయా శాఖల ద్వారారైతులకుఉపయోగకరమైనపరికరాలను,నమూనాలను మరియు లైవ్ స్టాకులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. 19వ తేదీన ప్రారంభమై 22వ తారీకు వరకు కొనసాగనున్న ఈ రైతు మేళాలో ప్రతిరోజు 3000 నుండి 5000 మంది రైతులు సందర్శిస్తారని అందుకు అవసరమైన అన్ని ఏర్పట్లను చేయాలని అధికారులనుఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రులచే రైతు మేళాను ప్రారంభించడానికి అవసరమైన ఏర్పాట్లను కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపారని, జిల్లా ఉద్యానవన అధికారి సువర్ణ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కొండల్ రెడ్డి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ మేనేజర్ శ్రీకాంత్, ఆర్ అండ్ బి, సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు రవికుమార్, భూపాల్, తిరుపతి నాయక్ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వందేమాతరాన్ని అవమామించిన మజ్లిస్ ఎమ్మెల్యే లను భర్తరఫ్ చేయాలి

## రఘువీర్ యాదవ్



నారాయణపేట మార్చి 18 (విజన్ ఆంధ్ర) అసెంబ్లీ సమావేశం ప్రారం భంలో జాతీయ గేయం వందేమాతరం ఆలాపించే సమయంలో బయటకు వెళ్లి వందే మాతర గీతాన్ని అవ మానించిన ఎంఐఎం ఎమ్మె ల్యేలను బర్తరఫ్ చేయాలనీ కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్ ఒక ప్రక టనలో డిమాండ్ చేశారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల ప్రారంభంలో కేంద్ర ప్రభుత్వ సూచనల మేరకు 150 సంవత్సరాల వందేమాతర చరిత్ర సందర్భంగా అసెంబ్లీ సమా వేశాల ప్రారంభంలో వందేమా తర గీతాన్ని ఆలపించి అసెం బ్లీ సమావేశాలు ప్రారంభిం చాల్సి ఉంది.కానీ తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభంలో వందే మాతర గీతం ఆలపిస్తుండగా అదే సమ యంలో కేంద్ర ప్రభుత్వ ఆదే శాలకు వ్యతిరేకంగ మజ్లిస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీని బహిష్కరించి బయటకు వెళ్లి పోవడం కేంద్ర ప్రభుత్వం నిర్ణ యాలను, జాతీయ భావన ను వ్యతిరేకించడం దేశ చట్టాలను అవమానించడమేననిఅన్నారు.శాసనసభా స్పీకర్ వెంటనే స్పందించి మజ్లిస్ శాసనసభ్యుల ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.అలాగే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

# పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలి

## కలెక్టర్ బి.చంద్రశేఖర్



ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో, మార్చ్18,నిర్మాణాలు పూర్తయిన ఇందిరమ్మ ఇండ్లను గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ కోరారు.బుధవారం కనగల్ మండలం,తెలకంటి గూడెంలో ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.తెలకంటి గూడెంలో ఇందిరమ్మ పథకం కింద నిర్మిస్తున్న మొత్తం ఇండ్లు, ఇప్పటివరకు ప్రారంభించినవి,ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇండ్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు.నిర్మాణాలు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.కాగా ఇందిరమ్మ ఇళ్ల కాలనీలో నీటి ఎద్దడి ఉందని,ఎండాకాలం సమస్య ఎక్కువగా ఉంటుందని,అందువల్ల తాగునీటి సమస్య తీర్చాలని ఇందిరమ్మండ్ల గృహాలబ్ధిదారులు జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం దూరం నుండి పైపు లైను వేసుకుని నీటిని తెచ్చుకుంటున్నట్లు వారు తెలిపారు.ఈ విషయమై ఆర్డబ్ల్యూఎస్ ఏఈని తేలకంటి గూడెం కు పంపిస్తానన్నారు.తాగు నీటిని సరఫరా చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి తెలకంటి గూడెంకు తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తాగునీటి పనులు మంజూరు ఇచ్చిన వెంటనే పనులు ప్రారంభించాల్సిందిగా ఆయన పంచాయతి కార్యదర్శిని ఆదేశించారు.

## ఇందిరాగాంధీ స్టేడియంను ఇండోర్ స్టేడియంగా అభివృద్ధి చేస్తాం

### - పాత్రికేయుల సమావేశంలో మహమ్మద్ అలీ షబ్బీర్



కామారెడ్డి బ్యూరో మార్చ్ 18 (విజన్ఆంధ్ర) ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మీడియా సమావేశం నిర్వహించారు. కామారెడ్డిలో అంతర్జాతీయ స్థాయి క్రీడా వసతుల అభివృద్ధి చేస్తామన్నారు. కామారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ స్పోర్ట్స్ ,పబ్లిక్ హెల్త్ అధికారులతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కామారెడ్డిని క్రీడల హబ్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందని తెలిపారు. ఇందిరాగాంధీ స్టేడియంను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేసేందుకు రూ. 8 కోట్ల నిధులు కేటాయించామని వెల్లడించారు. స్టేడియాన్ని ఇండోర్ స్టేడియంగా అభివృద్ధి చేయడానికి అదనంగా ఒక ఎకరా స్థలాన్ని ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి స్థలం కోరగా, వెంటనే ఆమోదం తెలిపి ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. ఆ ఉత్తర్వులను జిల్లా కలెక్టర్‌కు అందజేసినట్లు వెల్లడించారు. ఇందిరాగాంధీ స్టేడియం అభివృద్ధి పనులను ప్రతిపాదిత ఇండోర్ స్టేడియం స్థలాన్ని అధికారులు కలిసి పరిశీలించినట్లు పేర్కొన్నారు. స్టేడియం అభివృద్ధికి టెక్ మహీంద్రా సంస్థ సుమారు రూ. 70 లక్షల వరకు సహకారం అందించినట్లు తెలిపారు. స్టేడియంలో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాలు తెలియజేశారు.

## డాక్టర్ ప్రజలకు కనిపించే దైవం,రోగి బాధలో ఉన్నప్పుడు కనిపించేది డాక్టర్

### - మహమ్మద్ షబ్బీర్ అలీ




కామారెడ్డి బ్యూరో మార్చ్ 18 (విజన్ఆంధ్ర)కళాభారతిలో మెడికల్ విద్యార్థుల ఫేర్‌వెల్ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ హాజరయ్యారు. కామారెడ్డి పట్టణ కేంద్రంలోని కళాభారతిలో నిర్వహించిన మెడికల్ కళాశాల విద్యార్థుల ఫేర్‌వెల్ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంబిబిఎస్ పూర్తి చేసిన విద్యార్థులను ఘనంగా సన్మానించి, వారికి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసంగించిన షబ్బీర్ అలీ , వైద్య విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, బుధవారం మీ జీవితంలో ఒక కీలక మైలురాయి. మీరు సాధించిన విజయం మీ కుటుంబ సభ్యులు, గురువులు కామారెడ్డి జిల్లాకు గర్వకారణం అని పేర్కొన్నారు. డాక్టర్ అంటేనే ప్రజలకు కనిపించే దైవం. రోగి బాధలో ఉన్నప్పుడు అతనికి ముందుగా కనిపించేది డాక్టర్ ముఖమే కేవలం ఉద్యోగం చేయడం కాదు, సమాజానికి సేవ చేసే మహోన్నత వృత్తిలోకి అడుగుపెడుతున్నారు అని అన్నారు. వైద్యులు తమ వృత్తిలో సేవకు ప్రాధాన్యం ఇవ్వాలని, పేద ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. "ఒక చిరునవ్వుతో ఇచ్చే సేవ, ఒక మంచి మాటతో ఇచ్చే ధైర్యం అనేక ప్రాణాలను కాపాడగలవు" అని అన్నారు. కామారెడ్డిలో చదివిన విద్యార్థులు ప్రపంచస్థాయికి ఎదగగల సామర్థ్యం కలవారని, తమ ప్రతిభతో జిల్లాకు దేశవ్యాప్తంగా, అంతర్జాతీయ స్థాయిలో పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. స్థానికంగా ప్రాక్టీస్ చేసి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ నాగేశ్వరరావును ఉదాహరణగా ప్రస్తావిస్తూ, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అలాగే వైద్య విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ ఉండాలని, వైద్య శాస్త్రంలో మారుతున్న పరిజ్ఞానాన్ని అలవరచుకోవడం అవసరమని తెలిపారు. తల్లిదండ్రుల త్యాగాలు, గురువుల మార్గదర్శకత్వాన్ని మరువకుండా, వారికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యాబోధన చేసిన అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించిన ఆయన, వారి కృషి వల్లే విద్యార్థులు ఈ స్థాయికి చేరుకున్నారని కొనియాడారు. ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ముఖ్యంగా వైద్య విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ఆధునిక సౌకర్యాలు మరియు సంక్షేమ పథకాలను అందించేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విద్యార్థులందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షిస్తూ, వారు చదివిన కళాశాల పేరు దేశవ్యాప్తంగా వినిపించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వాల్య రాథోడ్, మున్సిపల్ చైర్మన్ ఉమాశ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, పాత రాజు, ఐరన్ నర్సయ్య ,సుతారి రమేష్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, ఐరేనీ సందీప్ ,గుడుగుల శ్రీనివాస్, అనంతరెడ్డి, కదిరి గోపాల్ రెడ్డి, అబ్రబోయిన స్వామి,పట్టణ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్, సుఖదేవుల ఆశయసాధనకుకృషిచేద్దాం

ఊట్కూర్, మార్చి 18 ( విజన్ ఆంధ్ర) భగత్ సింగ్, సుఖదేవుల ఆశయ సాధనకు కలిసికట్టుగా కృషి చేద్దామని పి ఐ ఎల్ నారాయణపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దు పిలుపునిచ్చారు. బుధవారం ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ లో భగత్ సింగ్, సుఖదేవుల వర్ధంతి గోడపత్రికలువిడుదలచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధిపత్యం కోసం యుద్ధోన్మాదాన్ని ప్రేరేపిస్తున్న అమెరికా సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈనెల 23 నుండి 30 వరకు భగత్ సింగ్ సుఖదేవుల వర్ధంతి వేడుకలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు అనిల్, రాజు, మహిపాల్, లొట్టి మల్లేష్, పిడి ఎస్ యు నాయకులు శ్రీను, అనిల్ తదితరులు పాల్గొన్నారు. బిజ్వార్ లో వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్ధు.

# నూతన సాంకేతికతతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చు

### నల్లగొండ జిల్లా పట్టుపురుగుల పెంపకానికి అన్ని రకాలుగా అనుకూలం

### జిల్లా కలెక్టర్ : బి.చంద్రశేఖర్



ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో,మార్చ్18,(విజన్ ఆంధ్ర) ప్రభుత్వ చేయూత,నూతన సాంకేతికతతో రైతులు వ్యవసాయంలో అదిక ఆదాయం పొందవచ్చని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ చెప్పారు. నల్గొండ జిల్లా పట్టు పురుగుల పెంపకానికి అన్ని రకాల అనుకూలం అన్నారు. పంట మార్పిడిలో భాగంగా రైతులు పట్టుపురుగుల పెంపకం పై దృష్టి సారించాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా,కనగల్మండలం,నరసింహపురం లో రైతు పుండరీకం సాగు చేస్తున్న పట్టుపురుగుల పెంపకం కేంద్రాన్ని సందర్శించారు. పట్టుపురుగుల పెంపకానికి ఉపయోగ పడే భూములు,విస్తీర్ణం,పెట్టుబడి ఖర్చు,వాతావరణ అనుకూలత, కూలీలు తదితర వివరాలను రైతు పుండరీకం ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పట్టుపురుగుల పెంపకం రైతు పుండరీక మాట్లాడుతూ పట్టు పట్టుపురుగుల పెంపకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తున్నాయని,ఒక ఎకరాకు పెట్టుబడి 8 నుండి 10 లక్షలు ఖర్చు అవుతుందని,ప్రతి సంవత్సరం 8 పంటలు తీయవచ్చని,ఒక పంటకు లక్ష రూపాయల నుండి నాలుగు లక్షల వరకు ఆదాయం వచ్చిన సందర్భాలు ఉన్నాయని,తాను రెండు ఎకరాల్లో పట్టుపురుగుల పెంపకాన్ని చేపట్టానని2017 సంవత్సరంలో పట్టుపురుగుల పెంపకం ప్రారంభించామని ఇప్పటివరకు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ పట్టుపురుగుల పెంపకాన్ని చేపట్టవచ్చని, ముఖ్యంగా వరి లాంటి మంటలకు వచ్చే తెగులు, ఎలాంటి చీడపీడల బెడద ఉండదని,కేంద్ర ప్రభుత్వం 50 శాతం,రాష్ట్రప్రభుత్వం 25 శాతం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు. రైతులకు మంచి లాభకారంగా ఇది ఉ ఒదన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పట్టుపురుగుల పెంపకానికి ఆసక్తి ఉన్న రైతులను ప్రోత్సహించాలని,ఏప్రిల్ 2న గ్రామాలలో నిర్వహించే ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక గ్రామసభలలో పట్టుపురుగుల తోటల పెంపకానికి రైతులకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. పట్టు పురుగుల పెంపకానికి ప్రభుత్వం ఇచ్చే చేయూతను ఉ పయోగించుకోవడం,అలాగే వ్యవసాయంలో నూతన సాంకేతికతను,మేలైన పద్ధతులను ఉపయోగించడం ప్రభుత్వ సబ్సిడీ వంటివాటిని పొందడం ద్వారా మంచి ఆదాయం వస్తుందని అన్నారు. రైతులు మూస పద్ధతిలో కాకుండా అన్ని రకాల పంటలు పండించాలని,ముఖ్యంగా జిల్లాలో ఆయిల్ ఫామ్ పట్టు పురుగుల పెంపకానికి ముందుకు రావాలని,వరి పండించడంలో తెలంగాణ దేశంలోనే ముందుందున్నప్పటికి ప్రత్యమ్నయ పంటల పట్ల కూడా రైతులు దృష్టి సారించాలని,ఆయిల్ పామ్,ఉద్యాన తోటల పెంపకం, పట్టు పురుగుల పెంపకం చేపట్టాలన్నారు. ప్రత్యేకించి సెరికల్చర్ లో సబ్సిడీ బాగా ఉందని,దీంతోపాటు ఈ పంటలో ఎలాంటి వృధా లేనందున నష్టం కూడా రాదని,సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడులు లాభాలు వస్తాయని,పట్టుపురుగుల పెంపకానికి నల్గొండ జిల్లా భూమి,నీరు,అన్నీ అనుకూలంగా ఉన్నాయని,అలాగే సెరికల్చర్ కు మంచి మార్కెట్ తోపాటు మంచి డిమాండ్ ఉందని దీన్ని రైతులు ఉ పయోగించుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ రైతు పుండరీకం కు కేంద్ర ప్రభుత్వం ద్వారా మంజూరు చేసిన సెరికల్చర్ రిసోర్స్ సెంటర్ ను సందర్శించి రైతులతో మాట్లాడారు. గ్రామాలలో సర్పంచ్ లు సేరికల్చర్ పంట పట్ల ప్రోత్సహించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని సర్పంచులను కోరారు. అదేవిధంగా వ్యక్తిగత మరుగుదొడ్ల బిల్లులుపై ఆరా తీశారు. సెక్రటరీ తో మాట్లాడి వ్యక్తిగత మరుగుదొడ్లకు బుక్ చేసుకోవడం ద్వారా వ్యక్తి గత మరుగుదొడ్ల బిల్లులను పొందవచ్చని అన్నారు. జిల్లా ఉద్యాన శాఖ డిడి సుభాషిని మాట్లాడారు. హార్టికల్చర్ అధికారి అనంతరెడ్డి,నరసింహపురం సర్పంచు రాజేశ్వరి,ఇతర గ్రామాల సర్పంచులు, తదితరులు ఉన్నారు.

## అతివేగంతో ప్రమాదాలు కుటుంబాలలో అందకాలు

### -- ట్రాఫిక్ నియమాలు పాటించాలి

### -- రూరల్ సీఐ గాంధీ నాయక్



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 18 విజన్ ఆంధ్ర అతివేగంతో వాహనాలు నడిపిస్తే ప్రమాదాలు జరిగి కుటుంబాలలో అందకాలు అదుముకుంటాయని, ట్రాఫిక్ నియమాలు పాటించాలని రూరల్ సీఐ గాంధీ నాయక్ అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అరైవ్ అలైవ్ సైబర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా "అరైవ్ అలైవ్ (ఙాతీ-తీఙజవఙాశ్రీఙజవ)" రోడ్డు భద్రతా, సైబర్ నేరాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడీవో అధికారులు, రూరల్ సబ్ ఇన్స్పెక్టర్లు విజయకుమార్, భూపాల్ రెడ్డి పాల్గొన్నారు. మహబూబ్ నగర్ రూరల్ మండలంలోని గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు మరియు ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ గాంధీ నాయక్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం, అతివేగంగా డ్రైవింగ్ చేయకపోవడం వంటి విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అదేవిధంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని లింకులు క్లిక్ చేయకూడదని, ఓటీపీలు మరియు బ్యాంకు వివరాలను ఎవరికీ ఇవ్వకూడదని ప్రజలకు అవగాహన కల్పించారు. మరియు సమాజంలో పెరుగుతున్న మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి వివరించి యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల రవాణా లేదా వినియోగం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రత, సైబర్ నేరాల నివారణ మరియు మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించారు.

## 99 రోజుల కార్యాచరణ పకడ్బందీగా అమలు చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 18,(విజన్ ఆంధ్ర)99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికా కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి చంద్రయ్య అన్నారు. బుధవారం మంచిర్యాల పట్టణంలో కొనసాగుతున్న కార్యక్రమం పురోగతిని మున్సిపల్ కమిషనర్ అన్వేష్ తో కలిసి క్షేత్రస్థాయిలో ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, ఈ క్రమంలో ప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 9వ డివిజన్‌లో పర్యటించి పారిశుద్ధ్య కార్యక్రమాల నిర్వహణ తీరును పరిశీలించి శుభ్రత పనుల నిర్వహణ తీరుపై స్థానిక ప్రజలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మంగళవారం రాత్రి కురిసిన వర్షాల కారణంగా కాలువలు పొంగి పొర్లడంతో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనులు వేగవంతం చేయడంతో పాటు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ఇంటి నిర్మాణంలో అవలంబించవలసిన నిబంధనలను లబ్ధిదారులకు వివరించాలని అధికారులను సూచించారు. అంగన్వాడీ, సీతారాంపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి వంటశాల, మధ్యాహ్న భోజనం నాణ్యత, విద్యార్థులకు అందిస్తున్న మెనూ, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి అభ్యాస స్థితిగతులను తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషకాహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు సంబంధించి ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేయాలని, మహిళల అభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకువెళ్లి మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తి దిగుమతుల అంశాలపై కూడా కేంద్రాన్ని ప్రశ్నించిన ఎంపీ రఘురాం రెడ్డి



ఖమ్మం బ్యూరో మార్చి 18 (విజన్ ఆంధ్ర) తెలంగాణలో వ్యవసాయ అభివృద్ధి, రైతుల సంక్షేమానికి సంబంధించిన పలు కీలక అంశాలను లోక్‌సభలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రస్తావించారు. రైతుల ఆదాయం స్థిరీకరణ, మార్కెట్ భరోసా, మౌలిక వసతుల అభివృద్ధితో పాటు దేశంలో బొగ్గు ఉత్పత్తి, సరఫరా వ్యవస్థపై కూడా కేంద్రాన్ని ప్రశ్నించారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలపై దృష్టి సారించండితెలంగాణలో సుమారు 3,300 ఎకరాల్లో కొబ్బరి సాగు జరుగుతుండగా, ఇందులో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లోనే అధిక విస్తీర్ణం ఉన్నట్లు ఎంపీ తెలిపారు. అశ్వరావుపేట లేదా దమ్మపేటలో కొబ్బరి అభివృద్ధి బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. రైతులకు సాంకేతిక సహాయం, నాణ్యమైన సాగు, మార్కెట్ అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. లివ్యవసాయానికి ప్రత్యేక మద్దతు అవసరంరాష్ట్రంలోని 14 ఫుడ్ ప్రాసెసింగ్ జోన్లను మెగా ఫుడ్ పార్క్‌లతో సమానంగా గుర్తించాలని సూచించారు. పీఎంకేఎస్ వై కింద మరింత ప్రోత్సాహం అందించాలని కోరారు. దీంతో రైతులకు ఆదాయం పెరగడంతో పాటు గ్రామీణ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. లిమక్క రైతులను ఆదుకోండిరాష్ట్రంలో మొక్కజొన్న ఉత్పత్తి సుమారు 16.85 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్నప్పటికీ, ధరలు కనీస మద్దతు ధర కంటే తక్కువగా ఉండటంతో రైతులు నష్టపోతున్నారని తెలిపారు. నాఫెడ్ ద్వారా కొనుగోళ్లు చేపట్టి మార్కెట్ స్థిరీకరణ చేయాలని కేంద్రాన్ని కోరారు. ఆయిల్ పామ్ రైతులకు రక్షణ కావాలినేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో సుమారు 97,400 హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని పేర్కొన్నారు. క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతి సుంకం తగ్గింపుతో రైతులకు ధరలు పడిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రామగుండం ఫర్టిలైజర్స్‌కు గ్యాస్ సరఫరా పెంచాలని ఎంపీ కోరారు. లికౌలు రైతులు, వ్యవసాయ కూలీలకు న్యాయం చేయాలికేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి కేటాయింపులు 3.47% నుంచి 2.63%కు తగ్గినట్లు పేర్కొన్నారు. దేశ జనాభాలో దాదాపు 46% మంది వ్యవసాయంపై ఆధారపడుతుండగా, జీడీపీలో వాటా కేవలం 16% మాత్రమే ఉందని తెలిపారు. పీఎం-కిసాన్ పథకంలో సుమారు 70 లక్షల మంది లబ్ధిదారులు తగ్గినట్లు ప్రస్తావించారు. కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులు ఇంకా పథకం పరిధిలోకి రాకపోవడం అన్యాయమని విమర్శించారు. బొగ్గు ఉత్పత్తి పెరిగినాడ దిగుమతులే ఆధారందేశంలో బొగ్గు ఉత్పత్తి పెరుగుతున్నప్పటికీ, దిగుమతులపై ఆధారం పూర్తిగా తగ్గలేదని కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి లోక్‌సభలో తెలిపారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా దేశంలో 18,713 మెగావాట్ల సామర్థ్యంతో 17 విద్యుత్ కేంద్రాలు పూర్తిగా దిగుమతి బొగ్గుపైనే నడుస్తున్నాయని వెల్లడించారు. కోల్ ఇండియా లిమిటెడ్ సరఫరాలు 2020-21లో 596.2 మిలియన్ టన్నుల నుంచి 2024-25లో 781.1 మిలియన్ టన్నులకు పెరిగాయని తెలిపారు. 2026 మార్చి 12 నాటికి 122.46 మిలియన్ టన్నుల నిల్వలు ఉన్నట్లు వెల్లడించారు. బొగ్గు రవాణా మెరుగుదలకు 'కోల్ లాజిస్టిక్స్ ప్లాన్' అమలు చేస్తూ, 2030 నాటికి 33 కీలక రైల్వే ప్రాజెక్టులు పూర్తి చేయాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి వివరించారు.

## జిల్లా ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు



సూర్యాపేట మార్చి 18:(విజన్ ఆంధ్ర)జిల్లా ప్రజలందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలుగు సంవత్సరాది అయిన ఉగాది పండుగ ప్రతి కుటుంబానికి ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉగాది పండుగ కొత్త ఆశలు, కొత్త లక్ష్యాలకు శ్రీకారం చుట్టే శుభదినమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా, సురక్షితంగా పండుగను జరుపుకోవాలని సూచించారు. సమాజంలో సౌభ్రాతృత్వం, ఐక్యత మరింత బలపడాలని, జిల్లా అభివృద్ధికి ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని పండుగ వేడుకలను నిర్వహించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని ప్రజలకు సూచించారు. శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, పరిశుభ్రమైన వాతావరణంలో ఉగాది వేడుకలు జరుపుకోవాలని తెలిపారు. ఈ ఉగాది ప్రతి ఒక్కరికి శాంతి, సమృద్ధి, సుఖసంతోషాలను తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

## నీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలి

### -- మేయర్ మమత, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 18 విజన్ ఆంధ్ర
మహబూబ్ నగర్ కార్పొరేషన్ అన్ని డివిజన్ లలో తాగి నీటి సరఫరాకు ఆటంకం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని మేయర్ గుమ్మల మమత , డిప్యూటి మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డిలు అధికారులను ఆదేశించారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మూడ చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , మహబూబ్ నగర్ నగర పాలక సంస్థ కమీషనర్ రామాంజులు రెడ్డి, మునిసిపల్ ఇంజినీర్, పబ్లిక్ హెల్త్ ఇంజినీర్లు, మిషన్ భగీరథ్ అధికారుల తో మంచి నీటి సరఫరా పై సమీక్షించారు .రాబోయే వేసవి దృష్టి లో ఉంచుకొని, రోజుకు రోజుకు ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో నగరంలోని అన్ని వార్డులకు అంతరాయం లేకుండా నీటి సరఫరా జరిగేలా చూడాలని, పైప్లైన్ మరమ్మతులు, లీకేజీల వల్ల నీరు వృధా కాకుండా తక్షణమే మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన చోట కొత్త పైప్లైన్ల పనులను వేగవంతం చేయాలని, మేయర్, డిప్యూటి మేయర్ మునిసిపల్ అధికారులను ఆదేశించారు. నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న ఎత్తైన ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో డివిజన్ల యందు పరిశీలన చేసినప్పుడు పవర్ బోర్లు సరిగ్గా పని చేయడం అని వచ్చిని పిరాద్యులను వెను వెంటనే రిపేర్ చేయవలెనని మునిసిపల్ అధికారులను ఆదేశించారు. మహబూబ్ నగర్ నగర పాలక సంస్థకు జడ్చర్ల బౌూ నుండి మంచి నీటి సరఫరా సరిగ్గా బరగడం లేదు అని, =బౌూ అధికారులు, ప్రతి రోజు 14 వీ×ూణ మంచి నీటి సరఫరా చేయుటకు తగిన చర్యలు వెంటనే తీసుకొనవలేని ఆదేశించారు. ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, నీటి సరఫరా వేళల్లో కచ్చితత్వం పాటించాలని మేయర్ మరియు డిప్యూటి మేయర్ అధికారులను ఆదేశించారు. మిషన్ భగీరథ నీటిని సమర్థవంతంగా వినియోగించుకుంటూ, ఎక్కడా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రణాళికలు తయారు చేసి అమలు చేసే విధంగా చర్యలు తీసుకొనవలెనని ఆదేశించారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీనివాస్ , డీ.ఇ.లు గీత, శ్రీనివాస్ గౌడ్, ఎ.ఇ., మహేష్, రాఘవేందర్, పబ్లిక్ హెల్త్ డిపార్ట్ మెంట్ మునిసిపల్ ఇంజినీర్ పి. విజయ్ భాస్కర్ రెడ్డి . డీ.ఇ. మల్లేష్ ,ప్రవీణ్ కుమార్ రెడ్డి, మునిసిపల్ ఇంజినీర్లు, మురళి మోహన్ రెడ్డి డీ.ఇ.లు నర్సింహులు , హేమలత, విజయ్ కుమార్ అధికారులు పాల్గొన్నారు

## అఖిలభారత అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం



మహబూబ్ నగర్ రూరల్ మార్చి 18 విజన్ ఆంధ్ర అఖిలభారత అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదాన కార్యక్రమం మహబూబ్ నగర్ జిల్లా హాన్వాడ మండలం టంకర గ్రామంలో బుధవారం అయ్యప్ప భక్తులు నిర్వహించారు.అయ్యప్ప భక్తులు కృష్ణయ్య గురుస్వామి శివకుమార్ వెంకటేష్ ఉప సర్పంచ్ బాలరాజ్ నరేష్ రాము రమేష్ రాజు అయ్యప్ప భక్తుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి అమావాస్యకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు .అన్నప్రసాద కార్యక్రమంలో అయ్యప్ప భక్తులందరు గ్రామ ప్రజలందరూ సహాయ సహకారాలు అందించారు టంకర గ్రామంలో ఎవరైనా యువకులు పుట్టినరోజులు జరుపుకొని అనవసరమైన ఖర్చులు చేయకుండా ఇలాంటి అన్నదాన కార్యక్రమాలకు సహకరించాలని అయ్యప్ప భక్త బృందం కోరారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో గురుస్వామి కృష్ణయ్య, మెండే శివకుమార్, మద్ద వెంకటేష్ ,,(ఉపసర్పంచ్) సాకలి రఘు, గుదే నరేష్, కుర్సలి నరేష్, గుండెలి బాలరాజ్, వార్ల రాజు, వర్ల మల్లేష్, మఠం మహేష్, బోయిన చిన్నప్ప, అయ్యప్ప భక్త బృందం అంత కలిసి ఈ యొక్క కార్యక్రమాన్ని జయప్రదం చేశారు


## అభివృద్ధి పేరిట కూల్చివేతలు సరైంది కాదు

### బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్



మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చ్ 18,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ లో పండుగల సమయంలో అభివృద్ధి పేరిట కూల్చివేతలు సరైంది కాదని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీనివాస టాకీస్, మార్కెట్ రోడ్, రైల్వే స్టేషన్ రోడ్, బస్టాండ్ ప్రాంతాల్లో వ్యాపారస్తులకు ఎలాంటి నోటీస్ లు ఇవ్వకుండా మున్సిపల్ అధికారులు అభివృద్ధి పేరుతో కూల్చివేతలు జరపడాన్ని అయన పరిశీలించారు. పండుగ ముందు ఇలాంటి పనులు చేపట్టడంను బీజేపీ ఖండిస్తుందన్నారు. నగర అభివృద్ధికి బీజేపీ వ్యతిరేకం కాదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం హిందూ పండుగల సమయంలో కూల్చివేతలు జరిపి, ప్రజలను ఇబ్బంది పెట్టడం సమంజసం కాదన్నారు. టెండర్ ఖరారు కాకుండానే పనులు మొదలు పెట్టడం తెలంగాణ రాష్ట్రంలో ఒక మంచిర్యాలలోనే జరుగుతుందని ఆరోపించారు.పండుగల అనంతరం పనులు చేపడితే బాగుండేదని తెలిపారు.కూల్చివేతలు వేగంగా చేసిన, పనులు వేగవంతంగా చేసి వ్యాపారస్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## 'ద బెస్ట్ టిబి అధికారి అవార్డు-26'కు డాక్టర్ అడెపు రాజేశంకు ఎంపిక



హైదరాబాద్, మార్చి 18 (విజన్ ఆంధ్ర) : గత 25 ఏళ్లుగా వైద్య రంగంలో క్షయ వ్యాధి నివారణకై ఎనలేని నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర టిబి నియంత్రణ అధికారి, సివిల్ సర్జన్, స్పెషలిస్ట్, జాయింట్ డైరెక్టర్ క్షయ వ్యాధి శిక్షణ ప్రదర్శన కేంద్రం డైరెక్టర్ గా సేవలందిస్తున్న డాక్టర్ అడెపు రాజేశంకు ఉన్నత టీబీ అధికారి అవార్డు-2026కు ఎంపిక చేసినట్లు తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్(టీసీసీ) రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఈనెల 24న స్టేట్ టిబి సెంటర్ డీఏం అండ్ హెచ్ఎస్ క్యాంపస్ కోఠిలో జరిగే సదస్సులో ఈ అవార్డును ప్రధానం చేస్తారని తెలిపారు. క్షయ రహిత రాష్ట్రం కోసం నిరంతరం కృషి చేస్తూ తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం దేశంలోనే ఉత్తమ పనితీరు కనబరుస్తున్న రాష్ట్రంగా నిలవడానికి డాక్టర్ రాజేశం ఎనలేని కృషి చేశారని అన్నారు.

## హనుమాన్ మాలదారణ తోనే ముక్తికి మార్గం



నారాయణపేట మార్చ్ 18 (విజన్ ఆంధ్ర) హనుమాన్ మాల దారణ తోనే మానవజన్మకు సార్థకమని భక్తి భావనతోనే భగవంతునికి చేరువ కావచ్చునని శ్రీరామ భక్త హనుమాన్ నామస్మరణ సృష్టి లో మహా శక్తి వంత మైనదని స్వామి వారిని కొలిచిన వారికి సకల కోరికలు నెరవేరుతాయని గురుస్వామిశరణప్ప చారి అన్నారు బుధవారం జిల్లాకేంద్రంలోని సాయి విజయ కాలనీలో గల హనుదేవాలయంలో 38 మంది41రోజుల హనుమాన్ మాలదారణ చెప్పట్టి దీక్ష కొనసాగిస్తున్నారు దీక్ష కాలం ముగిసిన అనంతరం కిస్కింద హనుమాన్ దేవాలయంలో స్వామి వారికి ఇరుముడి సమర్పిస్తామన్నారు

## కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రంను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



ఆత్మకూర్(ఎం) మార్చ్ 18(విజన్ ఆంధ్ర ) ఆత్మకూరు మండల కేంద్రంలో ప్రధాన రహదారి లో కేహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంను ప్రారంభించిన మాజీ ప్రభుత్వ విప్ మాజీ శాసన సభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలి వేంద్రం నిర్వాహకులు కేహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొప్పుల హరిదీప్ రెడ్డి ఈ సందర్భంగా మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ వేసవి కాలంలో వడ దెబ్బకు ఎంతో మంది అనారోగ్యం చెందుతారని సమయానికి నీరు త్రాగాలని లేదంటే ఆరోగ్య సమస్యలు ఎదురు అవుతాయని సూచించారు బాట సారులకు దాహార్తి తీర్చడం గొప్ప విషయం అని ఆత్మకూరు మండల ప్రజలకు కేహెచ్ఆర్ చలివేంద్రం తో పాటు ఎంతో మందికి తమ వంతు సేవలను అందించడం అభినందనీయం అని ప్రశంసించారు. ప్రజలలో ఉంటూ ప్రజా సేవ చేయడం నా అదృష్టం అని ప్రజా ఆశీస్సులు ఉన్నంత వరకు మేము మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్ముందు ఇలాంటి మరెన్నో సేవా కార్యక్రమాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి మరియు జిల్లా నాయకులు భాష బోయిన ఉప్పలయ్య కోరే బిక్షపతి లగల రమేష్ సోలిపురం అరుణ కాల మల్లేష్ కోల సత్తయ్య పల్లెర్ల సత్యనారాయణ కొండపల్లి అబ్బ సాయిలు యాస అంజిరెడ్డి పురుషోత్తం రెడ్డి గట్టు శంకర్ బూడిది వెంకన్న లోడి మధు లోడీ పరుశరాములు శివ మల్లేష్ లోడి శంకర్ గజ్జెల్లి మహేష్ ఎలిమినేటి మచ్చ గిరి కొమ్మరాజుల ఉదయ్ పంజాల సాయి మరాఠీ దుర్గా రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

### హసన్ పర్తి సంస్కృతి విహార్ లో డిఆర్డిఏ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చి 18 ( విజన్ ఆంధ్ర ) మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారా కుటుంబంతోపాటు గ్రామాభివృద్ధి సాధించడం జరుగుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి సంస్కృతి విహార్ లో కాకతీయ మహిళా సమైక్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ మహిళలు గత 20 సంవత్సరాలలో కంటే ఆర్థిక ప్రగతిని సాధిస్తున్నారని అన్నారు. కాకతీయ మహిళా సమాఖ్య ద్వారా ఒక లక్ష 16 వేల 576 సభ్యులు ఉండటం, బ్యాంకు లింకేజీ రుణాలు 460 కోట్ల రూపాయలు పొందడం హర్షణీయమని పేర్కొన్నారు గ్రామ సమైక్య సంఘాల ద్వారా జిల్లాలోని 12 మండలాల్లో 12 బస్సులను కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు, పెట్రోల్ బంకు, సోలార్ ప్లాంట్ నిర్వహణ, తదితర కార్యక్రమాలు మహిళల ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం మహిళా సమాఖ్యలకు కల్పిస్తున్న వివిధ పథకాల ద్వారా మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం సంతోషకరమని అన్నారు. బస్సులు కొనుగోలు చేయడం ద్వారా ఒక్కో సంఘానికి ప్రతి నెల 70 వేల రూపాయల వరకు ఆదాయం రావడం ద్వారా ఆయా సంఘాలను బలోపేతం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని మహిళా సమాఖ్య సభ్యులు ఇతర రాష్ట్రాల్లో గ్రామ సమైక్య సంఘాలకు శిక్షణ ఇవ్వడం సంతోషకరమన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం ద్వారా ఆయా కుటుంబాలు ఇతరులపై ఆధారపడకుండా జీవనం సాగించడం జరుగుతుందని అన్నారు. మహిళా సంఘాల్లో లేని సభ్యులను కూడా చైతన్యపరిచి సంఘాలలో చేర్పించడం ద్వారా వారి కుటుంబ జీవన విధానంలో కూడా మార్పు రావడం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. తాత్కాలిక కుటుంబ అవసరాలతో పాటు వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచడంలో మహిళా సమైక్య సంఘాలు తోడ్పాటు అభినందనీయమన్నారు. గతంలో మహిళలు మగ వారిపై ఆధారపడి జీవనం సాగించడం ద్వారా మహిళలకు గౌరవంతో పాటు ఆర్థికంగా ఇబ్బందిగా గురి కావడం జరిగిందని...కానీ నేడు మహిళలు మహిళా సమైక్య సంఘాల ద్వారా బ్యాంకు లింకేజీ రుణాలు పొంది కుటుంబ అవసరాలతో పాటు సమాజంలో నైతిక విలువలు పెంపొందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా గ్రామస్థాయిలో ఉపాధి అవకాశాలు కూడా పెంపొందింపడ్డాయని వారి నైపుణ్యాన్ని అనుసరించి ఆయా రంగాలలో, ఎంచుకున్న వృత్తులపై పెట్టుబడి పెట్టడం ద్వారా మహిళలు మరింతగా అభివృద్ధి చెందడం సంతోషదాయకమని అన్నారు. గ్రామ సమైక్య ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. సంస్కృతి విహార్ లో నూతనంగా నిర్మిస్తున్న కాకతీయ మహిళా జిల్లా సమాఖ్య భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సమావేశంలో డీఆర్డీవో మేన శ్రీను, తహసిల్దార్ కిరణ్ కుమార్, కాకతీయ జిల్లా మహిళా సమైక్య అధ్యక్షులు సుమలత, కార్యదర్శి సుజాత, గ్రామ సమాఖ్య సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిత్రాలు ఇవ్వండి అబ్దుల్ మలిక్




ఖమ్మం, మార్చి 18 ( విజన్ ఆంధ్ర )ఈదుల్ ఫిత్ర్ పండుగను జరుపుకోవాలంటే షవ్వాల్ నెలవంక కనపడాల్సిందే. రమజాన్ నెల చివరి రోజుల్లో ఆకాశంలో నెలపొడుపును చూసేందుకు ముస్లిములు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తారు. చంద్రవంక కానరాకముందే వీధిలో ఉన్న పేద ముస్లిముల ఆచూకీ కనిపెట్టండి. వారికి ఫిత్రా దానాలు చేసి పండుగ సంతోషాలు పంచండి. రమజాన్ నెల ఉపవాసాలు దిగ్విజయంగా పూర్తిచేసినందుకు గాను అల్లహ్ కు కృతజ్ఞతగా ఫిత్రాదానాలు చెల్లించాలన్న ప్రవక్త (స) ఆదేశాన్ని తప్పకుండా పాటించాలి. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది పేర లెక్కగట్టి ఆ డబ్బును నిరుపేదలకు పంచాలి. ఆ డబ్బుతో పేదలు సైతం పండుగ బట్టలు, ఈద్ సామగ్రి కొనుగోలు చేసుకుంటారు. వారూ పండుగను సంతోషంగా జరుపుకుంటారు. ఖరీదైన అజ్వా ఖర్జూరానికి విలువగట్టి ఇవ్వండి..రెండున్నర కిలోల గోధుమలు లేదా మూడున్నర కిలోల బార్లీ, మూడున్నర కిలోల ఖర్జూరాలు, మూడున్నర కిలోల కిస్మిస్ వీటిలో ఏ ఒక్కదానిపైన విలువను లెక్కగట్టి ఆ డబ్బును అభాగ్య ముస్లిములకు దానం చేయాలి. కానీ చాలామంది అతి తక్కువ విలువైన గోధుమలపై లెక్కగట్టి దానం చేస్తారు. 'మన స్వయానికైతే విలువైన వస్తువులను ఎంపికచేసుకుంటాం. మరి ఇతరులకు ఇచ్చేటప్పుడు మాత్రం లోయెస్ట్ కేటగిరీని దానం చేస్తాం. ఎదుటి వారికిచ్చేటప్పుడు ఉత్తమమైన వాటిని ఇవ్వాలి" అంటారు ఉలమాలు. కొంతమంది అత్యంత ఖరీదైన అజ్వాఖర్జూరం పరిమాణానికి తగ్గ డబ్బును లెక్కగట్టి ఫిత్రా చెల్లిస్తారు. కిలో అజ్వా ఖర్జూరం రూ.1500ల నుంచి రూ.2వేల వరకూ ఉంటంది. మూడున్నర కిలోల అజ్వా ఖర్జూరం వెల సుమారు రూ.5500లు ఉంటుంది. ఎవరి స్థోమతను బట్టి వాళ్లు ఫిత్రా దానాలు చేయకుండా మధ్యతరగతి వారూ, ఎగువమధ్య తరగతి వారూ, సంపన్నులు, కుబేరులు అంతా గోధుమల విలువను లెక్కగట్టి ఫిత్రా దానం చేస్తున్నారు. గోధుమలపై ఇచ్చే ఫిత్రా అయితే రూ.100 లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారు. మనకిచ్చిన దాంట్లో అల్లాహ్ మార్గంలో మనస్ఫూర్తిగా ఖర్చు చేయాలి. మనం ఖర్చుపెట్టిన డబ్బు తిరిగి ఎన్నోరెట్లు తిరిగి మనవద్దకే వచ్చి చేరుతుంది.

## యాసంగి ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు ఉండొద్దు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో యాసంగి వరి ధాన్యం కొనుగోలుపై వివిధ శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 18 ( విజన్ ఆంధ్ర ): యాసంగి వరి ధాన్యం సేకరణలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులు ఆదేశించారు. బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో యాసంగి వరి ధాన్యం సేకరణ పై వ్యవసాయ శాఖ. సివిల్ సప్లై మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ రైతులు యాసంగి వరి ధాన్యాన్ని విక్రయించే నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు సకాలంలో దాన్యము డబ్బులను చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లాలో ధాన్యం కొనుగోలులో గన్నీ సంచులు కొరత లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. గ్రామ సమాఖ్య సంఘాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని నేరుగా మిల్లర్ల వద్దకు గాని ఎఫ్ సి ఐ కొనుగోలు కేంద్రం వద్ద గాని సకాలంలో డంపింగ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సొసైటీ గ్రామ సెక్రటరీ, సెంటర్ ఇన్చార్జిలు, నోడల్ ఆఫీసర్, స్పెషల్ ఆఫీసర్ సమన్వయంతో పనిచేసి సరియైన రీతిలో రైతుల వద్ద వివరాలు సేకరించి ఆయా రైతులు ధాన్యాన్ని ఎక్కడికి తరలించాలో టోకెన్ పద్ధతి ద్వారా ముందుగానే తెలియజేయాలని అన్నారు. రైతుల ఆధార్ నెంబర్ ఆధారంగా ధాన్యం వివరాలు, వెహికల్ నెంబర్, సాగు చేసిన విస్తీర్ణం అమ్మకానికి వచ్చిన ధాన్యం వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి సక్రమంగా నమోదు చేయడం ద్వారా రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం విక్రయించడం జరుగుతుందని ఆమె తెలిపారు మిల్లర్లకు పోయే ధాన్యం తిరిగి పంపించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా హమాలీల కొరత లేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. జిల్లా మొత్తంలో హమాలీలకు రేటును నిర్ధారించి రైతులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం సేకరణలో సంబంధిత శాఖలు సమన్వయంతో ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది కలగకుండా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డీఆర్డీవో మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వాజిద్ అలీ, సివిల్ సప్లై కార్పొరేషన్ జిల్లా మేనేజర్ మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అనురాధ ఇతర శాఖల అధికారులు, ఐకెపి కేంద్రాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రికుల కోసం వైద్య పరీక్షలు మరియు ఫిట్‌నెస్ శిబిరం



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 18 (విజన్ ఆంధ్ర) కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాలతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు నేడు ఐఎంఏ హాల్ వరంగల్ నందు ఎంజీఎం స్పెషలిస్ట్ వైద్యులచే 2026 యాత్రికుల కోసం వైద్య పరీక్షలు మరియు ఫిట్‌నెస్ శిబిరం నిర్వహణ చేయడం జరిగినది. హజ్ యాత్రికుల కోసం వైద్య పరీక్షలు మరియు ఫిట్‌నెస్ శిబిరం హజ్ సొసైటీ సభ్యులకు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమాని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో నిర్వహిస్తున్నామని తెలిపినారు. వరంగల్ జిల్లాలో 64 మంది హజ్ యాత్రికులు ఉండగా నేడు 57 మంది నమోదు చేసుకొని వ్యాక్సినేషన్ వేయించుకోవడానికి సిద్ధమైనారు. మిగిలిన వారు రేపు ఫిట్నెస్ వైద్య పరీక్షలు చేయించుకోవడానికి వస్తారని అతిథిగా విచ్చేసిన సయ్యద్ షా గులాం అఫ్జల్ బిజ్బాని చెప్పినారు. ఈ కార్యక్రమంలో డిఐఓ డాక్టర్ ప్రకాష్ , ఎంజీఎం స్పెషలిస్ట్ వైద్యులు, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్బజ్ అహ్మద్ , డిప్యూటీ డెమో అనిల్ కుమార్,హజ్ సొసైటీ వరంగల్ అధ్యక్షులు జనాబ్ మహ్మద్ సర్వర్ మొహియుద్దీన్ ఘాజీ , అడ్వకేట్ షేక్ అబ్దుల్ ఖలీల్, రబ్బాని ఇస్లామియా కాలేజ్ పాత విద్యార్థుల సంఘం అధ్యక్షులు మహ్మద్ అఫ్జల్ మొహియుద్దీన్ హజ్ యాత్ర కొరకు వెళ్లి ప్రజలు వైద్య ఆరోగ్యశాఖలోని వివిధ క్యాడర్ ఉద్యోగులు మొదలగు వారు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన కరీంనగర్ సీపీ గౌష్ ఆలం

### విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాసేలా వాతావరణం

### పరీక్ష కేంద్రం వద్ద 'స్టాటిక్ ఫోర్స్'తో పటిష్ట భద్రత.



ఝకరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 18 (విజన్ ఆంధ్ర)పదవ తరగతి వార్షిక పరీక్షలు కరీంనగర్ జిల్లాలో జరుగుతున్న కేంద్రాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం. బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను, సీసీ కెమెరాల నిఘాను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.ఝఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... పరీక్షలు పారదర్శకంగా, ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రతీ పరీక్షా కేంద్రం వద్ద ఒక నిరంతర నిఘా ఉంచేందుకు 'స్టాటిక్ ఫోర్స్'ను కేటాయించామని, పరీక్ష ముగిసే వరకు సిబ్బంది విధుల్లో ఉంటారని తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడంలో పోలీసు శాఖ సహకరిస్తుందని భరోసా ఇచ్చారు.ఝపరీక్షా విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు మరియు విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండగ శుభాకాంక్షలు



నారాయణపేట ప్రతినిధి మార్చ్ 18 (విజన్ ఆంధ్ర) ఉగాది పండుగ సందర్భంగా నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాది పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉగాది పండుగను ప్రజలంతా ఉత్సాహంగా, ఆనందంగా జరుపుకోవాలని, అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జీవితంలో తీపి, చేదు, కష్టాలు, సుఖాలు సహజమని, వాటిని సమానంగా స్వీకరించి ముందుకు సాగాలని సూచించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఉగాది పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ప్రపంచ మానవాళికి అన్నం పెట్టే రైతన్నలకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని, సిరిసంపదలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు శాంతి భద్రతలను పాటిస్తూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ తరఫున తగిన బందోబస్తు ఏర్పాటు చేయబడిందని ఎస్పీ తెలిపారు.

## ఉగాది రోజు ఆలయదర్శనం శుభం

వేములవాడ,మార్చి18:తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని మార్చి 19వ తేదీ గురువారం ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారంతా భక్తి శ్రద్ధలతో జరుపుకోనున్నారు. ఈ రోజు ఏం చేస్తే.. ఏడాదంతా అదే జరుగుతుందనే ఒక భావన తెలుగు ప్రజలలో బలంగా ఉంది. గతేడాది కొంత కష్టంగా ఉంది. ఈ ఏడాది అయినా బాగుంటుందా అని చాలా మంది అనుకుంటూ ఉంటారు. అలాంటి వారు ఉగాది పర్వదినం వేళ.. ఇలా చేయడం వల్ల ఏడాదంతా శుభ ఫలితాలు పొందవచ్చని పండితులు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల కష్టాలు తొలగి.. ఆనందంగా ఉండొచ్చని అంటున్నారు.

# ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమానికి కృషి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 18 (విజన్ ఆంధ్ర)ప్రభుత్వం పాడి రైతుల సంక్షేమానికి కృషి చేస్తోందని, అందులో భాగంగానే పశువులకు ఉచితంగా గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను వేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమానికి సంబంధించిన ప్రచార వాహనాన్ని బుధవారం కలెక్టరేట్ ఆవరణలో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 1.08 లక్షల పాడి పశువులు ఉన్నాయన్నారు. నాలుగు నెలలు నిండిన దూడలతోపాటు ఆవులు, ఎద్దులు, గేదెలకు ఈ టీకాలను వేయడం జరుగుతుందన్నారు. రైతులు తమ ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ చెబితే టీకాలు వేసిన అనంతరం భారత్ పశు దన్ యాప్ లో వివరాలు నమోదు చేయడం జరుగుతుందన్నారు. పశువైద్య సిబ్బంది టీకాలు వేసేందుకు ఆయా గ్రామాలకు వచ్చినప్పుడు సంబంధిత గ్రామస్తులు తమ పశువులను ఒక చోటికి తీసుకు వస్తే టీకాల కార్యక్రమం సజావుగా సాగుతుందన్నారు. నెల రోజులపాటు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రచార వాహనాన్ని ప్రారంభించినట్లు ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శివానంద స్వామి, ఏడీలు రమేష్, వెంకట నారాయణ, ఆయా మండలాల వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై పడేసిన మగ శిశువు మృతదేహం

## అదిలాబాద్ జిల్లాలో కలంక ఘటన



గుడిహత్నూర్,మార్చి 18, (విజన్ ఆంధ్ర) ఇంకా లోకంలోకి రాకముందే ఆ పసి ప్రాణం విగత జీవిగా మారి జాతీయ రహదారిపై పడ వేయబడిన ఘటన...ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ మండల కేంద్రంలో బుధవారం చోటు చేసుకుంది. ఎక్కడి నుంచి తీసుకొచ్చారో ఎవరు పడేశారో తెలియదు. పెళ్లికి ముందు తన సుఖం కోసం అడ్డదారి తొక్కిందో తెలియదు కానీ మానవత్వానికి మాయని మచ్చగా నిలిచింది. వివరాల్లోకి వెళితే బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో 44వ నంబరు జాతీయ రహదారిపై మగ శిశువు మృతదేహం పడి ఉండడంతో చూసినవారు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసు సిబ్బంది అక్కడికి చేరుకొని పరిశీలించగా నెలలు పూర్తిగా నిండని మగ శిశువు మృతదేహం పడి ఉండగా దానిని దూరం నుండి విసిరి వేయడంతో రోడ్డు తగిలి తల పగిలిపోయి ఉండడం గమనించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ కు తరలించి ఈ సంఘటనపై విచారణ చేపడుతున్నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు

# ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి

## స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు వినతి ఎమ్మెల్యే విజయుడు



అలంపూర్ మార్చి 18 (విజన్ ఆంధ్ర)అలంపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గా ఉన్న తన పట్ల అధికారులు అధికారిక కార్యక్రమాలల్లో ప్రోటోకాల్ పాటించటం లేదని అలంపూర్ శాసనసభ్యుడు విజయుడు అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం తరపున చేస్తున్న రంజాన్ తోఫా, ఇఫ్తార్ విందులకు ప్రోటాఖ్కల్ పాటించక పోగా సమాచారం కూడా ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అనంతరం స్పీకర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే కు హామీ ఇచ్చారు.

## శ్రీ సాయి స్కూల్ లో ముందస్తు ఉగాది వేడుకలు

నారాయణపేట మార్చి 18 (విజన్ ఆంధ్ర) నారాయణ పేట జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి స్కూల్ లో ముందస్తు ఉగాది వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉగాది పచ్చడి తయారు చేసి ఉపాధ్యాయులకు,విద్యార్థులకు పంపిణీ చేశారు.పచ్చడి తాగడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందని,ఆరోగ్యం మెరుగు పడుతుందని కరస్పాండెంట్ సాయిలీల, ప్రిన్సిపాల్ బాలప్ప తెలిపారు.అదేవిధంగా ఈ పచ్చడిలోని షడ్రుచులు జీవితంలో వచ్చే కష్టసుఖాలు సమానం అని తెలుపుతాయి అన్నారు.తెలుగు నూతన సంవత్సరం అందరి జీవితాలలో సుఖ సంతోషాలు , ఆయురారోగ్యాలు, సకల సంపాలు ఇవ్వాలని భగవంతుని వేడుకున్నాడు తెలిపారు.విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమీనా,హెచ్.నర్సింహా, హరీష్, ఉమ,సుమ,శ్రావణి, సుమలత,అనసూయ, లక్ష్మీ,లక్ష్మీదేవి, శివలీల తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షలలో సీట్లు సాధించిన 16 మంది విద్యార్థులను సన్మానించిన

## ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



గద్వాల మార్చి 18 (విజన్ ఆంధ్ర) జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నందు నవోదయ పరీక్ష లో ఇటీవలే వెలువడిన ఫలితాలలో జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండల కేంద్రంలో ఆదర్శ విద్యా మందిర్ 30 మంది విద్యార్థులు నవోదయ గురుకుల శిక్షణ కోచింగ్ పొందిన విద్యార్థులలో గద్వాల, అల్లంపూర్ సంబంధించిన 16 మంది విద్యార్థులు సీట్లు సాధించిన సందర్భంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి విద్యార్థులకు శాలువా శాలువా కప్పి ఘనంగా సత్కరించడం జరిగినది. 16 మంది విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షలు సీట్లు సాధించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూగద్వాల జిల్లాలోని ఐజ మండల కేంద్రంలో ఆదర్శ విద్యా మందిరంలో 30 మంది విద్యార్థులు నవోదయ గురుకుల కోచింగ్ పొందే ఇందులో 16 మంది విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షలలో గద్వాల ప్రాంతానికి చెందిన 11 మంది విద్యార్థులు సీట్లు సాధించడం చాలా సంతోషంగా ఉన్నది అని హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా అల్లంపూర్ కు సంబంధించిన ఐదు మంది విద్యార్థులు కూడా సీటు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ఈ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో విద్యారంగా అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# గణనను పకడ్బందీగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్



గద్వాల మార్చి 18 (విజన్ ఆంధ్ర) సెన్సెస్ పై శిక్షణ పొందిన అధికారులు మొదట చేపట్టే ఇండ్ల గణనను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి చార్జ్ అధికారులు, అదనపు చార్జ్ అధికారులకు ఇండ్ల గణనపై మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే జన గణన, ఇండ్ల గణన కార్యక్రమంలో భాగంగా 2026 లో మొదట ఇండ్ల గణన, 2027లో జనాభా గణన పూర్తి డిజిటలైజేషన్లో చేపట్టడం జరుగుతుందన్నారు. ఈనెల 24 నుంచి 26 వరకు సెన్సెస్ పై టెక్నికల్ అసిస్టెంట్స్, క్లర్కులు, తదితరులకు రెండో దశ శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. సెన్సెస్ పై శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ ఇండెక్స్ పుస్తకాన్ని పూర్తిగా చదివి అవగాహన పెంపొందించుకోవాలని, ట్రైనర్లు చెప్పిన ప్రతి అంశంపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఎన్యూమరేటర్లుగా ప్రాథమిక స్థాయి టీచర్లను, సూపర్వైజర్లుగా హై స్కూల్ స్థాయి ఉపాధ్యాయులను నియమించడం జరుగుతుందన్నారు. గణన చేసే సమయంలో అధికారులపై బయట వ్యక్తుల ప్రమేయం లేకుండా చూడాలని, సేకరించిన సమాచారాన్ని లీక్ చేస్తే బాధ్యులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యచరణ ప్రకారం జాబితా రూపొందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సెన్సెస్ ఆపరేషన్ జాయింట్ డైరెక్టర్ లాజర్, సిపిఓ పాపయ్య, ట్రైనర్ సుల్తాన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

## ప్రస్తుత సమాజంలో మహిళలదే కీలకపాత్ర

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



నిర్మల్ జిల్లా, మార్చి 18,(విజన్ ఆంధ్రా);అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలో మహిళల పాత్రను కొనియాడుతూ, వారికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడూతూ, నేటి సమాజంలో మహిళలు అబలలు కాదని, సబలులుగా అన్ని రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్నారని అన్నారు. విద్య ద్వారా మాత్రమే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, ప్రతి మహిళ తన హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో మహిళలు ఉన్నత స్థానాలను అధిరోహించడం గర్వకారణమని పేర్కొన్న కలెక్టర్, మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల అభివృద్ధికి పురుషుల సహకారం కూడా అవసరమని, సమాన అవకాశాలను వినియోగించుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. మహిళలు ఉద్యోగ, కుటుంబ బాధ్యతలతో పాటు తమ వ్యక్తిగత ఆరోగ్యంపై కూడా దృష్టి సారించాలని సూచించిన కలెక్టర్, విజయవంతమైన మహిళలు ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. జిల్లా యంత్రాంగం తరపున మహిళా ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తామని, పని ప్రదేశాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి ఉన్నత స్థానాలకు చేరుకున్న విద్యార్థులు, ఉద్యోగులు తమ విజయగాథలను ఈ సందర్భంగా పంచుకున్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన మహిళా ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల సభ్యులను కలెక్టర్ ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ అధికారి వినూత్న, డిఆర్డిఓ విజయలక్ష్మి, ఖజానా శాఖ అధికారి సరోజ, ఉపాధి కల్పన అధికారి విజయలక్ష్మి, ఇతర శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నార్నూర్ లో గిరిజన మ్యూజియం ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నార్నూర్,మార్చి 18, (విజన్ ఆంధ్ర) గిరిజన మ్యూజియాన్ని సందర్శించి గిరిజన వారసత్వాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రైబల్ మ్యూజియంను, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఐటిడిఎ పిఓ యువరాజ్ మర్మాట్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నీతి అయోగ్ నుండి అందిన డెల్టా ర్యాంకింగ్ గ్రాంట్ ద్వారా సుమారు 15 లక్షల రూపాయల వ్యయంతో గిరిజన మ్యూజియాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడం జరిగిందని, ఈ మ్యూజియంలో భారత దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన గిరిజన తెగల సంస్కృతిని ప్రతిబింబించే బొమ్మలు, పెయింటింగ్స్, ఆదిలాబాద్ జిల్లా గిరిజనుల అరుదైన కళాఖండాలను ప్రదర్శనకు ఉంచినట్లు తెలిపారు. సందర్శకులకు గిరిజన సంస్కృతిపై అవగాహన కల్పించేందుకు ప్రతి వస్తువు వద్ద సమాచార బోర్డులను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. మ్యూజియం నిర్వహణ బాధ్యతలను స్థానిక మహిళా సంఘాలకు అప్పగించామని, ప్రవేశ రుసుముగా కేవలం 5 రూపాయలు మాత్రమే నిర్ణయించినట్లు వెల్లడించారు. సమీపంలోని లైబ్రరీ, ఎంఆర్ఓ, ఎంపిడిఓ కార్యాలయాలకు వచ్చే ప్రజలు, ముఖ్యంగా యువత, విద్యార్థులు ఈ మ్యూజియాన్ని సందర్శించి గిరిజన వారసత్వాన్ని తెలుసుకోవాలని ఆయన కోరారు. అనంతరం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో 9–14 సంవత్సరాల వయసుల బాలికలకు హెచ్పివి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఐటిడిఎ పీఓ, కలెక్టర్ లు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రవీందర్, డిఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, తహసీల్దార్ రాజలింగు, ఎంపీడీవో గంగా సింగ్, నీతి అయోగ్ ప్రోగ్రామ్ అధికారి రాహుల్, ఈఈ తనాజీ, సర్పంచ్ కావేరి,వైద్యులు, వైద్య శాఖ సిబ్బంది, ఇతర అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు.

# రాష్ట్రం సిగలో మరో మణిహారంని

హైదరాబాద్,మార్చి18: రాష్ట్ర సిగలో మరో మణిహారంగా నిచే నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఈ నెల 22న ఘనంగా ప్రారంభంకానుంది. ఇప్పటికే అసెంబ్లీ స్పీకర్, మండ చైర్మన్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇలా ప్రజా ప్రతినిధులందరికీ ఆహ్వానాలు అందజేసినట్టు తెలిపారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవం సందర్భంగా ప్రభుత్వం నిర్వహించే రైతు ఉత్సవాల కోసం నర్మెట్ట కర్మాగార ప్రాంతం ముస్తాబు అవుతోంది. ఉగాది పర్వదినాన సాయంత్రం 4 గంటలకు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ప్రదర్శనశాలలను ప్రారంభించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టనున్నారు. రాష్ట్ర సచివాలయంలో బుధవారం మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, వివేక్ వెంకటస్వామిలతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఈ రైతు మహోత్సవంలో వ్యవసాయం, పశుసంవర్ధక , అనుబంధ రంగాలకు సంబంధించిన మొత్తం 150 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖల విభాగాలు, విశ్వవిద్యాలయాలు, బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్ కంపెనీలు మరియు ప్రైవేట్ సంస్థలు తమ ఆధునిక సాంకేతికతలు, సేవలు, అవకాశాలను రైతులకు పరిచయం చేయనున్నాయి. బ్యాంకులు, ఎఫ్.పి.ఓలు, స్టార్టప్లు, ప్రైవేట్ కంపెనీల నిపుణులు, శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా ముఖాముఖి చర్చించే ప్రత్యేక వేకను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుం. రైతు ఉత్సవం ఈ నెల 22 వరకు కొనసాగుతుం. ప్రతి రోజు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక, మత్స్యశాఖ శాస్త్రవేత్తలు, అనుబంధ శాఖల అధికారులు, అవార్డు గ్రహీతలు,అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు నిర్వహించబడతాయి. నెల 22న సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నర్మెట్ట ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ప్రారంభించి రైతన్నలకు అంకితం చేయనున్నారు. అదే రోజున ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ దగ్గర 80 కోట్లతో నిర్మించే ర్గి÷నైరీ యూనిట్ కి శంకుస్థాపన కూడా చేయనున్నారు. కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి గారు రైతులతో వ్యవసాయరంగంలోని కీలక అంశాలపై ప్రత్యక్షంగా ముఖాముఖి మాట్లాడనున్నారు. అలాగే ఈ వేదిక నుండే ముఖ్యమంత్రిగారు రైతు భరోసా నిధులు విడుదల చేయనున్నారు. నర్మెట్టలో ప్రారంభమవుతున్న ఈ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ రైతులకు మైలురాయిగా నిలవనుం. దీని ద్వారా ఆయిల్ పామ్ రైతుల సమస్యలకు పరిష్కారం లభించడంతో పాటు రవాణా ఖర్చులు గణనీయంగా తగ్గి, రైతుల ఆదాయం పెరుగుటకు దోహదపడనుం. రైతులు మరియు ప్రజా ప్రతినిధుల విజఙప్తి మేరకు, కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి మద్దతు లేకపోయిన గత ఖరీఫ్ లో మొక్కజొన్న కొనుగోళ్లు చేసినట్లు, ఈ యాసంగి కూడా ప్రభుత్వం కొనుగోళు చేయడానికి సిద్ధంగా ఉందని మంత్రి ఈ సందర్భంగా అన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల మార్చి 18 (విజన్ ఆంధ్ర)జిల్లాలో పదవ తరగతి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల, ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల పరీక్షా కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పరీక్షల నిర్వహణ విధానం,విద్యార్థుల హాజరు వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించడంతో పాటు,పరీక్ష కేంద్రాల వద్ద వైద్య శిభిరం,మౌలిక వసతుల ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ఫోన్లను అనుమతించరాదని అన్నారు. ఎలాంటి మాల్ప్రాక్టీస్కి అవకాశం లేకుండా పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో క్లాక్ రూమ్ తప్పని సరిగా ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ ఎస్కార్ట్తోనే కేంద్రాలకు తరలించి పరీక్ష అనంతరం పోస్టాఫీసులో డిపాజిట్ చేయాలన్నారు. విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. వేసవి ఎండల దృష్ట్యా విద్యార్థులు ఏదైనా అస్వస్థతకు గురైతే,వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్,అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరిండెంట్ ఉషారాణి, శివ శంకర్ ప్రసాద్, సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు .

# ఉమ్మడి జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

## మంత్రి జూపల్లి కృష్ణారావు



గద్వాల మార్చి 18 (విజన్ ఆంధ్ర)ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శ్రీ పరాభవ నామ ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది మన వారసత్వపు పండుగ అని అభివర్ణించారు. పండుగలు, ఆచార వ్యవహారాలు, సంస్కృతి సంప్రదాయాలు, కళలు,జాతిని సజీవంగా నిలుపుతాయని తెలిపారు. వ్యవసాయ సంవత్సరంగా పరిగణించే ఈ ఉగాది రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో శుభాలను చేకూర్చాలి అని మంత్రి ఆకాంక్షించారు. సమృద్ధిగా పంటలు పండి, ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని అభిలాషించారు. ప్రకృతితో మమేకమై, వ్యవసాయ ఉత్పత్తి సంబంధాల్లో పరస్పర సహకారం ప్రేమాభిమానాలతో పాల్గొనే సబ్బండ వర్ణాలకు, ఉగాది గొప్ప పండగ అన్నారు. ప్రజల శ్రామిక సాంస్కృతిక జీవనంలో ఆది పండుగగా ఉగాదికి ప్రత్యేక స్థానం ఉందన్నారు. రైతన్నల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధితో అనుబంధ రంగాలు, వృత్తులు బలపడి రాష్ట్రంలో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టమైందని తెలిపారు. జీవితం కష్

# పంచరెడ్డి సురేష్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది

## భౌతికకాయానికి నివాళులర్పించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా



నిజామాబాద్ మార్చ్ 18:( విజన్ ఆంధ్ర) నిజామాబాద్ నగరంలో మంగళవారంఅర్ధరాత్రి గుండెపోటు బీజేపీ నాయకుడు, మాజీ కార్పొరేటర్ పంచ రెడ్డి సురేష్ అకాల మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త విచారం వ్యక్తం చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో ఉన్న ఎమ్మెల్యే బుధవారం హుటాహుటిన ఇందూరుకు చేరుకొని, ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సుదీర్ఘ రాజకీయ అనుభవమున్న నాయకుడు సురేష్ అకాల మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నామన్నారు. ఇటీవల జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో ఆయన సతీమణి పంచరెడ్డి అనిత భారీ మెజారిటీతో విజయం సాధించడం వెనక సురేష్ ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. అందరినీ కలుపుకొనిపోయే మనస్తత్వం ఉన్న నాయకుడని తెలిపారు. కార్పొరేటర్ గా ప్రజాసేవ చేస్తూ16 డివిజన్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నాడని కొనియాడారు. మృదుస్వభావిగా పేరు తెచ్చుకున్న ఆయన గుండెపోటుకు గురికావడం తీవ్రంగా కలచివేసిందన్నారు. వారి కుటుంబానికి బీజేపీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. అనంతరం కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయండి

## అధికారులతో సమీక్షలో ప్రభుత్వ సలహాదారు, కలెక్టర్

నిజామాబాద్, మార్చి 18 :( విజన్ ఆంధ్ర) ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ పథకం కింద మంజూరు చేసిన ఇళ్ళను లబ్దిదారులు వేగవంతంగా పూర్తి చేసుకునేలా అధికారులు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లక్ష్య సాధనకు కృషి చేయాలని, నిర్లక్ష్యానికి తావు కల్పిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం ఇందిరమ్మ ఇళ్ల పురోగతి, తాగునీటి సరఫరా, గోదావరి పుష్కర ఏర్పాట్ల పనులు, యంగ్ ఇండియా మోడల్ స్కూళ్ళ నిర్మాణాలు, ఎరువుల పంపిణీ, పంటలకు సాగు నీటి లభ్యత తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, కలెక్టర్ ఇలా త్రిపాఠి సమీక్ష జరిపారు. ఒక్కో నియోజకవర్గం వారీగా మంజూరైన ఇందిరమ్మ ఇళ్లు ఎన్ని, వాటిలో ఎన్ని గ్రౌండింగ్ అయ్యాయి, ఎన్ని ఇండ్లు ఏ దశలో నిర్మాణంలో ఉన్నాయి, ఇప్పటివరకు గ్రౌండింగ్ జరగని ఇళ్లకు సంబంధించి లబ్ధిదారులచే పనులు ప్రారంభించేలా చేపట్టిన చర్యలు ఏమిటి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల నిర్మాణాలలో ఆశించిన పురోగతి కనిపించడం లేదని కలెక్టర్ ఒకింత అసహనం వ్యక్తం చేశారు. క్రమం తప్పకుండా సమీక్ష నిర్వహిస్తూ, నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం స్పష్టమైన దిశానిర్దేశం చేస్తున్నప్పటికీ, ఎందుకు పురోగతి కనిపించడం లేదని ప్రశ్నించారు.



క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని, వాటిని ప్రభుత్వానికి నివేదించి పరిష్కరించేలా కృషి చేస్తామని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇళ్ళ నిర్మాణాలలో వేగం పెరగాలని, ప్రభుత్వం మలి విడత మంజూరీలు ఇచ్చేందుకు సన్నద్ధం అయినందున మొదటి విడత ఇళ్ళ నిర్మాణాలు త్వరగా పూర్తి చేయించాలని అన్నారు. ఎలాంటి సాంకేతిక ఇబ్బందులు ఉన్నా, వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించి వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలన్నారు. కాగా, జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా తాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. కొత్తగా బోర్లు వేయడం కంటే, ఉన్న వాటినే ఫ్లషింగ్ చేయించడం, అవసరమైన మరమ్మతులు జరిపించాలని హితవు పలికారు. పైప్ లైన్ నిర్మాణాలను పూర్తి చేయించాలని, ప్రతి నివాస ప్రాంతానికి మిషన్ భగీరథ శుద్ధి జలాలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఇదిలాఉండగా, రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉన్నాయని, సాగు నీటి సమస్య సైతం తలెత్తకుండా చూడాలన్నారు. ఎత్తిపోతల పథకాల ద్వారా నిర్దేశిత ఆయకట్టు వరకు పంటలకు సాగు జలాలు చేరేలా అవసరమైన చోట కాల్వలకు మరమ్మతులు జరిపించాలని అన్నారు. పంటల మార్పిడి విధానం పాటించేలా రైతులలో అవగాహన పెంపొందించాలని, ఆరుతడి పంటల సాగు చేపట్టేలా ప్రోత్సహించాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. కాగా, భారీ వర్షాల కారణంగా పలు ప్రాంతాలలో పంట పొలాలలో ఏర్పడిన ఇసుక మేటలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వచ్చే ఏడాది జరుగనున్న గోదావరి పుష్కరాల కోసం చేపట్టాల్సిన పనులను నాణ్యతతో పక్కాగా చేయించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాలకు అవసరమైన స్థలాల కేటాయింపు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి పనులు ప్రారంభం అయ్యేలా చూడాలన్నారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, బోధన్, ఆర్మూర్ సబ్ కలెక్టర్లు వికాస్ మహతో, అభిగ్యాన్ మాల్వియ, ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ మధుసూదన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, డీ.ఆర్.డీ.ఓ సాయగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లాలో అంబులెన్స్ సేవలపై సమీక్ష సమావేశం

### పని తీరు పై డీఎంహెచ్ఓ ప్రశంసలు



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 18, (విజన్ ఆంధ్ర) ఆదిలాబాద్ జిల్లా లో డీఎంహెచ్ఓ నరేంద్ర రాథోడ్ ఆధ్వర్యంలో ముఖ్యమైన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 108 జిల్లా మేనేజర్ శేఖర్, 102 జిల్లా మేనేజర్ మనోహర్, అలాగే పీఎం సమ్రాట్ పాల్గొన్నారు. జిల్లాలో కొనసాగుతున్న అంబులెన్స్ సేవల పనితీరు, కేసుల నిర్వహణ, మరియు సేవల మెరుగుదలపై విస్తృతంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ జిల్లాలోని కొన్ని మండలాల్లో అంబులెన్స్ వాహనాల అవసరాన్ని ప్రస్తావిస్తూ, అవసరమైన ప్రదేశాల్లో కొత్త వాహనాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సూచించారు. అలాగే, ప్రజలకు వేగవంతమైన మరియు సమర్థవంతమైన వైద్య సేవలు అందించడానికి మరింత కృషి చేయాలని సూచనలు చేశారు. ఇప్పటికే ఆదిలాబాద్ జిల్లాలో అంబులెన్స్ సేవలు మంచి స్థాయిలో కొనసాగుతున్నాయని పేర్కొంటూ, సంబంధిత సిబ్బంది పనితీరును అభినందించారు. సేవలను ఇంకా మెరుగుపరచడానికి సమన్వయంతో పని చేయాలని సూచించారు.

## నిజామాబాద్ జిల్లా పోలీసులు సైబర్ నేరాలపై ప్రత్యేక ఆపరేషన్



నిజామాబాద్ మార్చ్18:( విజన్ ఆంధ్ర)జిల్లాలో ఇటీవల పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు, నిజామాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో, అక్రమంగా బ్యాంక్ ఖాతాలను ఓపెన్ చేసి, వాటిని మధ్యవర్తుల ద్వారా సైబర్ నేరగాళ్లకు విక్రయిస్తున్న ఒక నెట్‌వర్క్‌ను నాల్గవ టౌన్ పోలీసులు సైబర్ క్రైమ్ పోలీసు ల సహాయంతో విజయవంతంగా బట్టబయలు చేశారు. ఈ కేసులో భాగమైన నిందితులను బుధవారం అరెస్ట్ చేయడం జరిగింది. వీరు వివిధ నెంబర్లతో , ఫేక్ సర్టిఫికెట్స్ పెట్టి బిజినెస్ బ్యాంక్ అకౌంట్లు తెరిచి, వాటిని సైబర్ మోసగాళ్లకు అందించడం ద్వారా భారీ స్థాయిలో మోసాలకు సహకరించినట్లు దర్యాప్తులో బయటపడింది.ప్రాథమిక విచారణలో, ఈ అకౌంట్ల ద్వారా కేవలం మూడు నెలల వ్యవధిలో సుమారు రూ.31 కోట్ల మేర లావాదేవీలు జరిగినట్లు గుర్తించాం. ఈ మొత్తాన్ని వివిధ రకాల సైబర్ మోసాలకు వినియోగించినట్లు నిర్ధారణ అయ్యింది. ఈ కేసులో ఇంకా లోతైన దర్యాప్తు కొనసాగుతోంది. మరికొంతమంది వ్యక్తులు ఇందులో ప్రమేయం ఉన్నట్లు అనుమానం వ్యక్తమవుతోంది.వారిని త్వరలో గుర్తించి, చట్టపరమైన చర్యలు తీసుకుంటాము.అరెస్ట్ చేసిన నిందితులు..మొహమ్మద్ అజర్ (28), డ్రైవర్, రేంజల్ బేస్ బోధన్,శ్యామల నవీన్ (30), డెయిరీ ఫార్మ్, ఏకచక్ర నగర్, బోధన్,ఖాసిం పటేల్ (25), ఉద్మీర్ గల్లి, బోధన్,మొహమ్మద్ మినాజ్ అహ్మద్ (35), ఫ్రూట్ వ్యాపారం, రేంజల్ బేస్, బోధన్,సయ్యద్ హఫీజ్ (32), డీలక్స్ మొబైల్ షాప్, షర్బతి కాలువ, బోధన్.పైన పేర్కొన్న నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచి, రిమాండ్‌కు పంపించడం జరిగింది.మీ బ్యాంక్ అకౌంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు ఇవ్వకండి లేదా అమ్మకండి. ఓటిపి, పిన్, సివిమీ్యా,ా×చీ, జఎఎ వంటి వివరాలను ఎవరితోనూ పంచుకోకండి.తెలియని కాల్స్, లింక్స్, మెసేజెస్‌పై నమ్మకం పెట్టుకోకండి.తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పే, ఆఫర్లను నమ్మకండి.ఏదైనా సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 హెల్ప్‌లైన్ కు కాల్ చేయండి లేదా ఎఎవతీఎతీఅఎవ.స్రశీజ.అఅ లో ఫిర్యాదు నమోదు చేయండి.ప్రజలకు విజ్ఞప్తి,సైబర్ నేరాలను అరికట్టడంలో ప్రజల సహకారం అత్యంత కీలకం. పోలీస్ శాఖ మీ భద్రత కోసం ఎప్పటికప్పుడు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ ఉంటుంది.

## గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

### సమిష్టి బాధ్యతతోనే గంజాయి నిర్మూలన: ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 18,( విజన్ ఆంధ్ర) సర్పంచులు, కౌన్సిలర్లు తమ పరిధిలోని గ్రామాలను, వార్డులను గంజాయి రహితంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' లో భాగంగా బుధవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని సెంట్రల్ (టీఎన్జీవోస్) గార్డెన్లో మాదక ద్రవ్యాల (గంజాయి) నిర్మూలన, రోడ్డు భద్రత, మహిళల భద్రత, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో భాగంగా పోలీస్, రవాణా, వైద్య, ఇతర శాఖల అధికారులు మాదక ద్రవ్యాల (గంజాయి) నిర్మూలన, రోడ్డు భద్రత, సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. యువత డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండి బంగారు భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో నేరాల నియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు 'మూడవ కన్ను'లా పనిచేస్తాయని, ప్రతి ఒక్కరూ వీటి ఏర్పాటుపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. సర్పంచులు, కౌన్సిలర్లు తమ పరిధిలోని గ్రామాలను, వార్డులను గంజాయి రహితంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. గంజాయి సాగు చేసే రైతులపై కఠిన చర్యలు ఉంటాయని, ఇప్పటికే కొంతమంది రైతుల వివరాలను అగ్రికల్చర్ కమిషనర్‌కు పంపి వారి రైతు భరోసా, రుణమాఫీ వంటి పథకాలను నిలిపివేసినట్లు వెల్లడించారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు, అక్రమ మద్యం విక్రయాల పై తీర్మానం చేయాలని కోరారు. ప్రతి గురువారం 'ఆరోగ్య పాఠశాల'లో భాగంగా విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ డే నిర్వహించి అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ.. 'అరైవ్ అలైవ్' నినాదంతో రోడ్డు నిబంధనలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని కోరారు. గంజాయి సాగు, విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణను డ్రగ్ ఫ్రీ స్టేట్‌గా మార్చడంలో భాగంగా పోలీస్ శాఖలో ప్రత్యేకంగా 'ఈగల్ ఫోర్స్' ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గంజాయి సాగు చేస్తే 10 ఏళ్ల జైలు శిక్ష పడే అవకాశం ఉందని హెచ్చరించారు. యువత గంజాయికి అలవాటు పడితే వారి జీవితాలతో పాటు కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కోసం రిమ్స్, డవ్ సెంటర్లలో కౌన్సిలింగ్, డీ-అడిక్షన్ సౌకర్యాలు కల్పిస్తున్నామని, సర్పంచులు బాధితుల జాబితా ఇస్తే వారిని మార్చడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రోడ్డు భద్రత లో భాగంగా'అరైవ్ అలైవ్' కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్పీ సూచించారు. మహిళా భద్రత కోసం జిల్లాలో చైల్డ్ మ్యారేజెస్ (బాల్య వివాహాలు) అరికట్టడానికి పోలీసు అక్క, షీ టీమ్స్ నిరంతరం కృషి చేస్తున్నాయని, గత మూడు నెలల్లో 25 బాల్య వివాహాలను అడ్డుకున్నామని తెలిపారు. కల్లులో అల్ప్రాజోలం వంటి రసాయనాలు కలపడం వల్ల ప్రాణాపాయం ఉంటుందని, అటువంటి వారిపై నిఘా ఉంచాలని కోరారు. అనంతరం మాదక ద్రవ్యాల (గంజాయి) నిర్మూలనకు కృషి చేసి ఆరోగ్య వంతమైన సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరు పాటుపడదాం అని కార్యక్రమానికి హాజరైన వారందరితో కలిసి కలెక్టర్, ఎస్పీ ప్రతిజ్ఞ చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఈగల్ ఫోర్స్ ఎస్పీ పి.సీతారాం, అదనపు ఎస్పీ పి.కృష్ణమూర్తి, సిఐ పి.ప్రకాష్ రెడ్డి, జిల్లా అదనపు ఎస్పీలు బి.సురేందర్ రావు, పి.మౌనిక, ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వరరావు, విజేందర్, పొగాకు నియంత్రణ అధికారి శ్రీకాంత్, మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ రోహిత్, డౌవ్ ఎండి చంద్రశేఖర్ రెడ్డి, కౌన్సిలర్లు, సర్పంచులు, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, యువత, ప్రజలు, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శరీరంపై మచ్చలుంటే వైద్యులను సంప్రదించండి

### - జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 18, (విజన్ ఆంధ్ర) ప్రజలందరూ తమంత తాము పరీక్షించుకుని ఎలాంటి మచ్చలున్న సమీపంలోని వైద్య సిబ్బందిని,వైద్యులను సంప్రదించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని చిలుకూరి లక్ష్మీ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం ( ఎల్సిడిసి) కార్యక్రమాన్ని డి. ఎం. హెచ్. వో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా 18 వ తేది నుండి 31వ తేదీ వరకు నూతన కుష్టు రోగులను గుర్తించేందుకు ఆశా కార్యకర్తలతో ఇంటింటా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శరీరంపై పాలిపోయిన, రాగి రంగు గల మొద్దు బారిన మచ్చలు, కాళ్ళు, చేతుల్లో తిమ్మిర్లు ఎవరికైనా ఉన్నట్లయితే కుష్టు వ్యాధిగా అనుమానించి ప్రభుత్వ ఆసుపత్రులను సంప్రదించాలని సూచించారు. ఎం డి టి తో ఈ వ్యాధి పూర్తిగా నయమవుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఎండి టి చికిత్స లభిస్తుందని అన్నారు. కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తిస్తే ఎలాంటి అంగవైకల్యం కలగదని అన్నారు. కుష్టురహిత సమాజ నిర్మాణం కోసం ప్రజలందరూ సహకరించాలని, తమ ఇంటికి సర్వే నిమిత్తం వచ్చే సిబ్బందికి సహకరించాలని కోరారు. కుష్టు నివారణ అధికారి డాక్టర్ ఈశ్వర్ రాజ్ మాట్లాడుతూ ఏ ఒక్కరిని వదలకుండా సర్వేలో భాగంగా ప్రతి ఒక్కరిని పరీక్షించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం సర్వే తీరును డి ఎం హెచ్ ఓ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ దీపిక, డిప్యూటీ పారా మెడికల్ అధికారులు వామన్ రావు, రమేష్, సివో విష్ణు, ఎల్టీ నిజాముద్దీన్, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా జిల్లా పోలీసు వ్యవస్థ

హోంగార్డ్ లక్ష్మి పార్తివదేహానికి నివాళు లర్పించిన జిల్లా ఎస్పీ.
అనారోగ్య కారణంగా పరమపదించిన హోంగార్డు లక్ష్మి.
తక్షణ సహాయార్థం రూ 10వేలు అందజేత.
జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి 18,( విజన్ ఆంధ్ర)గత కొద్దికాలంగా అనారోగ్యం కారణాలతో బాధపడుతున్న హోంగార్డు లక్ష్మి ఆదిలాబాద్ జిల్లా కేంద్రం లో స్థానిక రాంనగర్ లో ఆమె స్వగృహంలో .. బుధ వారం ఉదయం 6 గంటలకు మృతి చెందడం జరిగింది . ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్, స్థానిక రామ్ నగర్ నందు గల ఆమె స్వగృహానికి చేరుకుని పార్తివదేహానికి పూలమాల అలంకరించి నివాళులర్పించారు. తదుపరి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ.... ఎలాంటి అవసరమున్న జిల్లా పోలీసు వ్యవస్థ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. తక్షణ సహాయార్థం అంతక్రియల ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధిత కుటుంబాలకు జిల్లా పోలీసు వ్యవస్థ అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు ఇన్చార్జ్ ఆర్ఐ ఎన్ చంద్రశేఖర్, వార్డ్ కౌన్సిలర్ చరణ్ గౌడ్, హోంగార్డ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాల్స్‌లో మోసం.. మాయమాటలతో బంగారం మాయం

### కూకట్‌పల్లి పోలీసులకు చిక్కిన నిందితుడు



కూకట్ పల్లి (విజన్ ఆంధ్ర) మార్చి 18:ప్రముఖ షాపింగ్ మాల్స్‌ను టార్గెట్ చేస్తూ మాయమాటలతో బంగారు రింగులను అపహరిస్తున్న నిందితుడిని కూకట్‌పల్లి పోలీసులు అరెస్ట్ చేసి కేసును ఛేదించారు. వరుసగా చోటుచేసుకున్న ఈ ఘటనలు స్థానికంగా కలకలం రేపగా, సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా నిందితుడిని గుర్తించి పట్టుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. జనవరి 23న సాయంత్రం కూకట్‌పల్లి ఏఎస్ రాజు నగర్‌లోని సీఎంఆర్ షాపింగ్ మాల్‌కు వచ్చిన నిందితుడు కస్టమర్‌గా నటిస్తూ రింగ్ కొనుగోలు చేస్తానని చెప్పి సేల్స్ ఉమెన్‌ను నమ్మించాడు. ఆమె చూపించిన బంగారు రింగుల ట్రేలో తన వద్ద ఉన్న నకిలీ రోల్డ్ గోల్డ్ రింగ్‌ను జాగ్రత్తగా ఉంచి, అసలు బంగారు రింగ్‌ను అపహరించి ఎవరూ గమనించకుండా అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఈ సంఘటనపై బాధితుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 229/2026 కింద కేసు నమోదు చేశారు. ఇదే తరహాలో ఫిబ్రవరి 2న రాత్రి మలబార్ గోల్డ్ షాపింగ్ మాల్‌లో కూడా సేల్స్ సిబ్బందిని మభ్యపెట్టి మరో బంగారు రింగ్‌ను దొంగిలించాడు. ఈ ఘటనపై క్రైమ్ నం. 230/2026 కింద కేసు నమోదు చేశారు.ఇంకా, పంజాగుట్టలోని సీఎంఆర్ షాపింగ్ మాల్‌లో కూడా ఇదే విధానాన్ని అనుసరించి దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం. 177/2026 కింద కేసు నమోదు అయింది.వరుస ఘటనలను సీరియస్‌గా తీసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజీలను విశ్లేషించి, నిందితుడి కదలికలను ట్రాక్ చేశారు. సాంకేతిక ఆధారాలు, ఫుటేజీల ఆధారంగా అనుమానితుడిని గుర్తించి అరెస్ట్ చేశారు.అరెస్టు చేసిన నిందితుడు మేరుగు సాగర్ (30)గా గుర్తించారు. ఇతడు ప్రైవేట్ ఉద్యోగి కాగా, సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం బీరంగూడ జై లక్ష్మీ నగర్ కాలనీకి చెందినవాడని తెలిపారు. స్వగ్రామం పెద్దపల్లి జిల్లా గోదావరిఖని ప్రాంతమని పోలీసులు వెల్లడించారు.నిందితుడి వద్ద నుంచి మూడు బంగారు రింగులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వాటిలో పంజాగుట్ట కేసుకు సంబంధించిన 10 గ్రాముల రింగ్, కూకట్‌పల్లి కేసులకు సంబంధించిన 14 గ్రాములు, 8 గ్రాముల రింగులు ఉన్నాయి. ఈ కేసును ఛేదించడంలో కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ ఆఫీసర్ కె. సుబ్బారావు పర్యవేక్షణలో ఎస్సై రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుళ్లు రవీందర్, అమృత్ రావు, కానిస్టేబుళ్లు కృష్ణ, అజామ్, నాగార్జునలు కీలక పాత్ర పోషించారు.

## ఇంటింటికి ఉగాది ప్రసాద సామాగ్రి పంపిణీ



ఖమ్మం బ్యూరో మార్చి 18 విజన్ ఆంధ్ర భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మారుతి వీరభద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో 26, 37వ డివిజన్లలో ఇంటింటికి పరాభవనామ నూతన సంవత్సర ఉగాది ప్రసాదం సామాగ్రి పంపిణీ చేయడం జరిగినది సీనియర్ నాయకులు మారుతి వీరభద్ర ప్రసాద్ మాట్లాడుతూ పరా అనగా అమ్మవారి స్వరూపమని భవ అంటే శివస్వరూపమని కాబట్టి చల్లగా చూడాలని భగవంతుని ప్రార్థించడం జరిగినది గత ఐదు సంవత్సరాలుగా ఉగాది ప్రసాదము ప్రతి ఇంటికి పంపిణీ చేయడం వల్ల ప్రజలు ఎంతో ఆనందంగా ఉత్సాహంగా నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆనందోత్సవాల మధ్య నూతన ఉగాది సంవత్సరము జరుపుకోవటము ప్రజలకు అనాదిగా వస్తున్న ఆచారము ప్రజలందరూ ఈ నూతన సంవత్సరంలో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో చల్లగా ఉండాలని ఆకాంక్షిస్తూ, తెలుగు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గంట్యాల విద్యాసాగర్ జిల్లా శ్రీమతి మందా సరస్వతి, మన్నెం నాగమణి బిజెపి నాయకులు పిల్లలమర్రి వెంకటు శాసనాల సాయిరాం పసుమర్తి సంతోష్ వందనపు సదానందం పాల్గొన్నారు.

## అంగన్వాడీలో చిన్నారులకు అన్నప్రాసన, యూనిఫామ్స్ పంపిణీ



ములుగు మార్చి 18;విజన్ ఆంధ్ర ప్రతినిధిములుగులోని 5వ వార్డులో గల అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు మున్సిపల్ కౌన్సిలర్ గుగ్గిళ్ల దివ్య, సీడీపీవో శిరీష అన్నప్రాసన చేశారు. యూనిఫామ్స్ అందజేశారు. గర్భిణులు, బాలింతలు, చంటి బిడ్డలకు ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కౌన్సిలర్ దివ్య అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో సదుపాయాలు మెరుగుపరుస్తున్నామని సీడీపీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్, సిబ్బంది పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రంల వద్ద అప్రమత్తంగా ఉండాలి

### టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు

నారాయణపేట ప్రతినిధి మార్చ్ 18 (విజన్ ఆంధ్ర) పదవ తరగతి పరీక్షల సందర్భంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోని పరీక్ష కేంద్రాలను టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా టౌన్ ఎస్సై మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా నిర్వహించేందుకు పోలీసులు పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉన్నందున అనవసరంగా గుంపులుగా చేరకూడదని, పరీక్షల సమయంలో కేంద్రాల వద్దకు సంబంధం లేని వ్యక్తులు రాకూడదని హెచ్చరించారు. విద్యార్థులు సమయానికి ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, పోలీసులు ప్రతి ఒక్కరి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, పరీక్ష కేంద్రం లోనికి సెల్ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించరాదని తెలిపారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అక్రమాలు, మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం ఇవ్వబోమని స్పష్టం చేస్తూ, అనుమానాస్పద వ్యక్తులు కనబడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.

# "స్వచ్ఛదానంపచ్ఛదనం" లక్ష్యంగా కార్యాచరణ ప్రారంభం

## వైద్య రంగంలో ఉత్తమ సేవలకు గుర్తింపు డా. జీవన్ రావుకు సన్మానం

### నిర్మల్ జిల్లా బీజేపీ నాయకుల ఘన సన్మానం



కుంటాల , మార్చ్ 18 (విజన్ అంధ్ర తెలంగాణ రాష్ట్ర సర్జరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన అంబకంటి వాసి ప్రముఖ వైద్యుడు డాక్టర్ టి. జీవన్ రావును నిర్మల్ జిల్లా బీజేపీ నాయకులు రమణారావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సత్కరించారు.డా. జీవన్ రావు వైద్య రంగంలో చేసిన సేవలు, ప్రజలకు అందిస్తున్న నాణ్యమైన వైద్య సేవలు గుర్తింపుగా ఈ పదవికి ఎన్నిక కావడం గర్వకారణమని నాయకులు తెలిపారు. ఆయన నాయకత్వంలో సర్జరీ రంగం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా డా. జీవన్ రావు మాట్లాడుతూ... తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందుమతసామరస్యతకు ప్రతీక మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి, మార్చి 18, (విజన్ ఆంధ్ర): ఇఫ్తార్ విందుమతసామరస్యతకు ప్రతీక అని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ మాజీ కార్పొరేటర్ వై. ప్రేమ్ కుమార్ అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యేమైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం
మల్కాజ్గిరి మసీదులో నిర్వహించిన ఇఫ్తార్ పార్టీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ..ఇఫ్తార్ విందు ఐక్యత, సోదర భావం పెంపోందిస్తుందని అన్నారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మజిద్ కమిటీ సభ్యులు ఎండి హైమద్ మజాక్ షేక్ బాబ్లీ అల్తాఫ్ గౌస్ భాయ్, కాంగ్రెస్ పార్టీ నేతలు బి కే శీను జీఎన్వి సతీష్ కుమార్, జీడి సంపత్ గౌడ్, బాబు, వినోద్ యాదవ్, బ్రహ్మయ్య, రామక్రిష్ణ, శ్రీరామ్ యాదవ్, బాలరాజు యాదవ్, కన్నా, శంకర్రావు రాము,నవీన్, ఇస్తారీ, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు

## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

### మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మార్చి 18, (విజన్ ఆంధ్ర): మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఉగాది శుభాకాంక్షలు (పరాభవ నమ సంవత్సర) తెలియజేశారు. తీపీ చేదు వగరు కలయిక ఉగాది పచ్చడి మాదిరిగా
మరింత నూతనోత్సాహంతో ప్రజల జీవితాల్లో ఆనందం వెల్లి విరియాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కొత్త సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు, మరిన్నీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేస్తుందని తెలిపారు. ఈ ఉగాది ప్రతి ఒక్కరికి ఆనందమయం కావాలని మైనంపల్లి హన్మంతరావు ఆకాంక్షించారు

## జిల్లా ప్రజలకుఉగాదిశుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి బ్యూరో మార్చ్ 18(విజన్ఆంధ్ర)జిల్లా ప్రజలకు యుగాది (ఉగాది) శుభాకాంక్షలు తెలిపిన జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్జిల్లా ప్రజలందరికీ యుగాది పర్వదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు జిల్లా పాలనాధికారి శ్రీ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. యుగాది తెలుగు నూతన సంవత్సరానికి ఆరంభ సూచికగా నిలిచే పర్వదినమని, ఇది మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విశిష్టమైన వేడుక అని ఆయన తెలిపారు. ఈ శుభ సందర్భంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో, ఆరోగ్యంతో నిండిపోవాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ పరస్పర స్నేహభావంతో, ఐకమత్యంతో జీవిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ యుగాది పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఆశలు, అవకాశాలు, విజయాలను తీసుకురావాలని జిల్లా పాలనాధికారి

## పారిశుధ్యం, హరితాభివృద్ధిపై ప్రత్యేక చొరవ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యం - సర్పంచ్ జక్కుల గజేందర్




కుంటాల ,మార్చి 18విజన్ ఆంధ్ర గ్రామాభివృద్ధిని వేగవంతం చేయాలన్న లక్ష్యంతో గురువారం 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా కుంటాల గ్రామంలో సమన్వయ సమావేశం ఘనంగా నిర్వహించారు. గ్రామ అభివృద్ధి దిశగా స్పష్టమైన కార్యాచరణతో సమావేశం ఉత్సాహంగా సాగింది.
ఈ సమావేశంలో సర్పంచ్ జక్కుల గజేందర్ పాల్గొని విస్తృత చర్చలు జరిపారు. "స్వచ్ఛదానం ˙పచ్ఛదనం" లక్ష్యంగా గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేశారు.పారిశుధ్యం మెరుగుదల, నర్సరీ నిర్వహణ, త్రాగునీటి మోటార్ల సక్రమ పని పరిస్థితి, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వంటి అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అలాగే గ్రామంలోని నాలీల పూడిక తొలగింపు, ముళ్ల పొదలు తొలగించే పనులను తక్షణమే చేపట్టాలని నిర్ణయించారు.అంగన్వాడీ కేంద్రం, యూపీఎస్ పాఠశాలను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ముస్లింలకు సోదరులకు రంజాన్ వేడుక ఆటంకం కలగకుండా మాజీద్ కు అనుకోని ఉన్న పిచ్చి మొక్కలను తొలిగించి శుభ్రం చేశారు.పరిశుభ్రత అమలు దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారుగ్రామాన్ని పరిశుభ్రంగా, హరితంగా తీర్చిదిద్దే దిశగా 99 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రభావవంతంగా అమలు అవుతుందన్న, కుంటాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా నిలిపే దిశగా ఆశాభావం వ్యక్తమైంది.ఈ కార్యక్రమంలో మండలం పరిషత్ అధికారి అద్భుల్ రహీమ్, గ్రామ కార్యదర్శి రాజబాబు, పంచాయతీ మల్టి పర్పస్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వంగూర్ మండలంలో ఏటీసీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

### ఏటీసీకి అనువైన భూమి కేటాయింపుకు అధికారులకు ఆదేశాలు, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,



నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 18 అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూర్ మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా మంజూరైన అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఏటీసీ) భవన నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ బుధవారం అధికారులతో కలిసి పరిశీలించారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో ఏటీసీ ఏర్పాటు కోసం అనువుగా ఉన్న భూమిని ప్రత్యక్షంగా సందర్శించిన కలెక్టర్, స్థల పరిమాణం, చేరుకునే మార్గాలు, మౌలిక వసతుల లభ్యత వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను భూమికి సంబంధించిన రికార్డులు, యాజమాన్య వివరాలు, అందుబాటులో ఉన్న విస్తీర్ణం వంటి విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఏటీసీ నిర్మాణానికి అనువైన ప్రదేశాన్ని ఖరారు చేయడంలో ఎలాంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైనమార్గదర్శకాలను తక్షణమే విడుదల చేయాలని వంగూర్ తహసిల్దార్‌ను కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణానికి కావలసిన ప్రభుత్వ భూమి ఎంపిక విషయంలో ఏటీసీకి చెందిన సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని తుది నిర్ణయం తీసుకోవాలని సూచించారు. భూమి కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేసి, అన్ని పరిపాలనా అనుమతులను త్వరగా పూర్తిచేయాలని, ఫైళ్లను ఆలస్యం చేయకుండా ముందుకు తీసుకెళ్లాలని స్పష్టం చేశారు. ఏటీసీ భవన నిర్మాణ పనులు త్వరలో ప్రారంభమయ్యేలా ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అవసరమైన నిధులు, సాంకేతిక సిబ్బంది, నిర్మాణ సంస్థల ఎంపిక వంటి అంశాలనుసమయానుకూలంగా పూర్తి చేసి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ద్వారా ప్రాంతీయ యువతకు ఆధునిక సాంకేతిక శిక్షణ అందించడంతో పాటు డిజిటల్, టెక్నికల్ రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించే అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. దీనివల్ల యువతకు ఉపాధి అవకాశాలుమెరుగుపడటంతో పాటు స్థానిక ఆర్థిక అభివృద్ధికి కూడా ఇది తోడ్పడుతుందని తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంట కల్వకుర్తి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ప్రిన్సిపల్, మండల తహశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# హిందీ పరీక్షా ప్రశాంతం,


### జిల్లాలో పర్యటించి, పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన రాష్ట్ర విద్యాశాఖ అదనపు సంచాలకులు విజయలక్ష్మి బాయి, కొల్లాపూర్ లో అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్, తెలకపల్లి లో డిఇఓ రమేష్ కుమార్ పరీక్షా కేంద్రాలను తనిఖీ,



నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర): మార్చ్ 18 జిల్లా వ్యాప్తంగా పదో తరగతి హిందీ పరీక్ష ప్రశాంతంగా ముగిశాయని డిఇఓ రమేష్ కుమార్ తెలిపారు. 60 కేంద్రాలలో నిర్వహించిన పరీక్షల్లో 10652 మంది విద్యార్థులకుగాను 10634 మంది పరీక్షలు రాశారు. 18 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని, రెండో రోజు హిందీ పరీక్షకు 99.83% హాజరు శాతం నమోదయిందని డీఈఓ రమేష్ కుమార్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 60 కేంద్రాలలో పరీక్షలు, 2వ రోజు పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని డిఇఓ రమేష్ కుమార్ అన్నారు.రాష్ట్ర విద్యాశాఖ అదనపు సంచాలకులు, జిల్లా పదో తరగతి పరీక్షల పరిశీలకురాలు విజయలక్ష్మి బాయి కల్వకుర్తి, ఊరుకొండ మండలాల్లో ఏర్పాటు చేసిన పలు పరీక్ష కేంద్రాలను ఆమె పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆమె ఆరా తీశారు. తాగునీరు, వైద్యశిబిరాన్ని పరిశీలించి, సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు.అదేవిధంగా కొల్లాపూర్ పట్టణంలోని పలు పరీక్ష కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీవి శ్యాంప్రసాద్ లాల్ తనిఖీ చేశారు.పరీక్షల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సి ఎస్, డిఓ లను ఆదేశించారు.డిఈఓ రమేష్ కుమార్ తెలకపల్లి మండల పరిధిలోని పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ, జిల్లా వ్యాప్తంగా 35 పరీక్ష కేంద్రాలను అధికారులు హిందీ తనిఖీలు చేసినట్లు డీఈవో తెలిపారు.జిల్లావ్యాప్తంగా 4 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 25 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసినట్లు డిఇఓ తెలిపారు. 2వ రోజు హిందీ ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్ష ప్రశాంతంగా జరిగిందని డిఈవో రమేష్ కుమార్ ఈ సందర్భంగా తెలిపారు.

# యువతిని ప్రాణాపాయశీ నుండి కాపాడిన మలక్ పేట యశోద వైద్య బృందం

### యశోద ఆసుపత్రి వైద్య నిపుణుల సమన్వయం చికిత్సతో యువతికి ప్రాణ రక్షణ




ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మార్చ్18(విజన్ ఆంధ్ర)పారా క్యాట్ విషశీ సేవించిన యువతిని ప్రాణాపాయశీ నుంచి మలక్పేట యశోద హాస్పిటల్ వైద్య నిపుణులు సమన్వయంతో చికిత్స అందించి ప్రాణ రక్షణ అందించారు.సూర్యాపేట జిల్లా కోదాడ పరిసర ప్రాంతానికి చెందిన 28 ఏళ్ల యువతి15 మిల్లీ లీటర్ల విష పదార్థం సేవించడంతో మొదట స్థానిక ఆసుపత్రిలో పరిశీలించి గ్యాస్ట్రిక్ లావేజ్ చేసి హిమో పర్ఫ్యూజన్ చికిత్స అందించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం మలక్పేట యశోద హాస్పిటల్ కి తరలించారు. యశోద హాస్పిటల్ వైద్య నిపుణుల బృందం జనరల్ మెడిసిన్,మెప్రాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ,పుల్మానాలజీ నిపుణుల బృందం సమన్వయంతో యువతికి అత్యవసర చికిత్స ప్రారంభించారు.మహిళకు తీవ్రంగా కిడ్నీ, జీర్ణాశయ,రేష్మత పొరలు దెబ్బతిన్నట్లుగా గుర్తించినట్లు జనరల్ ఫిజిషియన్ గుత్తా శశిధర్ రెడ్డి చెప్పారు.బుధవారం నల్లగొండలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యాస్ట్రోఎంట్రాలజీ నిపుణుల సూచన మేరకు యూజర్ జిఐ ఎండోస్కోపీ పరీక్షలు నిర్వహించి ఏరోసిన్ గ్యాస్టిక్ గ్రేడ్ డి ఇనోగైపిటిస్ నిర్ధారించారని పేర్కొన్నారు. విషపూరిత కారణంగా కడుపు, ఆహారనాళాలలో తీవ్రమైన వాపు ఏర్పడినట్లు ఆయన చెప్పారు. అదేవిధంగా ల్యాబ్ పరీక్షల్లో వైట్ బ్లడ్ సేల్స్ పెరగడం, కిడ్నీ పనితీరు క్రమంగా తగ్గటం గుర్తించామని అన్నారు.యూరిస్ థైథీయోనైట్ పరీక్షల్లో పాజిటివ్ రావడంతో పారా క్యాట్ విషపూరితం అని నిర్ధారించామని తెలిపారు. మహిళా శరీరంలో ఉన్న విష పదార్థాన్ని తొలగించేందుకు రెండుసార్లు హిమో ఫర్ ఫ్యూషన్ చికిత్సలు అందించాము.అదేవిధంగా కిడ్నీ పనితీరును మెరుగుపరిచేందుకు రెండుసార్లు దయాలసిస్ చేపట్టాం.ఇన్ట్రా వీనస్, యాంటీబయటిక్స్,సహాయక చర్యలతో మందులు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సోప గైటిస్, గ్యాస్ట్రిక్స్,గ్యాస్ట్రోటెక్టివ్, చికిత్స తో పాటు కిడ్నీ,కాలేయం పనితీరుపై నిరంతరం పరవెక్కించామని ఈ సందర్భంగా డాక్టర్ చెప్పారు. రోగి డిశ్చార్జ్ సమయంలో ఆరోగ్యం స్థిరంగా వైద్యులు చెప్పారు.ఈ చికిత్సలో మలక్పేట యశోద హాస్పిటల్ వైద్య నిపుణుల బృందం డా. సుధాకర్ సీనియర్ కన్సల్టెంట్ నెప్రాలజిస్ట్,డాక్టర్ కిషన్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్,డాక్టర్ యుగంధర్ బట్,మలక్పేట యశోద హాస్పిటల్ డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కే.శ్రీనివాసరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సిదుర,తదితరులు మాట్లాడారు.మరిన్ని వివరాలకు వాసు కిరణ్ రెడ్డి 9705771230,9949998378 నీ సంప్రదించాలని కోరారు.

## జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు

### జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం, మార్చి 18 (విజన్ ఆంధ్ర)అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ఖమ్మం, మార్చి 18 (విజన్ ఆంధ్ర)కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి కొంత ఆలస్యం జరిగినప్పటికీ పండుగ వాతావరణంలో నేడు మహిళా దినోత్సవ వేడుకలు జరుపు కోవడం సంతోషంగా ఉందని అన్నారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అనేక విభాగాలలో మహిళలు బాగా రాణిస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తూ అనేక అంశాలలో ఖమ్మం జిల్లాను రాష్ట్రంలో ముందంజలో ఉంచుతున్నారని తెలిపారు.మహిళల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, షీ టీమ్స్, భరోసా, ఇందిరా మహిళా శక్తి వంటి అనేక కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు అవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. విద్య, వైద్యం అన్ని రంగాలలో ఖమ్మం జిల్లా ముందుండేలా ఉద్యోగినులు, సిబ్బంది పని చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా సంక్షేమ అధికారి వేల్పుల విజేత మాట్లాడుతూలి ఖమ్మం జిల్లా పరిపాలనలో మహిళా ఉద్యోగినులు కీలకపాత్ర పోషిస్తున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో మహిళా శిశు సంక్షేమ శాఖలో అనేక నూతన కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. మంచి పనితీరుతో విధులు నిర్వహిస్తున్న మహిళ సిబ్బందికి నేడు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సత్కారం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు భద్రత కల్పించే విధంగా సఖి కేంద్రం పనిచేస్తుందని అన్నారు. అనంతరం డి.ఆర్.ఓ. పద్మశ్రీ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ భారతి రాణి, వివిధ రంగాలలో సేవలు అందించిన మహిళలను జిల్లా కలెక్టర్ సన్మానించారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్



మల్కాజిగిరి, మార్చి18, (విజన్ ఆంధ్ర): విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని గౌతమ్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు.గౌతమ్ నగర్ డివిజన్ లోని న్యూ వెంకటేశ్వర కాలనీ లో గల శాంతినికేతన్ పబ్లిక్ స్కూల్ లో బుధవారం నిర్వహించిన సైన్స్ ఫెర్ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా పిల్లలు ఏర్పాటు చేసిన సైన్స్ ఫైర్ ను ఆమె తిలకించారు. ఈ సందర్భంగా సునీత రాము యాదవ్ మాట్లాడుతూ లో పిల్లలు ఉన్నత స్థాయి లో ఉండాలని, సైన్స్ ఫైర్ వల్ల పిల్లలకు మంచి అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, శాంతినికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్ చారి, బైరు అనిల్ కుమార్, సూర్య ప్రకాష్, మల్లేష్, రాజా, అశోక్, సరిత, నాయకులు పాల్గొన్నారు.

## ఉగాది శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి,

### ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ

కామారెడ్డి బ్యూరో మార్చ్ 18 (విజన్ఆంధ్ర)జిల్లా ప్రజలకు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ షబ్బీర్ అలీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరికీ ఉగాది పర్వదినం సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలుగు నూతన సంవత్సరానికి ఆరంభ సూచికగా నిలిచే పర్వదినమని, ఇది మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే విశిష్టమైన వేడుక అని వారు తెలిపారు. ఈ శుభ సందర్భంలో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఐశ్వర్యంతో, ఆరోగ్యంతో నిండిపోవాలని ఆకాంక్షించారు.ప్రజలందరూ పరస్పర స్నేహభావంతో, ఐకమత్యంతో జీవిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు. కొత్త సంవత్సరంలో జిల్లా మరింత అభివృద్ధి సాధించాలని, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మార్కెటింగ్ లో ఈ-నామ్ 2.0పై అమలుపై సమీక్ష.

కరీంనగర్ జిల్లా ప్రతినిధి మార్చి 18 (విజన్ ఆంధ్ర)కరీంనగర్ జిల్లాలో వ్యవసాయ మార్కెటింగ్ లో సామర్థ్యం, పారదర్శకత, జవాబుదారితనం పెంచే ఉద్దేశంతో భారత ప్రభుత్వం చేపట్టిన ఈ-నామ్ 2.0 అమలు, సాంకేతిక సమస్యలు, పరిష్కారంపై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ ఆధ్వర్యంలో సమీక్ష నిర్వహించారు.తెలంగాణలో ఈ నామ్ కింద 57 వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఎంపిక కాగా కరీంనగర్లో కరీంనగర్, జమ్మికుంట, చొప్పదండి, గంగాధర వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఎంపిక చేశారు. ప్రస్తుతం ఈ కమిటీల్లో ఈ-నామ్ 1.0 అమలు అవుతోంది. మెరుగైన ఫీచర్లు అత్యుత్తమ వర్షన్ లో 2.0 ను ప్రభుత్వం ప్రవేశపెట్టగా చొప్పదండిలో ప్రయోగాత్మకంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ ఈ నామ్ 2.0 ద్వారా వ్యవసాయ మార్కెటింగ్ సామర్థ్యం గణనీయంగా మెరుగుపడుతుందని అన్నారు. రైతులు, వ్యాపారులు, కమిషన్ ఏజెంట్లు ఒకే డిజిటల్ వ్యవస్థలోకి వస్తారని తెలిపారు. తద్వారా మార్కెటింగ్ సామర్థ్యం, పారదర్శకత, జవాబుదారితనం మెరుగుపడతాయని తెలిపారు. 2.0 లో ఎదురైన సాంకేతిక సమస్యలను ఉన్నతాధికారులకు నివేదించి మరింత విజయవంతంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి షాబొద్దీన్, మార్కెటింగ్ శాఖ అధికారులు, ట్రేడర్లు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయంకు రాఘవేంద్ర లిటిల్ హన్స్ విద్యార్థి ఎంపిక



జన్నారం, మార్చ్ 18 (విజన్ ఆంధ్ర) : జవహర్ నవోదయ విద్యాలయంకు రాఘవేంద్ర లిటిల్ హ న్స్ విద్యార్థి ఎంపికైయ్యాడు. 2026–27 విద్యా సంవత్సరానికి ప్రకటించిన నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలలో జన్నారం మండలకేంద్రం లోని రాఘవేంద్ర లిటిల్ హన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కు చెందిన లకావతు రెడ్డి నాయక్ అనే విద్యార్థి ప్రతిభ కనబరిచి జవహర్ నవోదయ వి ద్యాలయం కాగజ్ నగర్ కు ఎంపిక కావడం జరిగిం దని బుధవారంరోజున రాఘవేంద్ర గ్రూప్స్ అధినేత ఎర్ర చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ పాఠశాల స్థాపించినప్పటి నుంచి ఇప్పటివరకు సుమారు 18 మంది విద్యార్థులు న వోదయకు ఎంపిక కావడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు.అంతే కాకుండా ప్రతి ఒక్క పోటీ పరీక్షలలో సీట్లు సాధించారని తెలిపారు. ఎంపికైన విద్యార్థిని రాఘవేంద్ర విద్యా సంస్థల కర స్పాండెంట్ ఎర్ర సంపత్, అకాడమిక్ డీన్ హేమల త షిండే, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివా స్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# 196 కోట్లతో ఖమ్మం కార్పొరేషన్ బడ్జెట్

## జిల్లా కలెక్టర్ అనుదీప్



ఖమ్మం బ్యూరో మార్చి –18 ( విజన్ ఆంధ్ర)బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో నగర మేయర్ పునుకొల్లు నీరజ అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్, సాధారణ కౌన్సిల్ సమావేశాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి హైదరాబాద్ తర్వాత అత్యంత ముఖ్యమైన కార్పొరేషన్ ఖమ్మం మాత్రమేనని అన్నారు. 196 కోట్లతో 2026–27 ఆర్థిక సంవత్సరంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ ప్రతిపాదించడం జరిగిందని, ఈ నిధులతో నగరవాసులకు మెరుగైన సేవలు అందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కార్పొరేషన్ లో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో మంచి సంస్కరణలు తీసుకొని వచ్చి చాలా సమస్యలు క్షేత్రస్థాయిలో పరిష్కరించి నందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. కార్పోరేషన్ ప్రతి రోజు పని ఉంటుందని, చెత్త సేకరణ, డ్రైయిన్ క్లీన్ చేయడం, స్ట్రీట్ లైట్ నిర్వహణ, నీటి సరఫరా వంటి పనులు నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుందని అన్నారు.నగరం పరిధిలో ఉన్న స్ట్రీట్ లైట్ మానిటరింగ్ కోసం సెంటర్ సిస్టం ఏర్పాటు చేశామని తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం కాని పక్షంలో సంబంధిత లబ్ధిదారుల నుంచి లెటర్ తీసుకొని అర్హులైన ఇతర లబ్ధిదారులకు కేటాయింపులు జరిగేలా ఏఈ హౌసింగ్ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన పురోగతి ఆధారంగా ఎప్పటికప్పుడు బిల్లులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ మొదటి వారం నాటికి ఖమ్మం జిల్లా పరిధిలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం పూర్తి అవుతాయని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ సొంత ఆదాయాలను పెంచుకోవడంపై దృష్టి సారించాలని అన్నారు. నగరంలో డార్క్ ఏరియా గమనించి ఎక్కడ చీకట్లు ఉండకుండా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. వీధి దీపాల మరమ్మత్తు పనులు ఎప్పటికప్పుడు వెంటనే జరిగేలా చూడాలని అన్నారు. విలీన ప్రాంతంలో అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.

# బ్యానర్లు తొలగింపు సరికాదు

## -- మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింలు

మహబూబ్ నగర్ అర్బన్ మార్చి 18 విజన్ ఆంధ్ర మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హోర్డింగ్స్ పై ఏర్పాటు చేసిన బ్యానర్లు తొలగింపు సరికాదని మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు శివరాజ్ తెలిపారు. పార్టీ నాయకులు వేసిన బ్యానర్లు తొలగించాలని డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ రామాంజులా రెడ్డి, స్థానిక శాసనసభ్యులు శ్రీనివాస్ రెడ్డి పీఏ పేరుతో హోర్డింగ్ నిర్వాహకులకు ఫోన్లు చేసినట్టు చెప్పారు. బ్యానర్లు తీయకుంటే ఇతర బ్యానర్లు కట్టవద్దని, హోర్డింగ్స్ తొలగిస్తామని బెదిరించారాని పేర్కొన్నారు. కార్పొరేషన్ అధికారులు దగ్గర ఉండి తొలగించడం దారుణమని పేర్కొన్నారు. ఉగాది, రంజాన్ కోసం ఏర్పాటు చేసిన హోర్డింగ్స్ పై ఉన్న బ్యానర్లు తొలగించడం బాధాకరమని తెలిపారు. మీ ముగ్గురి బ్యానర్లు ఒక్కటే ఉండాలా..? ఇతర పార్టీ బ్యానర్లు కట్టవద్ద అని ప్రశ్నించారు. ఇలాంటి చర్యలను మానుకోవాలని కోరారు. హోర్డింగ్ నిర్వాహకులకు డబ్బులు చెల్లించి పార్టీ నాయకులు.. కార్యకర్తలు అభిమానంతో కట్టుకున్న బ్యానర్లు తొలగించడం బాధాకరమని పేర్కొన్నారు

## ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేత

ఆత్మకూర్(ఎం) మార్చ్ 18 (విజన్ ఆంధ్ర) పల్లెర్ల గ్రామంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహాయ సహకారాలతో బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత కృషితో ముస్లిం సోదరులకు రంజాన్ సందర్భంగా తోఫాలను సర్పంచ్ తండ మంజుల నర్సింహా గౌడ్ మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా చేతుల మీదుగా ముస్లిం సోదరులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ కనుకుంట్ల సరయ్య మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి ఓబీసీ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం ముద్దసాని సిద్దులు మాజీ వార్డు మెంబర్ సోలిపురం నర్సింహా రెడ్డి సంఘపాక నర్సింహా జామ మసీద్ అధ్యక్షులు ఎస్కె రహీమ్ ఉపాధ్యక్షులు హమీద్ కార్యదర్శి జాఫర్ కోశాధికారి ముస్తఫా తరామియా ఇస్మాయిల్ మహబూబ్ జమాల్ ఖాశిం సద్దాం అజిమ్ యాకుబ్ జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బడ్జెట్లో వరంగల్ కు ప్రాధాన్యత ఇవ్వాలి

## గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో అభివృద్ధికి ఆమడ దూరంలో వరంగల్

## సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు




హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్, 18 ( విజన్ ఆంధ్ర ) : రాష్ట్ర బడ్జెట్ లో వరంగల్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చి నిధులు కేటాయించాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ వరంగల్ జిల్లా జిల్లా సమితి సమావేశం గన్నారపు రమేష్ అధ్యక్షతన సిపిఐ జిల్లా కార్యాలయం శివనగర్ తమ్మెర భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తరువాత రాష్ట్ర రెండవ రాజధానిగా పేరుగాంచిన వరంగల్ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో వరంగల్ అభివృద్ధికి ఆమడ దూరంగా నిలిచిపోయిందని అన్నారు.ఈ నెల 20న అసెంబ్లీలో ప్రవేశ పెట్ట నున్న రాష్ట్ర బడ్జెట్ లో వరంగల్ కు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలన్నారు. విద్యా సంస్థలకు నెలవైన వరంగల్ లో యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. వరంగల్ ను ఐటీ హబ్ గా అభివృద్ధి చేయాలని, కాకతీయ విశ్వవిద్యాలయానికి అవసరమైన నిధులు కేటాయించాలన్నారు. ఎన్నో ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు ఉన్న వరంగల్ లో ప్రతి ఏటా వేలాది మంది విద్యార్థులు ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళుతున్నారని, సీఎం, మంత్రులు ప్రత్యేక చొరవ చూపి వరంగల్ కు ఐటీ కంపెనీలను తీసుకురావాలని కోరారు. వరంగల్ మెగా టెక్స్ టైల్ పరిశ్రమ పనులన్నీ పూర్తి చేసి ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఉత్తర తెలంగాణా కు వైద్యం పరంగా పెద్ద దిక్కుగా ఉన్న ఎంజీఎంను మరింత అభివృద్ధి చేయాలని, వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సకాలంలో పూర్తి జూన్ నాటికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. వరంగల్ కు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కోసం నిధులు కేటాయించిన ప్రభుత్వం పనులను ప్రారంభించాలని, ప్రధానంగా నగరంలో 2041 మాస్టర్ ప్లాన్ కు అనుగుణంగా రోడ్ల విస్తరణ, స్మార్ట్ వాటర్ డ్రైన్ లు, పార్కులు, పట్టణ సుందరీకరణ, పర్యాటక రంగం అభివృద్ధి కోసం మౌళిక సదుపాయాల కల్పన వంటి పనులు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం రాష్ట్ర బడ్జెట్ లో కనీసం వెయ్యి కోట్లు కేటాయించి చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా, రాష్ట్ర సమితి సభ్యులు మేకల రవి, పంజాల రవి, నాయకులు పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్,గుండె బద్రి,గుంపెల్లి మునీశ్వరుడు, అక్కపెల్లి రమేష్,బుస్సా రవీందర్, సంగి ఎలేందర్,చెన్నకేశవులు, టి. రహేలా, జన్ను రవి, అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రవికుమార్ యాదవ్



శేరిలింగంపల్లి .మార్చి 18: (విజన్ ఆంధ్ర)తెలంగాణ ఉద్యమ కారులను, రైతులను,మహిళల ను పేద ప్రజను, యువతను. సబ్బండ వర్గాల ప్రజలను నమ్మించి ఓట్లు దండుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే గద్దె దిగా6 గ్యారంటీలు ,66 హామీల పేరుతో ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ప్రజలకు వెంటనే అమలు చేయాలి...లేని పక్షంలో ప్రభుత్వ కార్యాలయల ముట్టడి, ధర్నాలు, రాస్తారోకోలు ఇలా పోరాటం ఉధృతం చేయాల్సి వస్తుంది...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్ఈరోజు తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయం పిలుపుమేరకు 6 గ్యారంటీలు, 66 హామీల పేరుతో ప్రజలను మోసగించి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు మరచి మాయ మాటలతో పబ్బం గడుపుతున్న తీరుకు నిరసనగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గచ్చిబౌలి, కొండాపూర్ ,లింగంపల్లి, హఫీజ్ పేట్, మియాపూర్, డివిజన్ల నాయకులు స్థానిక తహశీల్దార్ కి వినతిపత్రం అందజేసే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై బీజేపీ శ్రేణులతో కలిసి ఎమ్మార్వో గారికి వినతిపత్రం అందజేసి ఇచ్చిన హామీలు వెంటనే అమలు అయ్యేలా ఉన్నతాధికారులు, ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరిన ...బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జ్ రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పదేళ్ల లో బి.ఆర్.ఎస్ చేసిందేమీ లేదని , రాష్ట్ర ప్రజలను ,ప్రజల ఆస్తులను ఆగం పట్టిస్తున్నారని బీజేపీ పార్టీ పోరాటాలు, ఉద్యమాలు చేస్తే 6 అబద్ధాలు , 66 మోసాల మేనిఫెస్టో తో కాంగ్రెస్ గెలిచిందని , 2 ఏళ్ల పాలన పూర్తయినా ప్రజలకు చేసిందేమీ లేదన్నారు, ఇచ్చిన హామీలు గాలికి వదిలేసి,గప్పాలు కొట్టుకుంటూ తిరుగుతున్నారని తెలంగాణ ఉద్యమకారులకు, 25 వేల పింఛను,ప్రభుత్వ ఉద్యోగం,250 గజాల ఇళ్ల స్థలం, మహిళలకు పెళ్లికి రూ.లక్ష, తులం బంగారం, ప్రతి నెల 2500,పేద ప్రజలకు ఫ్రీ బస్సులతో డ్రైవర్స్ పొట్టకొట్టారు, కనీసం ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి 12000 ఇస్తానన్న హామీ,కొత్త రేషన్ కార్డులు,పెన్షన్లు ఇవ్వలేదని, పెన్షన్లు 4000, 6000 పెంచలేదని, ఇంటి స్థలం, 5 లక్షలు కూడా ఇవ్వలేదని, విద్యార్థులకు , యువతకు 5 లక్షల విద్య భరోసా కార్డ్ ,ప్రతి విద్యార్థినీకి స్కూటీ, నిరుద్యోగులకు 10 లక్షలు వడ్డీ లేని రుణం, 4 వేల నిరుద్యోగ భృతి,.ప్రతి జిల్లాకు రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్స్,బస్తీ పబ్లిక్ స్కూల్స్ ,మెగా డీఎస్సీ , జాబ్ క్యాలెండర్ రూ.2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ కడతామన్నారు, ఇలా ఎన్నో అలివికాని హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చేవరకు ప్రభుత్వ కార్యాలయాల ముట్టడి, ధర్నాలు, రాస్తారోకోలు ఇలా ప్రజల తరపున బీజేపీ పోరాడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, ఎల్లేష్, జితేందర్, లక్ష్మణ్ ముదిరాజ్, కిషోర్ ముదిరాజ్, ఆంజనేయులు సాగర్,రమేష్ ,విభూషణ్ రెడ్డి, విష్ణు దత్ వెంకటేష్, గణేష్ ముదిరాజ్ ,రాము, శ్రీనివాస్ యాదవ్ పద్మ ,విజయలక్ష్మి, జ్యోతి ,తదితరులు పాల్గొన్నారు

# పేదల అభివృద్ధికి బ్యాంకర్లు రుణాలు ఇచ్చి తోడ్పడాలి

## -- జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 18 విజన్ ఆంధ్ర జిల్లాలో వివిధ శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న పేదరిక నిర్మూలన,సంక్షేమ, స్వయం ఉపాధి కల్పన పథకాలకు బ్యాంకర్లు ఉదారంగా రుణాలు అందించి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా బ్యాంకర్ లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాంకర్ల కన్సల్టేటివ్ కమిటీ (ణజజ),ఐూ=జ సమావేశంలో ఆమె బ్యాంకర్లను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా 2025 అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు గల మూడవ త్రైమాసికానికి సంబంధించిన వార్షిక రుణ ప్రణాళిక (ూఅఅఋశ్రీ జతీవఎఱ్శ్రీఱఅ) అమలు పురోగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ప్రభుత్వ ప్రాయోజిత పథకాలు మరియు ఇతర బ్యాంకింగ్ కార్యకలాపాల్లో సాధించిన పురోగతిపై బ్యాంకర్లు, జిల్లా అధికారులతో చర్చించారు.జిల్లా వార్షిక రుణ ప్రణాళికలోడిసెంబర్ 31, 2025 నాటికి ₹10,565.61 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యానికి గాను, బ్యాంకులు ₹7,056.80 కోట్ల రుణాలు విడుదల చేసి 66.79 శాతం లక్ష్యాన్ని సాధించినట్లు సమావేశంలో వెల్లడించారు.జిల్లాలో వివిధ పథకాల కింద వచ్చిన దరఖాస్తులు, మంజూరైనవి, పెండింగ్లో ఉన్నవి, తిరస్కరించిన దరఖాస్తుల వివరాలను బ్యాంకర్లు మరియు శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా అమలవుతున్న ప్రధానమంత్రి ఉపాధి కల్పన (ూవీజు+ూ) పథకంలో 222 శాతం లక్ష్య సాధన చేసినందుకు ఆ శాఖ అధికారులను కలెక్టర్ అభినందించారు.ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ప్రాసెసింగ్ సంస్థల పద్ధతి (ూవీఖీవీజు) , ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాల కింద పెండింగ్లో ఉన్న దరఖాస్తులను బ్యాంకర్లతో సమన్వయం చేసుకుని త్వరితగతిన పరిష్కరించి, వాటి స్థితిని దరఖాస్తుదారులకు తెలియజేయాలని పరిశ్రమల శాఖ అధికారులకు ఆదేశించారు.కొన్ని బ్యాంకులు రుణాల పంపిణీ లక్ష్యాలను తక్కువగా సాధించడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. మైక్రో, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు (మీవీజుం), వ్యవసాయం, స్వయం ఉపాధి పథకాలు, అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల పథకాల కింద పెండింగ్లో ఉన్న రుణాలను వెంటనే విడుదల చేయాలని సూచించారు.బ్యాంకులు తమ రుణ ప్రణాళిక లక్ష్యాలను సమయానికి పూర్తి చేయడం అత్యంత ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. ఈ క్రమంలో బ్యాంకర్లు మరియు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయం పెంపొందించుకుని సమస్యలను వెంటనే పరిష్కరించి, ఎక్కువ సంఖ్యలో యూనిట్లు స్థాపించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మత్స్యకార సహకార సంఘం, జిల్లా పశు సంవర్ధక శాఖ, డి.ఆర్.డి.ఎ మరియు ఇతర శాఖల ద్వారా అమలవుతున్న పథకాల కింద దరఖాస్తుల స్థితిపై కూడా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి లీడ్ బ్యాంక్ మేనేజర్తో అధికారులు నిరంతరం సమన్వయం చేయాలని సూచించారు.అలాగే, దరఖాస్తులను ఆమోదించడం, తిరస్కరించడం లేదా పెండింగ్లో ఉంచడానికి గల కారణాలను బ్యాంకర్లు సంబంధిత శాఖలకు స్పష్టంగా తెలియజేయాలని ఆదేశించారు. తద్వారా లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు వీలవుతుందని తెలిపారు.ప్రాధాన్యతా రంగాలు మరియు ప్రభుత్వ పథకాల కింద రుణాల పంపిణీని వేగవంతం చేసి లక్ష్యాలను సమయానికి పూర్తి చేయాలని కలెక్టర్ బ్యాంకర్లకు సూచించారు.చనాబార్డ్ ఋణ అంచనాలుపోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (ూఎూ) ను విడుదల చేసిన కలెక్టర్చ2026–27 ఆర్థిక సంవత్సర మహబూబ్ నగర్ జిల్లా ప్రాధాన్యతా రంగానికి నాబార్డ్ ఋణ అంచనాలుపోటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ (ూఎూ) ను ప్రతి సంవత్సరం నాబార్డ్ తయారు చేస్తుంది. ఇది జాతీయ ప్రాధాన్యతలు, భారత ప్రభుత్వము మరియు రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, మౌలిక సదుపాయాలు, అనుబంధ మద్దతు, మరియు ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలలో అందుబాటులో ఉన్న భౌతిక సామర్థ్యాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడుతుంది. దీన్ని ఆధారంగా జిల్లా లీడ్ బ్యాంక్ వార్షిక ఋణ ప్రణాళికను (ూజూ) తయారు చేస్తుంది. 2026–27 జిల్లా ప్రాధాన్యతా రంగానికి నాబార్డ్ ₹9024.36 కోట్ల అంచనాలను తయారు చేసింది. దీనిలో ప్రధానంగా పంట రుణాలు 2816.02 కోట్లు, వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాల కోసం స్థిర మూలధన రుణం ▪ 2361.52 కోట్లు, వ్యవసాయ మౌలిక సదుపాయాలు 591.42 కోట్లు, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు (మీవీజు) ▪ 2467 కోట్లు గా అంచనా వేయడం జరిగింది.సమావేశంలో స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,నాబార్డ్ డీ.డి.ఎం.షణ్ముఖ చారి,ఎల్.డి.ఎం.చంద్ర శేఖర్,పరిశ్రమల శాఖ జి.ఎం.యాదయ్య వివిధ శాఖల అధికారులు,బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ లు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు డిజిటల్ విద్య, ఉపాధికి 'పాఠశాల 3.0' కార్యక్రమం



హైదరాబాద్, మార్చి 18 (విజన్ ఆంధ్ర) : నగరంలోని పేద, వెనుకబడిన వర్గాల పిల్లలు, యువతకు నాణ్యమైన విద్యతో పాటు ఉపాధి లక్ష్యంగా 'పాఠశాల 3.0' కార్యక్రమం నిర్వహించినట్లు లిటరసీ ఇండియా వ్యవస్థాపకురాలు కెప్టెన్ ఇంద్రాణి సింగ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇందులో భాగంగానే బోవెన్పల్లి కమ్యూనిటీ సెంటర్లో 'పాఠశాల 3.0' కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 245 మందికి పైగా విద్యార్థులు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందారని తెలిపారు. చిన్నారులకు 'జ్ఞాన్ తంత్ర' డిజిటల్ లెర్నింగ్, యవతకు రీమిడియల్, స్మార్ట్ క్లాసులు, మహిళలు, యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు చెప్పారు. టెలిపర్ఫార్మెన్స్ సంస్థ లిటరసీ ఇండియాతో భాగస్వామ్యంగా ఈ కార్యక్రమానికి మద్దతు అందిస్తోందని తెలిపారు.

# మిల్లర్లు బియ్యాన్ని ఎఫ్సిఐకి తరలించాలి

## జిల్లా కలెక్టర్ దీపక్ తివారి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 18 ( విజన్ ఆంధ్ర ) : మిల్లర్ల దగ్గర ఉన్న బియ్యాన్ని త్వరితగతిన ఎఫ్.సి.ఐ కి తరలించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి మిల్లర్లకు సూచించారు. బుధవారం కలెక్టరేటులోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రబీ సీజన్ కు సంబంధించి వరి ధాన్యం సేకరణకై సంబంధిత అధికారులతో కార్యాచరణ ప్రణాళికపై రైస్ మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రబీ సీజన్ సంబంధించి వరి ధాన్య సేకరణకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. రబీ 2025–26 వరి ధాన్య సేకరణలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. జిల్లాలోని 129 వరి ధాన్యం సేకరణ కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి మౌలిక సదుపాయాల కల్పనకై చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి వరి ధాన్య సేకరణ సజావుగా జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. గతంలో అందజేసిన పాత గోనె సంచులను మిల్లర్లు పౌరసరఫరాల అధికారులకు అప్పజెప్పాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరి, జిల్లా పౌరసరఫరాల అధికారి సుదర్శన్, జిల్లా మేనేజర్ మోహన్ కృష్ణ, డిప్యూటీ డిఆర్డిఏ నరసింహులు, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బాలేష్ గుప్త, శ్రీనివాస్ గుప్త, శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిస్క్ 'మసాలా డేట్స్'ను విడుదల చేసిన ఏపిస్




హైదరాబాద్, మార్చి 18 (విజన్ ఆంధ్ర) : సుపరిచితమైన భారతీయ రుచుల కొనసాగింపుతో ఏపిస్ ఇండియా లిమిటెడ్ కు చెందిన మిస్క్ తన తాజా ఆవిష్కరణ మసాలా డేట్స్ ను హైదరాబాద్ లో ప్రారంభించినట్లు ఏపిస్ ఇండియా ఎండీ అమిత్ ఆనంద్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది సంప్రదాయంగా ప్రసిద్ధి చెందిన సూపర్ ఫుడ్–ఆన్–ది–గో కు ఒక సావరీ ట్విస్ట్ అందిస్తూ ఆచారి, ఇమ్లీ(చింతపండు), చిల్లీ–లైమ్ అనే మూడు బలమైన భారతీయ మసాలా రుచులను గింజలు తీసిన, స్లైస్ ఖర్జూరాలతో కలిపి రూపొందించ బడిందని తెలిపారు. ఈ ప్రారంభంతో కంపెనీ తన క్లీన్–న్యూట్రిషన్, వాల్యూ–అడ్డెడ్ పోర్ట్ ఫోలియోను మరింత విస్తరించిందని తెలిపారు. ఈ తాజా ఇన్నోవేషన్ ను పరిచయం చేయడంతో రోజువారీ సౌలభ్యం, ఆరోగ్యకరమైన ఎంపికలను అందించడమే తమ లక్ష్యం అన్నారు.

## ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నజిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట మార్చ్ 18 (విజన్ ఆంధ్ర) నారాయణపేట జిల్లా కేంద్రంలోని జామా మసీద్లో మరియు హాజికన్ పేట్ మజీద్ ల వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముస్లింలు జరుపుకునే పండుగలలో పవిత్రమైన రంజన్ నెల ఎంతో విశిష్టమైనదని తెలిపారు. ఈ పవిత్ర నెలలో ముస్లిం సోదరులు నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు పాటిస్తూ భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారని అన్నారు.ముస్లిం సోదరులందరికీ ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నారాయణపేట జిల్లా ప్రజలందరూ కుల, మత భేదాలకు అతీతంగా సోదరభావంతో తమ పండుగలను జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ లింగయ్య, సిఐ శివశంకర్, అమీర్యూద్దీన్, దస్తగిరి చాంద్, కాంగ్రెస్ పార్టీ లీడర్స్, తఖీ, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రంపూర్ డిస్పెన్సరీలో ఆధునిక ఫిజియోథెరపీ యూనిట్ ప్రారంభం



కొత్తగూడెం బ్యూరో మార్చి 18(విజన్ ఆంధ్ర)కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ డిస్పెన్సరీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆధునిక ఫిజియోథెరపీ యూనిట్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు అధ్యక్షతన జరిగింది.సింగరేణి డైరెక్టర్ (ప్లానింగ్ & ప్రాజెక్ట్స్) కె. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై యూనిట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఫిజియోథెరపీ యూనిట్ ద్వారా సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక కాంట్రాక్ట్ కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.రుద్రంపూర్ డిస్పెన్సరీలో సదుపాయాలు పెరగడంతో, ఉద్యోగులు చిన్న చికిత్సల కోసం మెయిన్ హాస్పిటల్‌కు వెళ్లాల్సిన అవసరం తగ్గి, సమయం మరియు దూరాన్ని ఆదా చేసుకోవచ్చని తెలిపారు. సంబంధిత చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆర్. కిరణ్ రాజ్‌కుమార్‌కు డిస్పెన్సరీని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు. అనంతరం కె. వెంకటేశ్వర్లు వి.కె కోల్ మైన్స్‌ను సందర్శించి, బొగ్గు ఉత్పత్తి పనులను పరిశీలించి, భద్రతా ప్రమాణాలతో ఉత్పత్తి కొనసాగించాలని అధికారులకు ఆదేశించారు.

# పఠన సామర్థ్యంపై దృష్టి సారించాలి: కలెక్టర్ అంకిత్



కొత్తగూడెం బ్యూరో మార్చి 18 (విజన్ ఆంధ్ర)టేకులపల్లి మండల పర్యటనలో జిల్లా కలెక్టర్ అంకిత్ పాఠశాలలు, పరీక్షా కేంద్రాలు, వైద్య సేవలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని, మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.పాఠశాలల్లో మౌలిక సదుపాయాల లోపాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, మరమ్మత్తులు, పరిశుభ్రత పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. విద్యార్థుల పఠన సామర్థ్యం తక్కువగా ఉండటంపై ఆందోళన వ్యక్తం చేసి, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని హెచ్చరించారు.ముత్యాలంపాడు వద్ద నిర్వహించిన వైద్య శిబిరాన్ని కూడా పరిశీలించి, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అధికారులకు ఆదేశించారు.

# నీరా కేఫ్ భవనం లీజుకు వేలం

## -- బీసీ అభివృద్ధి అధికారి ఇందిరా

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 18 విజన్ ఆంధ్ర హైదరాబాద్ నగరంలోని నెక్లెస్ రోడ్ వద్ద ఉన్న నీరా కేఫ్ భవనం (నీరా ప్రాసెసింగ్ యూనిట్, బ్యాంక్వెట్ హాల్), ఏడు వాణిజ్య దుకాణాలను లీజుకు ఇవ్వడానికి తెలంగాణ టాడీ టాపర్స్ కో-ఆపరేటివ్ ఫనాన్స్ కార్పొరేషన్ హైదరాబాద్ మేనేజింగ్ డైరెక్టర్ టెండర్లను ఆహ్వానించినట్లు మహబూబ్ నగర్ జిల్లా బీ.సీ. అభివృద్ధి శాఖ అధికారి ఆర్. ఇందిరా తెలిపారు. జిల్లాలోని గౌడ వృత్తికి చెందిన సంఘాల (జనవరి 2026 నాటికి ఎక్సైజ్ శాఖలో నమోదు చేయబడి క్రియాశీలంగా ఉన్న సంఘాలు) నుంచి నిర్దిష్ట నిబంధనలు, షరతుల మేరకు టెండర్లు పిలిచినట్లు ఆమె పేర్కొన్నారు. జిల్లాలో ఆసక్తి కలిగిన గౌడ వృత్తి సంఘాలు టెండర్ ప్రక్రియలో పాల్గొనవచ్చునన్నారు. ఆసక్తి కలిగిన గౌడ వృత్తి సంఘాలు ఆన్ లైన్ ద్వారా బిడ్ దాఖలు చేసుకోవాలన్నారు. ఈ నెల 25-03-2026 వరకు తేదిని పొడగించడమైనది, బిడ్ దాఖలు 25-03-2026 మధ్యాహ్నం 3-00 గంటల వరకు ఉంటుం అదన్నారు. దరఖాస్తు విధానం, టెండర్ కు సంబంధించిన పూర్తి వివరాలు www.tgtfcfc.com అందుబాటులో ఉంచామన్నారు.

# పకడ్బందీగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ

## జగిత్యాలలోని ప్రభుత్వ పాఠశాల (పురానిపేట) పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్



జగిత్యాల ఆర్ సి మార్చి 18(విజన్ ఆంధ్ర) పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా బుధవారం జగిత్యాలలోని ప్రభుత్వ పాఠశాల (పురానిపేట) పరీక్ష కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ పరిశీలించారు.పరీక్షా కేంద్రంలో నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ మాట్లాడుతూవిద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు సమకూర్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.పరీక్షా గదుల్లో వెలుతురు, తాగునీరు, శౌచాలయాల నిర్వహణ సక్రమంగా ఉన్నాయా అనే విషయాలను పరిశీలించారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని తెలిపారు. మొబైల్ ఫోన్లు మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.పరీక్షల సమయంలో పారదర్శకత, క్రమశిక్షణ పాటించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పరీక్షా సిబ్బంది తమ విధులను నిబద్ధతతో, భాధ్యతగా నిర్వహించాలని సూచించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.పరీక్షలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఈ పరిశీలనలో ఇజూా కె. రాము , సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు

# రైతు భరోసా ఒకే విడతలో జమ చేయాలి



నారాయణపేట మార్చ్ 18 (విజన్ ఆంధ్ర) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాసంగి రైతు భరోసా ఒకే విడతలో రైతుల ఖాతాలలో జమ చేయాలని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహా డిమాండ్ చేశారు.బిజ్వార్ లో రైతులతో కలిసి వరి పైరుకు చివరి విడత యూరియా వేస్తున్న రైతు పొలం దగ్గరకు వెళ్లి ఎకరాకు ఎంత పెట్టుబడి అవుతుందో తెలుసుకున్నారు.ప్రతి పంటకు విత్తనాలు నాటిన నుండి పంట పండే వరకు సుమారుగా ఒక ఎకరాకు 25 వేల నుండి 30 వేల పెట్టుబడి అవుతుందని రైతులు తెలిపారు అని అన్నారు.యాసంగి సీజన్ లో కీరదోసకాయ,పెసళ్ళు, అలసందలు పంటలు పూర్తి అయ్యాయి అని, వరి,మొక్కజొన్న పొట్టుకొచ్చిందని నెల రోజులు అయితే ఈ పంటలు కూడా కోత కోస్తారని చెప్పారు.ప్రభుత్వం విత్తనాలు వేసేటప్పుడు ఇచ్చే రైతు భరోసా పంటలు కోసేటప్పుడు ఇవ్వడం సరి అయినది కాదు అని అన్నారు.ఇప్పటికైనా రైతుల కోసం ఆర్బీఐ దగ్గర తెచ్చిన 9000కోట్ల రైతు భరోసా నిధులు ఒకే విడతలో ఈ నెల 22తేదీన రైతుల ఖాతాలలో జమ చేయాలని విజ్ఞప్తి చేశారు.చాలా మంది రైతులు భూములను కుటుంబ సభ్యుల పేర్ల మీద మార్పించారు,కొంత మంది రైతులు భూములు కొన్నారు అటువంటి వారికి పట్టాదారు పాస్ బుక్ వెంటనే ఇవ్వాలని అన్నారు. ఈ పాస్ బుక్ లు లేక రైతులు రైతు భరోసా కు దరఖాస్తు చేయలేకపోతున్నారని తెలిపారు.వచ్చే ఖరీఫ్ సీజన్ లో అయిన సకాలంలో రైతు భరోసా డబ్బులు జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు రమేష్,ఆంజనేయులు,గుడిసె రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మూడా కార్యాలయం ముందు నిలిచిన మురుగు నీరు

## -- దుర్వాసనతో కాలనీ వాసుల ఇబ్బందులు
## -- పట్టించుకోని అధికారులు



మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా బ్యూరో మార్చి 13 విజన్ ఆంధ్ర మహబూబ్నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయం ముందు మురుగునీరు నిలిచి దుర్గంధ వాసన వెదజల్లుతుంది. కాలనీ వాసులు ఈ దుర్గంధ వాసనతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మూధ కార్యాలయానికి పనులు మీద వచ్చే ప్రజలు మురుగనీరు వల్ల వస్తున్న దుర్గంధం పై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మురుగునీరు తొలగించాలని పలుమార్లు మున్సిపల్ ,మూడ కార్యాలయాల్లో అధికారులను కలిసి ఫిర్యాదులు చేసిన పరిష్కారం లభించడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డుపై ఉన్న మూడా కార్యాలయం ముందు మురుగునీరు నిలిచిపోవడంతో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. గత కొంతకాలంగా సమీప కాలనీల నుంచి వచ్చే మురుగునీరు నిలిచిపోవడంతో పరిసర ప్రాంతం అంతా దుర్వాసనతో నిండిపోతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా కార్యాలయం ముందు భాగంలోనే మురుగునీరు నిల్వ ఉండడం వల్ల అక్కడికి వచ్చే ప్రజలు, ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసనతో పాటు దోమలు కూడా పెరుగుతున్నాయని, దీని వల్ల ఆనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని కాలనీవాసులు ఆందోళన చెఃదుతున్నారు.ఈ సమస్యను పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు పరిష్కారం లభించలేదని కాలనీ వాసులు పేర్కొన్నారు. మురుగునీరు బయటకు వెళ్లేలా సరైన డ్రైనేజ్ మార్గాన్ని ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.అధికారులు తక్షణమే స్పందించి మూడా కార్యాలయం సమీపంలో నిలిచిన మురుగునీటిని తరలించాలని కోరుతున్నారు.భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు. మహబూబ్నగర్ పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు కోసం వందల కోట్ల రూపాయలు తీసుకొచ్చినట్టు ప్రజా ప్రతినిధులు ప్రకటిస్తున్నారు కానీ సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదంటూ ప్రజలు అంటున్నారు. ఈ సమస్యపై మహబూబ్నగర్ కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ కలగజేసుకొని పరిష్కరించాలంటూ కోరుతున్నారు.

# ఘనంగా, రంజాన్, ఉగాది పండుగ వేడుకలు



ఖమ్మం మార్చి 18 (విజన్ ఆంధ్ర)షఢ్రుచుల జీవన పయనంలో కొత్త ఆశలు ఆశయాలతో నూతన సంవత్సరం పరాభవ నామ ఉగాది సంవత్సరానికి స్వాగతం పలుకుతూ,ప్రేమ, కరుణ, శాంతి, సహనం ,దాతృత్వం, క్రమశిక్షణ సమానత్వం, సోదరభావం ధార్మిక చింతనలకు ...ాన్ పండుగ జరుపుకోబోతున్న వారికి ఈద్ ముభారక్ చెబుతూ, మోడ్రన్ ఇఖ్రా పాఠశాలలో కులమతాలకు అతీతంగా ఉపాధ్యాయుని , ఉపాధ్యాయులు. విద్యార్థిని, విద్యార్థులు ఆనందోత్సాహాలతో పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పర్వీన్ సుల్తానా మాట్లాడుతూ, భిన్న కులాలు విభిన్న మతాలు సంస్కృతుల సమ్మేళనం మన భారత దేశం. ఇక్కడ అనునిత్యం ఏదో ఒక పండుగ సందడి చేస్తూనే ఉంటుంది. ఒండొకరి పండగలను గౌరవించుకుంటూ అందరూ కలిసి మెలిసి పండుగ ఆనందాలను పంచుకోవాలని కోరారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్ మాట్లాడుతూ, హిందూ,ముస్లిం, సిక్కు, క్రిష్టియన్ అందరూ కలిసి అజ్ఞాన అంధకారాన్ని దూరం చేసి మంచి మానవతా విలువలు పెంపొందించే దేవాలయం పాఠశాల అని అందులో చిన్నప్పటి నుంచే చిన్నారులకు ఒకరి పండుగలను మరోకరు గౌరవించుకుంటూ జీవించే శిక్షణ ఇవ్వాలి అని అన్నారు. సకల చెడులను దహించి మంచి మానవతా విలువల శిక్షణ పొంది రాబోయే పరాభవ నామ ఉగాది నూతన సంవత్సర లో సుఖసంతోషాలతో ప్రేమానురాగాలతో భారతీయులందరూ కలిసి మెలిసి జీవించేలా ఆ పై వాడు కరుణించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా పాఠశాలలో రంజాన్, ఉగాది విశిష్టతను తెలియజేస్తూ విద్యార్థులు చేసిన నృత్య గానాలు, ప్రసంగాలు అలరించాయి. ఉపాధ్యాయులు విద్యార్థులు ఒండొకరికి పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీషా, నుసరత్, లక్ష్మీ ప్రసన్న, విజయలక్ష్మీ, సల్మా, జేఫీషా, సరస్వతీ, సల్మా జబీన్, నాజియా తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ ప్రవేశ పరీక్షలో విజ్ఞాన్ సూపర్ 30 క్యాంపస్ విద్యార్థుల ప్రతిభ



జన్నారం, మార్చ్ 18 (విజన్ ఆంధ్ర) : నవోదయ ప్రవేశ పరీక్షలో విజ్ఞాన్ సూపర్ 30 క్యాంపస్ విద్యా ర్థులు ప్రతిభ కనబరచి సీటు సాధించారు. జన్నా రం మండలకేంద్రంలో స్థాపించిన విజ్ఞాన్ సూపర్ 30 క్యాంపస్ కు చెందిన ఎల్. సహస్ర, ఎల్. షైనీక, టి. శ్రీహర్షిణి, బి. అక్షిత్ రాజ్, కే. నిహిత్ అనే వి ద్యార్థులు ఇటీవల జరిగిన నవోదయ ప్రవేశ పరీక్ష లో విజయం సాధించి ఆరవ తరగతిలో సిటు సా ధించారని బుధవారంరోజున సంస్థ డైరెక్టర్ పడమ టింటి రంజిత్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజ్ఞాన్ సూపర్ 30 క్యాంపస్ స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఐదుగురు విద్యార్థు లు జవహర్ నవోదయ విద్యాలయంకు ఎంపికై సం స్థకు గర్వకారణంగా నిలిచారని అన్నారు. విద్యా ర్థుల కృషి ఉపాధ్యాయుల మార్గదర్శకత్వ ఫలిత మే ఈ విజయానికి కారణమని అన్నారు. అనంత రం నవోదయకు ఎంపికైన విద్యార్థులను డైరెక్టర్ రంజిత్ తోపాటు ఉపాధ్యాయులు దివ్యజ్యోతి, గంగారెడ్డి, గంగరాజ్ గౌడ్ అభినందించారు.

# సన్న బియ్యం స్టాక్ పంపిణీ సకాలంలో జరగాలి

## అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



ఖమ్మం, మార్చి -18 (విజన్ ఆంధ్ర)సన్న బియ్యం స్టాక్ పంపిణీ సకాలంలో జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, బఫర్ గోదాంలకు అలాట్మెంట్ చేసిన జిపిఓలు, సంబంధిత అధికారులతో 3 నెలల బియ్యం స్టాక్ పంపిణీపై సమీక్షించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఏప్రిల్ నుంచి జూన్- 2026 వరకు గల 3 నెలల రేషన్ ను ఒకేసారి అందించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని అన్నారు. మూడు నెలల రేషన్ సరఫరాకు సంబంధించి 12 బఫర్ గోదాములకు 12 మంది జిపిఓ లను ఇంచార్జి లుగా నియమించడం జరిగింద బియ్యం పంపిణీ ప్రతి రోజూ ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాలని అన్నారు. ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి రేషన్ షాపులకు బియ్యం తరలింపు కూడా ఉదయం 9 గంటలకు ప్రారంభించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. హమాలీలు సకాలంలో అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ



సూర్యాపేట మార్చి 18:(విజన్ ఆంధ్ర)మత సామరస్యానికి ప్రతీక రంజాన్ పండుగ అని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 29వ వార్డు కౌన్సిలర్ రాపర్తి భవాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తోఫా పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ రంజాన్ పండుగ పవిత్రతకు త్యాగానికి చిహ్నం అని రంజాన్ పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అన్నారు. రంజాన్ మాసంలో 30 రోజులపాటు కఠోర ఉపవాస దీక్షలలో ఉంటారని తెలిపారు. ఈ పండుగను ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేసిన కౌన్సిలర్ కు వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం ముస్లింలకు రంజాన్ తోఫా అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, కౌన్సిలర్స్ కొండపల్లి దిలీప్ రెడ్డి,గుణగంటి హేమ సతీష్, దండు మైసమ్మ దేవాలయం చైర్మన్ కర్ణాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాధి, అనంతుల మల్లయ్య, అనంతుల యాదగిరి, అనంతుల నాగరాజు, నాగయ్య, నవీన్, కిరణ్,నాగరాజ్, అశోక్, సంజయ్, వంశీ, సలీం,రవి, సందీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేణు గోపాల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారికి ఆత్మీయ వీడుకోలు



హన్మకొండ జిల్లా ప్రతినిధి మార్చ్ 18 (విజన్ ఆంధ్ర)ఈ రోజు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యలయంలో సూపరింటెండెంట్ గా పని చేస్తున్న కే. వేణు గోపాల్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా పదోన్నతి పొంది ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మహబూబాబాద్ జిల్లా లో నియమించబడిన సంధర్భంగా ఆత్మీయ వీడ్కోలు సన్మానశీ నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య మాట్లాడుతూ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా నూతన భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని సూపరింటెండెంట్ గా ఆయన అందించిన సేవలను కొనియాడరు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి రాజేశ్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ రూబీన అఫ్రోజ్, సూపరింటెండెంట్ వేణు గోపాల్, డెమో వి. అశోక్ రెడ్డి, ఎస్ ఓ ప్రసన్న కుమార్, ఎస్ ఈ చంద్ర శేఖర్, డీపీవో రుక్మద్దీన్, సీనియర్ అసిస్టెంట్ లు ఫాతిమా, శ్రీకాంత్,పద్మ జూనియర్ అసిస్టెంట్ వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.









EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.